www.velthuru.com

RNI TEL TEL/ 2019 / 78609

రంగారెడ్డి

VELTHURU TELUGU DAILY

# వెలుతురు

తెలుగు దినపత్రిక

గురువారం 12 జూన్ 2025

సంపుటి :07 సంచిక : 16 , పేజీలు : 12 వెల:రూ.5/-




## 11 ఏండ్ల పాలనలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ గారి అనేక సంస్కరణలు చేపట్టి భారత దేశాన్ని అగ్రగామిగా నిలిపేల కృషి చేశారు

- ఎమ్మెల్యే పాయల్ శంకర్

**ఆదిలాబాద్ వెలుతురు జూన్ 11:**

11 ఏండ్ల పాలనలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ గారి అనేక సంస్కరణలు చేపట్టి భారత దేశాన్ని అగ్రగామిగా నిలిపేల కృషి చేశారని ఎమ్మెల్యే పాయల్ శంకర్ బుధవారం నిజామాబాద్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు 2014 కంటే ముందు భారత దేశ పరిస్థితి ఎలాం

# కాళేశ్వరంపై అసలు విషయాలు బయట పెడతా

- తాను ఉన్నంతవరకు కాంగ్రెస్‌లోకి కెసిఆర్‌ను రానివ్వను
- తెలంగాణకు ప్రథమ శత్రువు కెసిఆర్ కుటుంబమే
- తెలంగాణ అభివృద్ధికి కిషన్ రెడ్డి ప్రధాన అడ్డంకి
- హైదరాబాద్‌కు వచ్చాక మంత్రులకు శాఖల కేటాయింపు
- మీడియాతో చిట్‌చాట్‌లో సిఎం రేవంత్ రెడ్డి వెల్లడి

**న్యూఢిల్లీ,జూన్11( వెలుతురు):**



తాను ఉన్నంత వరకు కాంగ్రెస్‌లోకి మాజీ సీఎం కేసీఆర్ కుటుంబానికి ఎంట్రీ లేదని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. రాష్ట్రానికి ఆ కుటుంబమే ప్రధాన శత్రువని మండిపడ్డారు. దిల్లీలో మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో సీఎం మాట్లాడారు. ఇటీవల జరిగిన మంత్రివర్గ విస్తరణ, శాఖల కేటాయింపుపై దిల్లీలో ఎలాంటి చర్చ జరగలేదని సీఎం చెప్పారు. హైదరాబాద్ వచ్చాక అందరితో సంప్రదించి శాఖలు నిర్ణయిస్తామని తెలిపారు. కర్ణాటక కులగణనపై మాత్రమే అధిష్ఠానం వద్ద చర్చలు జరిగాయన్నారు. కాళేశ్వరంపై రెండు రోజుల్లో మీడియా సమావేశం నిర్వహిస్తానని రేవంత్‌రెడ్డి వెల్లడించారు. కాళేశ్వరం డాక్యుమెంట్లు అన్నింటినీ బయటపెడతానన్నారు. తెలంగాణకు సంబంధించి కేంద్రంలో అన్నింటికీ అడ్డుపడుతోంది కిషన్‌రెడ్డేనని ఆరోపించారు. రాష్ట్రంలోని ఏ ఒక్క ప్రాజెక్టుకూ ఆయన నిధులు సాధించలేదని విమర్శించారు. కొత్త మంత్రులపై శాఖల కేటాయింపుపై సీఎం స్పష్టత ఇచ్చారు. తన దగ్గర ఉన్న శాఖలను కొత్త మంత్రులకు ఇస్తానని చెప్పారు. బుధవారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో సీఎం మాట్లాడుతూ.. కేసీఆర్

# మహోద్యమంలా వనమహోత్సవం!

- రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ
- పీసీసీఎఫ్ డాక్టర్ సువర్ణతో పాటు వన మహోత్సవం 2025 పోస్టరు ఆవిష్కరించిన మంత్రి



# కాళేశ్వరం, ధరణి, మిషన్ భగీరథ పెద్ద స్కామ్‌లు

- ప్రాజెక్టుల పేరుతో పింక్ వ్యవస్థ బలోపేతం
- కమిషన్ నివేదిక ఆధారంగా బాధ్యులపై చర్యలు
- ఎంతటి వారున్నా వదిలేది లేదన్న మంత్రి పొంగులేటి



**ములుగు,జూన్11( వెలుతురు):**

గత భారాస ప్రభుత్వం చేపట్టిన కాళేశ్వరం, ధరణి, మిషన్ భగీరథ పథకాలు పెద్ద స్కామ్ అని తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి విమర్శించారు.ప్రాజెక్టుల పేరుతో పింక్ వ్యవస్థను బలోపేతం చేసుకున్నారని ధ్వజమెత్తారు. జాతిపితగా ప్రకటించుకునే వ్యక్తి దర్యాప్తు సంస్థ ముందు విచారణకు వచ్చారని,

# కేబినేట్ నిర్ణయం మేరకే కాళేశ్వరం



- వ్యాప్కోస్ సిఫారసుల ప్రకారమే నిర్మాణం
- త్వరగా నిర్మించేందుకు కమిషన్ ఏర్పాటు
- వ్యాప్కోస్ సూచన మేరకు స్థల మార్పు
- ప్రాజెక్టుపై అన్ని అంశాలతో కూడిన బుక్ అందచేత
- 50 నిముషాల పాటు కెసిఆర్‌ను విచారించిన కమిషన్
- ఓపెన్ కోర్టు కాకుండా ఇండోర్‌లో విచారణ
- కమిషన్ ముందు సుదీర్ఘంగా వివరణ ఇచ్చిన కెసిఆర్

**హైదరాబాద్,జూన్11( వెలుతురు):**

క్యాబినెట్, ప్రభుత్వ ఆమోదంతోనే కాళేశ్వరం ఆనకట్టల నిర్మాణం జరిగిందని మాజీ కేసీఆర్ జస్టిస్ ఘోష్ కమిషన్ ముందు స్పష్టం చేశారు. వ్యాప్కోస్ సిఫారసుల ప్రకారమే స్థల మార్పు చేసి, నిర్మాణం జరిగిందని.. అందుకు అన్ని అనుమతులు తీసుకున్నట్లు తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై అన్ని అంశాలతో ఉన్న పుస్తకాన్ని కమిషన్‌కు అందజేశారు. బీఆర్కే భవన్‌లో కాళేశ్వరం కమిషన్ ఎదుట మాజీ సీఎం, భారాస అధినేత కేసీఆర్ విచారణ ముగిసింది. ఆయన్ను పీసీ ఘోష్ కమిషన్ సుమారు 50 నిమిషాల పాటు విచారించింది. కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి పలు ప్రశ్నలు సంధించింది. 115వ సాక్షిగా ఆయన్ను విచారించింది. విచారణ ముగిసిన అనంతరం కేసీఆర్ అభిమానులు,

# పరిశ్రమలు రాకుండా మోకాలడ్డుతున్న బిఆర్ఎస్

- గద్వాలలో ఇథనాల్ ఫ్యాక్టరీని అడ్డుకోవడం దుర్మార్గం
- అలాంటి వారిపై కఠిన చర్యలు తప్పవు: శ్రీధర్ బాబు




# కాళేశ్వరంతో కరువును తరిమిన నేత

- తెలంగాణ దాహాన్ని తీర్చిన దార్శినికుడు
- ఇరిగేషన్‌పై కెసిఆర్‌కున్న అవగాహన మరెవ్వరికీ లేదు
- తెలంగాణ సాధించిన నేతగా.. సస్యశ్యామలం చేసిన నేతగా గుర్తింపు
- చరిత్రలో కెసిఆర్ పేరు సువర్ణాక్షరాలతో లిఖించబడింది
- కెసిఆర్‌ను దార్శనికతను అర్థం చేసుకోవడం కాంగ్రెస్‌కు అసాధ్యం
- విచారణల పేరుతో రేవంత్ రెడ్డి కెసిఆర్ వెంట్రుక కూడా పీకలేదు
- మీడియాతో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్

**హైదరాబాద్,జూన్11( వెలుతురు):**

కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా రాష్ట్రం కరువుకు, దాహానికి శాశ్వత పరిష్కారం చూపించారని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ అన్నారు. కేసీఆర్ బలం, జీవన దృక్కోణాన్ని అర్థం చేసుకోవడానికి జోకర్ కాంగ్రెస్ నాయకులకు జీవితకాలం కూడా చాలదు. అల్ప మనస్తత్వం ఉన్న కాంగ్రెస్ నాయకులు వందజన్మలు ఎత్తినా కూడా కేసీఆర్ సాధించిన



# డబుల్ ఇంజన్ సర్కార్ తో ఏపీకి డబుల్ ధమాకా

- కేంద్రం అత్యధిక నిధులు అందిస్తున్నాం
- మోదీ పాలన స్వర్ణయుగం
- యూపీఏ, ఎన్డీఏ పాలనను బేరీజు వేయండి
- మోదీ పాలనను ఆశీర్వదించండి
- బీజేపీ కార్యకర్త నివాసంలో భోజనం చేసిన బండి సంజయ్
- కంచి పీఠాధిపతి చంద్రశేఖర స్వామిజీని కలిసిన కేంద్ర మంత్రి
- పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన బండి సంజయ్
- పరేడ్ గ్రౌండ్ లో మొక్కలు నాటిన కేంద్ర మంత్రి




*డబుల్ ఇంజిన్ సర్కార్ (కేంద్ర రాష్ట్రాల్లో ఒకే కూటమి పాలన)వల్ల ఆంధ్రప్రదేశ్ కు డబుల్ ధమాకా లభించిందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. ఏ రాష్ట్రానికి లేనంతంగా ఏపీకి కేంద్రం నిధులు మంజూరు చేస్తోందన్నారు. ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిన ఏపీని గట్టెక్కించేందుకు ప్రత్యేక ఆర్థిక సాయం అందిస్తోందన్నారు. 11 ఏళ్ల మోదీ పాలన స్వర్ణయుగమని అభివర్ణించారు. యూపీఏ(కాంగ్రెస్ కూటమి) పదేళ్ల పాలనకు, ఎన్డీఏ 11 ఏళ్ల పాలనను బేరీజు వేయాలని ప్రజలను కోరారు. 140 కోట్ల భారతదేశాన్ని వరుసగా మూడు దఫాలు పాలించే అవకాశం నరేంద్రమోదీ ఆధ్వర్యంలోని బీజేపీకి లభించిందన్నారు.*



**తిరుపతి వెలుతురు జూన్ 11:**

మోదీ సర్కార్ 11 ఏళ్ల పాలనను పూర్తి చేసుకున్న సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ ఈరోజు తిరుపతికి విచ్చేశారు. ఈ సందర్భంగా రేణిగుంట విమానాశ్రయంలో బండి సంజయ్ కు బీజేపీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. అనంతరం విమానాశ్రయం నుండి అలిపిరి పోలీస్ స్టేషన్ వద్దకు సంజయ్ తో కలిసి మోటార్ సైకిళ్లపై ర్యాలీగా వచ్చారు. అనంతరం స్థానిక హోటల్ లో 11 ఏళ్ల మోదీ పాలనపై ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ ను బండి సంజయ్ ప్రారంభించారు. చిత్ర ప్రదర్శనను తిలకించారు. సంజయ్ అనంతరం టీడీడీ బోర్డు సభ్యులు భానుప్రకాశ్, జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్, స్థానిక ఎమ్మెల్యే శ్రీనివాస్ తో కలిసి మీడియాతో మాట్లాడారు. ఆ తరువాత బీజేవైఎం కార్యకర్త పార్థసారధి నివాసంలో భోజనం చేశారు. అక్కడి నుండి కంచి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ చంద్రశేఖర సరస్వతి స్వామివారిని కలిశారు. వారితో కొద్దిసేపు భేట అయిన అనంతరం వారి ఆశీర్వాదం తీసుకున్నారు. అక్కడి నుండి నేరుగా పోలీస్ పరేడ్ గ్రౌండ్ కు వెళ్లా పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అక్కడే మొక్కలు నాటారు. అంతకుముందు మీడియా సమావేశంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడిన వ్యాఖ్యల్లో ముఖ్యాంశాలిలా ఉన్నాయి..... NDA పాలనకు 11 ఏళ్లు పూర్తి... మోదీగారి పాలనకు ముందు, తరువాత ఉన్న తేడాను బేరీజు

# సూపర్ సిక్స్ హామీల్లో మరో పథకం

- నేటినుంచి తల్లికి వందనం అమలుకు శ్రీకారం
- 67 లక్షల మందికి తల్లికి వందనం కింద నగదు జమ
- సిఎం చంద్రబాబు ఆదేశం

**అమరావతి,జూన్11( వెలుతురు):**

తల్లులకు కూటమి ప్రభుత్వం శుభవార్త చెప్పింది. సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా మరో ముఖ్యమైన పథకం అమలుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. తల్లికి వందనం పథకానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది అవుతున్న సందర్భంగా గురువారం తల్లులకు కానుకగా తల్లికి వందనం నిధులు ఇవ్వాలని నిర్ణయించింది. జూన్ 12న తల్లికి వందనం నిధులు విడుదల కానున్నాయి. రాష్ట్రంలో మొత్తం 67 లక్షల మందికి



# ప్రభుత్వ నిర్లక్ష్యంతో రైతుల ఆత్మహత్యలు

- గిట్టుబాటు ధరలు లేక రైతన్నల ఆందోళన,
- మా హయాంలో రైతులకు స్వర్ణయుగం,
- రైతన్నలకు రైతుభరోసా ఇచ్చి ఆదుకున్నాం,
- పొదిలిలో పొగాకు రైతలను పరామర్శించిన జగన్,
- కూటమి ప్రభుత్వం వైఫల్యాలపై ఆగ్రహం

**ఒంగోలు,జూన్11( వెలుతురు):**

రాష్ట్రంలో ప్రభుత్వం పట్టించుకునే పరిస్థితి లేక రైతులను ఆత్మహత్యలు చేసుకుంటున్నారని మాజీ సీఎం వైఎస్ జగన్ ఆరోపించారు. ఈ జిల్లాలో ఇద్దరు రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు.. కొండపి, పర్చూరులో గిట్టుబాటు ధరలు లేక రైతులు



# మంగ్లీ బర్త్‌డే పార్టీలో విదేశీ మద్యం, గంజాయి

- రిసార్టులో పార్టీపై ఎస్‌వోటి పోలీసుల దాడి
- గాయని మంగ్లీపై కేసు నమోదు

**రంగారెడ్డి, జూన్11(వెలుతురు):**




సింగర్ మంగ్లీ బర్త్‌డే పార్టీలో విదేశీ మద్యం, గంజాయి లభ్యమయ్యాయి. పుట్టినరోజు సందర్భంగా రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం ఈర్లపల్లి శివారులోని రిసార్టులో స్నేహితులకు మంగళవారం రాత్రి ఆమె పార్టీ ఇచ్చారు. ఈ వేడుకలకు సుమారు 50 మంది వరకు మంగ్లీ కుటుంబ సభ్యులు, స్నేహితులు హాజరయ్యారు. వీరిలో సినీ పరిశ్రమకు చెందిన వారు

(మొదటి పేజీ తరువాయి..)

## 11 ఏండ్ల పాలనలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ గారి అనేక సంస్కరణలు చేపట్టి భారత దేశాన్ని అగ్రగామిగా నిలిపేల కృషి చేశారు

ఉండే... ప్రధాన మంత్రిగా నరేంద్ర మోడీ బాధ్యతలు చేపట్టిన 11 ఏండ్ల కాలంలో ఏవిధంగా ఉందో ప్రజలకు తెలుసని తెలిపారు. లాజెస్ట్ ఎకనమికల్ దేశాల్లో 11వ స్థానంలో ఉన్న భారత దేశాన్ని 4వ స్థానానికిదితీసుకువచ్చారన్నారు. కేంద్ర వంద శాతం నిధులతో గ్రామాలను అభివృద్ధి చేస్తున్నామన్నారు. ప్రజలకు ప్రధాని పాలనపై క్షేత్రస్థాయిలో తెలియజేయాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు.

## పరిశ్రమలు రాకుండా మోకాలడ్డుతున్న బిఆర్ఎస్

**హైదరాబాద్,జూన్11( వెలుతురు):**
తెలంగాణలో పరిశ్రమలు ఏర్పాటు కాకుండా భారాస కుట్రలు చేస్తోందని పరిశ్రమలశాఖ మంత్రి శ్రీధర్‌బాబు ఆరోపించారు. యువతకు ఉపాధి అవకాశాలు దొరక్కుండా చేయాలన్నదే వారి దుర్మార్గపు ఆలోచన అని మండిపడ్డారు. గద్వాలలో ఇథనాల్ కంపెనీని అడ్డుకోవడం వెనక బిఆర్ఎస్ ఉందన్నారు.2025-26 నాటికి పెట్రోల్‌లో 20శాతం ఇథనాల్ కలపాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. జోగులాంబ గద్వాల్ జిల్లా పెద్ద ధన్వాడలో కేంద్రం నిర్ణయం మేరకే ఇథనాల్ ఫ్యాక్టరీ ఏర్పాటవుతోంది. భూములను పరిశ్రమ యాజమాన్యమే కొనుగోలు చేసింది. నిర్మాణం పూర్తి చేసి ఉత్పత్తి ప్రారంభమైతే యువతకు ఉద్యోగాలు వచ్చి ఆ ప్రాంతం అభివృద్ధి చెందుతుంది. భారాస మాత్రం రాజకీయ ఎజెండాతో ఫ్యాక్టరీ ఏర్పాటును అడ్డుకుంటోంది. గత ఓటమి నుంచి భారాస గుణపాఠం నేర్చుకుని రాష్ట్రాభివృద్ధికి సహకరించాలని శ్రీధర్‌బాబు అన్నారు. ఇకపోతే ఏడాదిన్నరలో రాష్ట్రానికి రూ.3లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. ప్రైవేటు రంగంలో లక్షన్నర ఉద్యోగాలు కల్పించాం. పరోక్షంగా మరో లక్ష మంది ప్రయోజనం పొందుతున్నారు. పెట్టుబడులన్నీ కార్యరూపం దాలిస్తే తమకు రాజకీయ భవిష్యత్తు ఉండదని భారాస కలవరపడుతోంది. పరిశ్రమల ఏర్పాటు-కు ఆటంకాలు సృష్టిస్తూ భారాస నేతలు రైతులను రెచ్చగొడుతున్నారు. అరాచకం సృష్టించాలని చూస్తే ప్రభుత్వ యంత్రాంగం చూస్తూ ఊరుకోదని మంత్రి శ్రీధర్ బాబు ఘాటుగా హెచ్చరించారు. యువత ఉపాధి అవకాశాలను దెబ్బతీస్తే వారే తగిన బుద్ధి చెబుతారని అన్నారు.

## మహోద్యమంలా వనమహోత్సవం!

**హైదరాబాద్ వెలుతురు జూన్ 11:**
తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టదలిచిన వనమహోత్సవం కార్యక్రమాన్ని ఫారెస్టు డిపార్టుమెంటు అధికారులు మహోద్యమంలా తీసుకొని ముందుకు వెళ్ళాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ చెప్పారు. వృక్షో రక్షిత రక్షితః నినాదాన్ని బలంగా ప్రజల్లోకి తీసుకెళ్ళాల్సిన అవసరం ఉందని ఆమె పునరుద్ఘాటించారు. వన మహోత్సవం-2025 పోస్టరు బుధవారం జూబ్లీహిల్స్ లోని తన నివాసంలో ఆవిష్కరించారు. పోస్టరు ఆవిష్కరణలో తెలంగాణ అటవీ ప్రధాన సంరక్షణాధికారిణి (PCCF Hoff) డాక్టర్ సువర్ణ, సీసీఎఫ్ ప్రియాంక వర్గీస్, సోషల్ ఫారెస్టు రామలింగం తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ... ఈ ఏడాది తలపెట్టబోయే వనమహోత్సవ కార్యక్రమం వంద శాతం విజయవంతం అయ్యేలా చూడాలన్నారు. అన్నివర్గాల వారు ఈ బృహత్తర కార్యక్రమంలో భాగస్వామ్యం అయ్యేలా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. నాటిన ప్రతీ మొక్కను బతికించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. నాటిన మొక్కలకు నీటి సదుపాయం విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. పండ్ల మొక్కలకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. జిల్లాల్లో జూన్, జూలై, ఆగస్టు మాసాల్లో మొక్కలు నాటేందుకు ప్రణాళికతో ముందుకు వెళ్ళాలని సూచించారు. 2024 సంవత్సరం డిపార్టుమెంటువారీగా, డిస్టిక్ వారీగా రాష్ట్రవ్యాప్తంగా 20.02 కోట్ల మొక్కలు నాటాలని ప్రణాళికలు వేసుకోగా... 19.04 కోట్లు నాటినట్టు మంత్రి సురేఖ గుర్తు చేశారు. 95 శాతం మేరకు అంచనాలు రీచ్ అయినట్టు వెల్లడించారు. ఈ సారి 100 శాతం మనం పెట్టుకున్న టార్గెట్ రీచ్ కావాలని దిశానిర్దేశం చేశారు. ప్రతి గ్రామంలో వన నర్సరీల ద్వారా మొక్కలు పెంచి అదే గ్రామంలో నాటించడానికి ఏర్పాట్లు చేయాలని సూచించారు. గతంలో ఎదురైన అనుభవాలు, తప్పిదాలు పునరావృత్తం కాకుండా అవసరమైన జాగ్రత్తలను అధికారులు తీసుకోవాలన్నారు. ప్రతీ ఇంటికి మొక్కలు ఇచ్చి నాటేందుకు ప్రోత్సహించాలని చెప్పారు. ప్రజలు అడిగిన మొక్కలను అందజేయడానికి అధికారులు సిద్దంగా ఉండాలన్నారు. ఇండ్లలో ప్రధానంగా పెంచే గులాబీ, మందార, సీతాఫలం, జామ, ఉసిరి, అల్ల నేరేడు, మునగ, కానుగ, తులసి, ఈత మొక్కలతో పాటు పలు ఔషద మొక్కలు, పూల మొక్కలను సిద్ధం చేయాలని ఆదేశించారు. పూల మొక్కలను ప్రభుత్వ స్థలాలు, రహదారులకు ఇరువైపులా, పొలం, చెరువు గట్లు, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేటు సంస్థలు, పరిశ్రమలు, కమ్యూనిటీ కేంద్రాలు, వైద్య శాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల ఆవరణల్లో నాటేందుకు ప్రణాళిక రూపొందించాలని మంత్రి సురేఖ ఆదేశించారు. గతం కంటే ఈసారి మాన్ సూన్ ముందే వచ్చిందని... ఈ నేపథ్యంలో అందరూ సన్నద్ధంగా ఉండాలన్నారు. ఏ ఏరియాలో ఎటువంటి చెట్లు నాటాలో గుర్తించి ఆ విధంగా ముందుకు వెళ్ళాలని మంత్రి సూచించారు. ఈ దఫా వనమహోత్సవంలో ఈత, తాటి, వేప, చింత, కుంకుడు మొక్కలు నాటించాలన్నారు. పెద్ద ఎత్తున మొక్కలు నాటిన వారికి గుర్తించి ప్రోత్సాహకాలు ఇవ్వాలని మంత్రి సురేఖ అధికారులను ఆదేశించారు. మొక్కల పెంపకంలో ప్రత్యేకంగా కృషి చేసిన వారికి పలు విధాలుగా గుర్తింపు ఇవ్వాలని అటవీ శాఖ ఉన్నతాధికారులకు చెప్పారు.

## కాళేశ్వరం, ధరణి, మిషన్ భగీరథ పెద్ద స్కామ్‌లు

ఎంతటి వారైనా తప్పు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ములుగులో ఆయన మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడుతూ... గత ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై కేంద్ర కమిషన్ రిపోర్ట్ వచ్చాక చట్టపరమైన చర్యలు తప్పవని, ఎంత పెద్దవాళ్లు ఉన్నా వదలబోమని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హెచ్చరించారు. కాళేశ్వరం విచారణలో ఎలాంటి రాజకీయ కక్ష వేధింపులు ఉండవని స్పష్టం చేశారు. కమిషన్ ఇచ్చే రిపోర్ట్ ఆధారంగానే.. అందులో ఎవరి పాత్ర ఉంటే వారిపైనే చర్యలు ఉంటాయన్నారు. జాతిపితగా ప్రకటించుకునే వ్యక్తి దర్యాప్తు సంస్థ ముందు విచారణకు వచ్చారని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన కాళేశ్వరం, ధరణి, మిషన్ భగీరథ పథకాలు పెద్ద స్కామ్ అని పొంగులేటి మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రంలో మూడు అంశాల్లో దోచుకోవడం పెట్టుకున్నారు. కాళేశ్వరాన్ని ఎనిమిదవ వింతగా చూపించారు. గొప్ప ప్రాజెక్టుగా చెప్పిన కాళేశ్వరం వాళ్లున్న (బీఆర్ఎస్) సమయంలోనే కూలిపోయింది. సీఎం రేవంత్ రెడ్డి, నీటిపారుదల శాఖ ఉత్తమ్ కుమార్ రెడ్డిలు కాళేశ్వరంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి కాపాడే ప్రయత్నం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు కూలిపోవడానికి గల కారణాలను తెలుసుకునే ప్రయత్నం చేసారు. రాష్ట్ర సంస్థలతో విచారణ జరిపితే పొలిటికల్, తప్పుడు ప్రచారాలు జరుగుతాయని కేంద్ర సంస్థతో విచారణ చేపట్టారు. కాళేశ్వరం నిర్మాణంలో ఉన్న లోపాలు బయటపడ్డాయి. ప్రాజెక్టు పేరుతో పింక్ కలర్ కుట్రని ఛేదించేందుకు కమిషన్‌ని నియమించింది. కేంద్ర సంస్థ ఇచ్చిన రిపోర్టు ఆధారంగా జడ్జితో కమిషన్ వేసి పూర్తి వివరాలు తెలుసుకుంటూ ఉంటే.. దాన్ని తప్పు పట్టే ప్రయత్నం చేస్తున్నారు. తనకు తాను తెలంగాణ జాతిపితగా చెప్పుకునే పెద్ద మనిషి కూడా విచారణ హాజరు కావాల్సి వచ్చిందని మంత్రి పొంగులేటి విమర్శించారు. 'కమిషన్ రిపోర్టు ఆధారంగా వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయి. పేదోడు సొమ్ము తిన్న వాళ్లు ఎంత పెద్ద వాళ్లు ఉన్నా చట్టం తన పని తాను చేసుకుపోతుంది. కాళేశ్వరం విచారణలో ఎలాంటి రాజకీయ కక్ష వేధింపులు ఉండవు. కమిషన్ ఇచ్చే రిపోర్ట్ ఆధారంగానే ఇందులో ఎవరి పాత్ర ఉంటే వారిపైనే చర్యలు ఉంటాయి. మిషన్ భగీరథలో దోచుకున్నారు. రాష్ట్రంలో ఎక్కడికక్కడ భూములు అమ్ముకున్నారు. ఒక్కదాని తర్వాత మరొక దానిపై విచారణలు ఉంటాయి. ఇప్పుడు కాళేశ్వరంపై విచారణ కొనసాగుతుంది. వీటన్నింటితోటే ముడిపడిన అంశం ఫోన్ టాపింగ్. అందులో కూడా విచారణ జరుగుతుంది. అసలైన దోషులు ఎవరో త్వరలోనే తేలుతుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.

## మంగ్లీ బర్త్‌డే పార్టీలో విదేశీ మద్యం, గంజాయి

కూడా ఉన్నట్లు సమాచారం. ఈక్రమంలో రాత్రి 2 గంటల సమయంలో ఎస్‌వోటీ పోలీసులు రిసార్టుపై దాడులు చేశారు. పార్టీకి వచ్చిన వారిలో 48 మందికి గంజాయి పరీక్షలు నిర్వహించగా 9 మందికి పాజిటివ్ వచ్చినట్లు అధికారులు తెలిపారు. దీంతో వారిపై వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. ఈ క్రమంలో సింగర్ మంగ్లీపై కేసు నమోదు అయింది. అనుమతి లేకుండా బర్త్‌డే పార్టీ నిర్వహించిన కారణంతో పోలీసులు ఆమెపై కేసు నమోదు చేశారు. మంగ్లీ తన పుట్టిన రోజు సందర్భంగా మంగళవారం రాత్రి చేవెళ్ల త్రిపుర రిసార్ట్‌లో తన స్నేహితులకు పార్టీ ఇచ్చారు. ఈ పార్టీకి చిత్ర పరిశ్రమకు చెందిన పలువురు సెలెబ్రిటీలు కూడా వెళ్లారు. దివి, కాసర్ల శ్యామ్, రచ్చ రవి, సింగర్ ఇంద్రావతి పార్టీలో పాల్గొన్నారు. ఈ క్రమంలో పోలీసులు రిసార్ట్‌పై దాడులు నిర్వహించారు. దామోదర్ అనే వ్యక్తి గంజాయి తీసుకుంటూ పట్టుబడ్డాడు. పోలీసులు అతడ్ని అదుపులోకి తీసుకున్నారు. విదేశీ మద్యాన్ని సైతం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అనుమతి లేకుండా డీజే ప్లే చేసినందుకు డీజేను సీజ్ చేశారు. అనుమతి లేకుండా బర్త్ డే పార్టీ నిర్వహించినందుకు మంగ్లీపై పోలీసులు కేసు నమోదు చేశారు. మంగ్లీతో పాటు త్రిపుర రిసార్ట్ జీఎం శివరామకృష్ణపై కూడా పోలీసులు కేసు నమోదు చేశారు.

## కాళేశ్వరంపై అసలు విషయాలు బయట పెడతా

హయాంలో కొన్ని నెలల వరకు మంత్రి పదవులు ఇవ్వలేదని, ఇచ్చినప్పటికీ శాఖలను కేటాయించలేదన్నారు. తాను మాత్రం రెండు మూడు రోజులకే శాఖలను కేటాయించినట్లు చెప్పారు. అలాగే కేసీఆర్ కుటుంబంపై సీఎం పలు కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణకు కేసీఆర్ కుటుంబ సభ్యులే శత్రువులని, తాను ఉన్నంత వరకు కేసీఆర్ ఫ్యామిలీకి కాంగ్రెస్‌లోకి ఎంట్రీ లేదని స్పష్టం చేశారు. కులగణన సమయంలో కేసీఆర్, హరీష్ రావు, కేటీఆర్, కిషన్ రెడ్డి అందరి నివాసాలకు ప్రత్యేకంగా వెళ్లి వివరాలు స్వీకరించాలని హైదరాబాద్ కలెక్టర్‌కు ప్రత్యేకంగా సూచించినట్లు- తెలిపారు. కేసీఆర్, కేటీఆర్, కిషన్ రెడ్డి, హరీష్ రావు సర్వేలో వివరాలు పంచుకోలేదన్నారు. కాళేశ్వరంలో ఏం జరిగింది, కాళేశ్వరంపై తనకు ఉన్న అభిప్రాయాలను రెండు మూడు రోజుల్లో విలేఖరుల సమావేశం ఏర్పాటు చేసి వివరిస్తానని ముఖ్యమంత్రి తెలిపారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డిపై కూడా ముఖ్యమంత్రి విరుచుకుపడ్డారు. రాష్ట్రానికి అడ్డుపడుతుంది కిషన్ రెడ్డే అంటూ వ్యాఖ్యలు చేశారు. తెలంగాణకు ఒక ప్రాజెక్టు కూడా తీసుకురాలేదని విమర్శించారు. తెలంగాణ అభివృద్ధికి కిషన్ రెడ్డి ముందుకు వస్తే వారితో కలిసి వెళ్లేందుకు తాను సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రాజెక్టులపై కిషన్ రెడ్డితో సమీక్ష చేసేందుకు రెడీగా ఉన్నట్లు తెలిపారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి ఏ రోజైనా తెలంగాణ ప్రాజెక్టులపై కిషన్ రెడ్డి నివేదిక ఇచ్చారా కనీసం తెలంగాణకు ప్రాజెక్టు ఇవ్వాలని డిమాండ్ చేశారా అని ప్రశ్నించారు. కేంద్ర కేబినెట్‌లో తెలంగాణ అంశాలను ఎప్పుడైనా కేంద్రమంత్రి ప్రస్తావించారా అంటూ నిలదీశారు. నిర్మల సీతారామన్ చెన్నైకు మెట్రో తీసుకువెళ్లారని.. ప్రహ్లాద్ కర్ణాటకకు మెట్రో తీసుకెళ్లారని.. తెలంగాణ నుంచి కేంద్రమంత్రిగా ఉన్న కిషన్ రెడ్డి ఏమీ తీసుకురాలేదని మండిపడ్డారు. తెలంగాణలో ప్రతీ అభివృద్ధి కార్యక్రమానికి కిషన్ రెడ్డి అడ్డుగా ఉన్నారన్నారు. తెలంగాణ మంత్రివర్గం విస్తరణలో సామాజిక న్యాయం పాటించామని.. 55 శాతం మేరకు ఇప్పటికే పదవులు కేయించామన్నారు. నక్సలిజానికి అంతం ఉండదని.. సామాజిక అసమానతలు ఉన్నంత వరకు నక్సలిజం ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

# కేబినేట్ నిర్ణయం మేరకే కాళేశ్వరం

కార్యకర్తలకు అభివాదం చేస్తూ బీఆర్కే భవన్ నుంచి కారులో బయలుదేరి వెళ్లారు. ఆయన వెంట హరీశ్‌రావు ఉన్నారు.విచారణ సందర్భంగా కేసీఆర్‌ను కాళేశ్వరం కమిషన్ 18 ప్రశ్నలు అడిగింది. ఆనకట్టల నిర్మాణానికి ఎవరు నిర్ణయం తీసుకున్నారని ప్రశ్నించింది. ఈక్రమంలో కాళేశ్వరం రీఇంజినీరింగ్ గురించి కేసీఆర్ వివరించారు. ఆనకట్టల నిర్మాణానికి క్యాబినెట్ ఆమోదం ఉందా అని కమిషన్ ప్రశ్నించింది. కాళేశ్వరం కార్పొరేషన్ గురించి కమిషన్ ఆరా తీసింది. కొత్త రాష్ట్రంలో నిధులను దృష్టిలో ఉంచుకొని కార్పొరేషన్ ఏర్పాటు చేసినట్లు- కేసీఆర్ తెలిపారు. ప్రాజెక్టు వేగంగా పూర్తి చేసేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు- వివరించారు. బ్యారేజీల్లో నీటి నిల్వ గురించి కేసీఆర్‌ను కమిషన్ అడిగింది. ఎంత నీరు నిల్వ చేయాలన్నది ఇంజినీర్లు చూసుకుంటారని కేసీఆర్ చెప్పారు. బ్యారేజీల నిర్మాణ స్థలం ఎంపిక, మార్పు సాంకేతికపరమైన అంశమన్నారు. నీటి లభ్యత దృష్టిలో ఉంచుకొని కాళేశ్వరం ప్రాజెక్టు చేపట్టినట్లు తెలిపారు. జీవో నంబర్ 45ను, ఆపరేషన్స్ అండ్ మెయింటెనెన్స్ బుక్‌ను కమిషన్‌కు అందజేశారు. ఈ సందర్భంగా కమిషన్‌కు కేసీఆర్ పలు డాక్యుమెంట్లను అందించారు. మొదట దైవసాక్షిగా వాస్తవాలు చెబుతానని కేసీఆర్ చేత ప్రమాణం చేయించిన కమిషన్ చైర్మన్ పీసీ ఘోష్. మొత్తం 18 ప్రశ్నలను ఘోష్ అడిగారు. రీ ఇంజనీరింగ్, కార్పొరేషన్ ఏర్పాటు-, కేబినెట్ ఆమోదంపై కమిషన్ ప్రశ్నలు వేసింది. రీ ఇంజనీరింగ్ చేయడానికి ప్రధాన కారణాలను కేసీఆర్ సుదీర్ఘంగా వివరించారు. ప్రతిదీ కేబినెట్ ఆమోదంతో జరిగిందని కేసీఆర్ వివరణ ఇచ్చారు. కేబినెట్ ఆమోదంతోనే ప్రభుత్వం అన్ని నిర్ణయాలు తీసుకుందన్నారు. స్థల మార్పు నీటి లభ్యత, కాళేశ్వరం నిర్మాణంపై వ్యాప్కోస్ నివేదిక ఇచ్చిందని కమిషన్‌కు చెప్పారు. లైఫ్ లైన్ కాళేశ్వరం పుస్తకాన్ని కమిషన్‌కు అందజేశారు. అందులో కాళేశ్వరం ఉద్దేశ్యాలను వివరించారు. నిధుల సమీకరణ కోసం కార్పొరేషన్ ఏర్పాటు చేశామని.. బ్యారేజీల్లో నీటి నిలువ అనేది ఇంజనీర్లు తీసుకునే నిర్ణయం తనకు సంబంధం లేదని కేసీఆర్ వెల్లడించారు. బ్యారేజీల్లో నీటి నిల్వ కోసం మీరేమైనా ఆదేశాలు ఇచ్చారా అని కమిషన్ ప్రశ్నించగా... తాను అలాంటి ఆదేశాలు ఇవ్వలేదని.. బ్యారేజీలు నీటిని ఎత్తిపోయడానికి నిర్మించినవి అని కేసీఆర్ సమాధానమిచ్చారు. ప్రాజెక్ట్ లోకేషన్ మార్పు నిర్ణయం ఎవరిది అంటూ కమిషన్ మరో ప్రశ్న సంధించింది. లోకేషన్ ఎందుకు మార్చాల్సి వచ్చిందో కేసీఆర్ సుదీర్ఘంగా వివరించారు. సీడబ్ల్యూసీ తుమ్మిడి హట్టి వద్ద నీటి లభ్యత లేదని చెప్పిందని.. వ్యాప్కోస్ సర్వే చేసి నివేదిక ఇచ్చిందన్నారు. టెక్నికల్ టీమ్ మూడు బ్యారేజీలు నిర్మించాలని చెప్పిందన్నారు. తుమ్మిడిహెట్టి వద్ద ప్రాజెక్టు నిర్మాణానికి మహారాష్ట్ర అంగీకరించలేదని చెప్పారు. టెక్నికల్ టీమ్ ఇచ్చిన నివేదిక మేరకు లోకేషన్ మార్పు జరిగిందన్నారు. నిర్ణయాలన్నీ కేబినెట్ ఆమోదంతోనే జరిగాయని కేసీఆర్ చెప్పారు. విచారణ ముగిసిన తర్వాత బీఆర్కే భవన్ ముందు కార్యకర్తలకు కెసిఆర్ అభివాదం చేశారు. అనంతరం అక్కడ నుంచి కేసీఆర్ వెళ్లిపోయారు. కాగా.. కాళేశ్వరం విచారణలో భాగంగా బుధవారం సిద్ధిపేటలోని ఫాంహౌస్ నుంచి హైదరాబాద్‌లోని బీఆర్కే భవన్‌కు కేసీఆర్ చేరుకున్నారు. విచారణ నిమిత్తం లోపలికి వెళ్లిన కేసీఆర్ తనకు జలుబు ఉందని కమిషన్‌కు చెప్పారు. ఈ క్రమంలో విచారణ విషయంలో కమిషన్ కీలక నిర్ణయం తీసుకుంది. కేసీఆర్ ఓపెన్ కోర్టు విచారణను రద్దు చేసింది. కేసీఆర్ అనారోగ్యం కారణంగా బహిరంగ విచారణను రద్దు చేసిన కమిషన్.. ఇండోర్‌లో ముఖాముఖిగా మాజీ సీఎంను విచారించారు. ఇప్పటి వరకు కాళేశ్వరం కమిషన్ 114 మందిని విచారించింది. 115వ సాక్షిగా ఆయన్ను విచారించింది. విచారణ ముగిసిన అనంతరం కేసీఆర్ అభిమానులు, కార్యకర్తలకు అభివాదం చేస్తూ బీఆర్కే భవన్ నుంచి కారులో బయలుదేరి వెళ్లారు. ఆయన వెంట హరీశ్‌రావు ఉన్నారు.

## కాళేశ్వరంతో కరువును తరిమిన నేత

విజయాల్లో పదవంతైనా సాధించలేరు అని కేటీఆర్ పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి కేసీఆర్ వెంట్రుకను కూడా పీకలేదని కేటీఆర్ తీవ్రంగా విమర్శించారు. కెసిఆర్ కాళేశ్వరం విచారణకు హాజరయిన సందర్భంగా, బీఆర్కే భవన్ వద్ద కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. కేసీఆర్ అంటే ఒక చరిత్ర.. ఇరిగేషన్ విషయంలో కేసీఆర్‌ను విచారణకు పిలిచారంటే.. హనుమంతుడి ముందు కుప్పిగంతులు లాంటిది. ఇరిగేషన్ మీద కేసీఆర్‌కు ఉన్న అవగాహన బహుషా ఈ దేశంలోని సమకాలీన రాజకీయ నాయకులలో ఎవరికి ఉండదు. చివరకు ధర్మం, న్యాయమే గెలుస్తది. తెలంగాణను సాధించిన నాయకుడిగా, సస్యశ్యామలం చేసిన నాయకుడిగా కేసీఆర్ పేరు చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించబడుతది అని కేటీఆర్ తెలిపారు. కేసీఆర్ జీవితం ఒక చరిత్రగా నిలిచిపోతుంది అని కొనియాడారు. గత ప్రభుత్వాలు 60 ఏళ్లలో చేయలేని అనేక కార్యక్రమాలను కేసీఆర్ విజయవంతంగా సాధించారు. ప్రజాస్వామ్య పోరాటంతో, తెలంగాణ ఆర్తితో తెలంగాణ కోసం, కేవలం తెలంగాణ కోసమే కేసీఆర్ పనిచేశారు. ఉద్యమం ద్వారా కోట్లాది మందికి స్వరాష్ట్ర ఆశయాన్ని అందించారు. ప్రత్యేక రాష్ట్రం కోసం ఉద్యమించి తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చారని కేటీఆర్ పేర్కొన్నారు.రేవంత్ రెడ్డి కూలగొట్టడానికి వచ్చాడు తప్ప కట్టడానికి రాలేదు. విధ్వంసకర మైన ఆలోచనలతో పేదల ఇండ్లు కూలగొట్టడం, ప్రాజెక్టులను కూలగొట్టడం.. రాజకీయ వేధింపులు, కక్ష సాధింపులు తప్ప ఈ సన్నాసికి ఏం చేతకాదు అని అర్థమైతుందని ఘాటు విమర్శలు చేశారు. వంద జన్మలు ఎత్తినా రేవంత్ రెడ్డి అనే చిల్లరగాడికి కేసీఆర్ గొప్పతనం అర్థం కాదు. రేవంత్ రెడ్డి గురువు, ఆయన జేజమ్మతో గొడవ పడి ఇక్కడ నుండి తరిమిన వాడే కేసీఆర్. రేవంత్ రెడ్డి అనే చిల్లరగాడు ఏం చేసినా, ఆయన ప్రభుత్వం ఏం చేసినా కేసీఆర్ వెంట్రుక కూడా పీకలేడు. రేవంత్ రెడ్డిని వదిలిపెట్టం.. కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టేదాకా వెంటాడుతాం అని కేటీఆర్ తేల్చిచెప్పారు. ఈ చిల్లర రాజకీయాలను పట్టించుకోవద్దని రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నా. ఆరు గ్యారెంటీలు, 420 హామీలపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తూనే ఉండాలి. రేవంత్ రెడ్డిని ప్రజాక్షేత్రంలో బట్టలిప్పి నిలబెట్టే రోజులు వస్తాయి. రేవంత్ రెడ్డి లాంటి చిల్లర నాయకుడికి కేబినెట్ అంటే అర్థం కాదు.. కేబినెట్ ఎట్ల పని చేస్తదో తెలియదు. రైతుల ప్రయోజనాల కంటే రాజకీయ ప్రయోజనాలు ముఖ్యం ఆయనకు. విచారణల పేరిట రేవంత్ రాక్షసానందం పొందుతున్నారు. నిజం నిలకడగా తేలుతుంది. కొన్ని రోజులు కాళేశ్వరం అని, ఫోన్ ట్యాపింగ్ అని, ఈ ఫార్ములా అని డ్రామాలు ఆడుతున్నారు. మంత్రి వర్గ విస్తరణ చేయలేని సీఎం..చివరకు శాఖలు కేటాయించు కోలేని అసమర్థ సీఎం రేవంత్ రెడ్డి అని కేటీఆర్ ధ్వజమెత్తారు. తెలంగాణను తెచ్చింది కేసీఆర్ నాయకత్వం.. తెలంగాణను సస్యశ్యామలం చేసింది కాళేశ్వరం అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ-ఆర్ పేర్కొన్నారు. కేసీఆర్‌ను కమిషన్ ముందు నుంచో బెడితే నీకు పైశాచిక ఆనందం వస్తుంది కానీ.. ఆయన ఖ్యాతి ఇసుమంత కూడా తగ్గదు అని కేటీఆర్ అన్నారు. ఆయన ఎప్పటికీ తెలంగాణ కోసం ప్రాణాన్ని పణంగా పెట్టిన ధీరుడే.. మీరంతా సూర్యుడిని అరచేత్తో ఆపాలనుకునే మూర్ఖులే! అని మండిపడ్డారు. బ్యాగులు మోసే మీకు భగీరథ ప్రయత్నాలు అర్థం కావడానికి ఎన్ని జన్మలైనా సరిపోవు. తెలంగాణ కన్నీళ్లు తుడిచిన కాళేశ్వరాన్ని అర్థం చేసుకోవడానికి మీ తెలివి సరిపోదు! ఎప్పటికీ చరిత్రలో నిలిచిపోయే వాస్తవం.. తెలంగాణని తెచ్చింది కేసీఆర్ నాయకత్వం.. తెలంగాణను సస్యశ్యామలం చేసింది కాళేశ్వరం! అని కేటీ-ఆర్ స్పష్టం చేశారు. చివరకు జై కేసీఆర్.. జై తెలంగాణ అని కేటీఆర్ నినదించారు. ఈ సందర్భంగా కెటిఆర్ వెంట బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అనేకులు ఉన్నారు.

# ప్రభుత్వ నిర్లక్ష్యంతో రైతుల ఆత్మహత్యలు

ఆత్మహత్యలకు పాల్పడ్డారు.. రైతాంగ సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తున్నాం.. ఏ రైతు చూసినా తక్కువ ధరలకు తమ పంటలను అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని వైఎస్ జగన్ మండిపడ్డారు. ప్రకాశం జిల్లాలోని పొదిలిలోని పొగాకు బోర్డు దగ్గరకు వెళ్లిన మాజీ సీఎం వైఎస్ జగన్.. పొగాకు రైతులను పరామర్శించి వారితో ముఖాముఖి సమావేశంలో పాల్గొన్నారు. రైతులను అడిగి పొగాకు కొనుగోలు రేట్ల వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వైసీపీ అధినేత జగన్ మాట్లాడుతూ.. ఇక, వరి, మిర్చి, పొగా పంట చూసినా గిట్టుబాటు ధర లేదు అని జగన్ మోహన్ రెడ్డి పేర్కొన్నారు. గత ఏడాది వైసీపీ పాలనలో రైతులకు గిట్టుబాటు- ధరలు ఇచ్చాం.. పంట వేసే సమయంలోనే రైతన్నలకు రైతు భరోసా అందించాం అని సూచించారు. గత ఏడాది రైతు భరోసా కింద ఇస్తున్న సొమ్ము ఆగిపోయింది.. మోడీ ఇచ్చే ఆరు వేలు కాక.. మరో 20 వేలు ఇస్తామని చెప్పారు.. జూన్ వచ్చినా ఇంత వరకు రైతులకు పెట్టు-బడి సాయం అందలేదని ఆరోపించారు. ఇక, మేము అధికారంలో ఉన్నప్పుడు ఇన్ పుట్ సబ్సిడీ అందించే వాళ్ళం..ఆర్బీకేలతో ఉచిత పంటల బీమా అందించాం.. ఎరువులు, విత్తనాలు, పురుగుల మందుల నాణ్యతకు ప్రభుత్వమే గ్యారంటీ ఇచ్చింది.. కానీ, ఈ ప్రభుత్వం మాత్రం రైతులను పూర్తిగా గాలికి వదిలేసిందని జగన్ ఆరోపణలు చేశారు. అయితే, వైసీపీ ప్రభుత్వ హయాంలో మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు చేశామని వైఎస్ జగన్ తెలిపారు. ప్రతీ రైతుకు ఎకరాకు అదనంగా 10 వేలు ఇచ్చే వాళ్ళం.. మూడు వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు- చేసి రైతులను ఆదుకున్నాం.. కేంద్రం ప్రకటించిన పంట్కే కాకుండా పలు పంటలకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా కొనుగోలు చేయించాం.. ఏ పంటకైన గిట్టుబాటు ధర రాని పరిస్థితి ఉంటే ప్రభుత్వం పట్టించుకుని కొనుగోలు చేసే పరిస్థితి ఉండేది.. పొగాకు పంటకు గత ఏడాది కేజీ 360 రూపాయలకు కొనుగోలు చేసేలా చర్యలు తీసుకున్నాం.. కానీ, ప్రస్తుత ప్రభుత్వం పొగా రైతులను పట్టించుకుందని వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వెల్లడించారు. మా హయాంలో రైతు రాజ్యం నడిచింది. కానీ, కూటమి ప్రభుత్వంలో రైతు నష్టపోతున్నాడు. మా హయాంలో ఖరీఫ్ సీజన్‌లోనే పెట్టుబడి సాయం అందించాం. చంద్రబాబు వచ్చాక రైతు భరోసా సాయం లేదు. కేంద్రం ఇచ్చే రూ.6 వేలు కాకుండా మరో రూ.20 వేలు ఇస్తామని చంద్రబాబు అన్నారు. గతేడాది రైతు భరోసా రూ.20 ఎగ్గొట్టారు. మా ప్రభుత్వంలో రైతుకు కనీస మద్దతు ధర ఇచ్చాం. ప్రతీ రైతుకు అదనంగా రూ.10 వేలు ఇచ్చేవాళ్లం. పారదర్శకంగా ఉచిత బీమా అందించాం. మా హయాంలో రైతుకు వెన్నెముకగా ఆర్బీకేలు నిలిచాయి. రూ.3 వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు- చేశాం. మార్కెట్‌లో పోటీ- పెరిగి రైతుకు గిట్టు-బాటు- ధర వచ్చేది. కేంద్రం ప్రకటించిన పంటలకే కాకుండా.. రాష్ట్రం నుంచి అనేక పంటలకు కనీస మద్దతు ధర ఇచ్చాం. ఏ పంట-కై-నా గిట్టు-బాటు- ధర లేకుంటే ఆర్బీకే ద్వారా ఇచ్చేవాళ్లం. ఐదెకరాల మిర్చి రైతులకు రూ.4లక్షల పరిహారం ఇచ్చిన ఘనత మాది. మా హయాంలో రైతులకు సువర్ణ యుగం. ఏ రకంగానూ రైతును నష్టపోనివ్వలేదని జగన్ అన్నారు. కూటమి వచ్చాక ఉచిత బీమా ఎత్తేశారు. దళారీలు లేకుండా ఇప్పుడు పంట కొనే పరిస్థితి లేదు. ఈ క్రాప్ వ్యవస్థను నీరుగార్చారు. కూటమి వచ్చాక ఇన్‌పుట్ సబ్సీడీని గాలికొదిలేశారు. కల్తీ ఎరువులు, కల్తీ విత్తనాలతో నష్టపోతున్నారు. 2023-24లో కేజీ పొగాకు రూ.366కి అమ్ముడుపోయేది. ఇప్పుడు రూ.240 కూడా అమ్ముడుపోవడం లేదు. క్వింటా పొగాకు రూ.24 వేలు తగ్గకుండా రైతు అమ్ముకున్నాడు. 220 మిలియన్ టన్నులు ప్రొక్యూర్ చేయాల్సి ఉంటే.. కేవలం 40 మిలియన్ టన్నులే ప్రొక్యూర్ చేశారు. హైగ్రేడ్ పొగాకుకు కూడా ఈరోజు గిట్టు-బాటు- ధర దక్కడం లేదు. పొగాకు బ్లాక్ బర్లీ రైతు ఎకరాకు రూ.80వేలు నష్టపోతున్నాడు. చంద్రబాబు సీఎం కావడం రైతులకు శాపం. మా హయాంలో మార్క్‌ఫెడ్‌ను రంగంలోకి దించాం. మార్క్‌ఫెడ్ రావడంతో మార్కెట్‌లో పోటీ- పెరిగింది. మీరెందుకు ఆ పని చేయలేదు?. అసలు ప్రభుత్వం ఎందుకు మార్క్‌ఫెడ్ వేలంలో పాల్గొనలేదు. బాబు, దళారుల మధ్య సంబంధాలతో రైతులు నష్టపోతున్నారు. వ్యవసాయం దండగ అనే రీతిలో చంద్రబాబు పాలన కొనసాగుతోంది. పొగాకు వేసుకోమని చెప్పి రైతులను నట్టేట ముంచుతున్నారు. రైతులను తక్షణమే ప్రభుత్వం ఆదుకోవాలి. లేకుంటే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తాం జగన్ హెచ్చరికలు జారీ చేశారు. జగన్ వెంట చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి,వైవి సుబ్బారెడ్డి తదితరులు ఉన్నారు.

## సూపర్ సిక్స్ హామీల్లో మరో పథకం

తల్లికి వందనం పథకం కింద వారివారి ఖాతాల్లో ప్రభుత్వం నగదు జమ చేయనుంది. ఎంత మంది పిల్లలు ఉంటే అంత మందికీ తల్లికి వందనం ఇస్తామన్న మేనిఫెస్టో హామీ మేరకు పథకం అమలుకు నిర్ణయం తీసుకుంది. తల్లికి వందనం కింద ఒక్కొక్కరికి రూ.15 వేల చొప్పున ప్రభుత్వం చెల్లించనుంది. ఈ మేరకు 67,27,164 మంది విద్యార్థులకు ఈ పథకం వర్తించనుంది. తల్లికి వందనం పథకం కింద తల్లుల ఖాతాల్లో రూ.8,745 కోట్లను కూటమి ప్రభుత్వం జమ చేయనుంది. విద్యా సంవత్సరం ప్రారంభంలోనే తల్లికి వందనం నిధులు ఇస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది. ఇచ్చిన మాట ప్రకారం బుధవారం అర్ధరాత్రి నుంచే నిధులు విడుదల కానున్నాయి. 1వ తరగతిలో అడ్మిషన్ పొందే పిల్లలు, ఇంటర్ ఫస్ట్ ఇయర్‌లో చేరే విద్యార్థులకూ తల్లికి వందనం పథకం అమలు కానుంది. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది అవుతున్న సందర్భంగా తల్లులకు కానుకగా తల్లికి వందనం ఇవ్వనుంది ప్రభుత్వం.. ఈ మేరకు సీఎం చంద్రబాబు.. తల్లికి వందనంపై సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలోని 67 లక్షల మందికి తల్లికి వందనం పథకం నిధులు వారి ఖాతాల్లో జమ చేయనుంది. అడ్మిషన్లు పూర్తయ్యి డేటా అందుబాటులోకి రాగానే ఆ విద్యార్థుల తల్లుల ఖాతాల్లో నిధులు జమ చేయనున్నారు.. విధి విధానాలను ఖరారు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది ప్రభుత్వం.. కాగా, సూపర్ సిక్స్ హామీల్లో ఇప్పటికే పింఛన్ల పెంపు, అన్నా క్యాంటీన్, మెగా డీఎస్సీ, దీపం-2 పథకాలు అమలు చేసిన ప్రభుత్వం.. ఇప్పుడు తల్లికి వందనం అమలుపై నిర్ణయం తీసుకుంది..

# ప్రజా ప్రభుత్వంలోనే ప్రజల సమస్యలు పరిష్కారం

- గాంధీ భవన్ లో మంత్రుల ముఖాముఖి కార్యక్రమంలో మంత్రి కొండా సురేఖ
- తమపై ఉన్న నమ్మకం వల్లే ఈ కార్యక్రమానికి విశేష స్పందన అంటూ ఉద్ఘాటన



**హైదరాబాద్, వెలుతురు జూన్ 11:**

ప్రజా ప్రభుత్వంలోనే ప్రజల సమస్యలు పరిష్కారం అవుతాయని తెలంగాణ రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. సోమవారం హైదరాబాద్ లోని గాంధీ భవన్ లో మంత్రుల ముఖాముఖి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి మంత్రి కొండా సురేఖ హాజరయ్యారు. సామాన్య ప్రజలు, కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున కార్యక్రమానికి హాజరై మంత్రి సురేఖకి పలు సమస్యలపై దరఖాస్తులు, ఫిర్యాదులు అందజేశారు. దాదాపు 110 సమస్యలు మంత్రి దృష్టికి వచ్చాయి. వాటిని ఆమె అక్కడికక్కడే పరిష్కరించారు. అనంతరం ఆమె మీడియా మాట్లాడుతూ... తమపై, తమ ప్రభుత్వంపై ఉన్న నమ్మకం వల్లే... ఈ కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తుందని మంత్రి సురేఖ ఉద్ఘాటించారు. ప్రధానంగా ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ఫించన్లు, రాజీవ్ యువ వికాసం, రెవెన్యూ, తదితర సమస్యలపై ప్రజలు దరఖాస్తులు వచ్చినట్టు చెప్పారు. దరఖాస్తులకు స్వీకరించినప్పుడు మంత్రి సురేఖ ప్రజలను వివరాలు అడిగి తెలుసుకున్నారు. వరంగల్, సిద్దిపేట, సంగారెడ్డి, హైదరాబాద్ అధికారులతో పాటు ఇతర పోలీసు అధికారులకు వెంటనే ఫోన్ చేసి వాటిని పరిష్కరించాలని మంత్రి ఆదేశాలు జారీ చేశారు. మొత్తం 110 దరఖాస్తులను మంత్రి ప్రజల నుంచి స్వీకరించగా, అందులో దాదాపు అన్ని సమస్యలు మంత్రి పరిష్కరించారు. ప్రజా ప్రభుత్వం ప్రజల కోసమే ఉన్నదని మంత్రి సురేఖ వ్యాఖ్యానించారు. సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ నేతృత్వంలో ప్రజా ప్రభుత్వం... ప్రజల ఆకాంక్షల మేరకు నడుచుకుంటుందన్నారు. రాష్ట్ర ప్రజలిచ్చిన ఈ అవకాశాన్ని తాము సద్వినియోగం చేసుకుంటున్నామని చెప్పుకొచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ అందరి సమస్యలు పరిష్కరిస్తూ ముందుకు పోతున్నారని... తాము గత పాలకుల్లా నిరంకుశంతో ఉండబోమని చెప్పారు. తమ ప్రభుత్వం ప్రజాస్వామ్యయుతంగా వ్యవరిస్తుందని, మహాత్మా జ్యోతిబాపూలే భవన్ తో పాటు జిల్లాల్లో ప్రజా వాణి ద్వారా ప్రజల వినతిపత్రాలను స్వీకరించి వారి సమస్యలను పరిష్కరిస్తున్నామన్నారు. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ప్రజలు, కార్యకర్తల నుంచి వినతులు స్వీకరించిట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో మంత్రి సురేఖతో పాటు టీఎస్ ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఏరువాక పౌర్ణమి సందర్భంగా నాగలి దున్నిన మంత్రి పొన్నం ప్రభాకర్..

*మాందాటి వెంకట్ రెడ్డి పొలంలో ఎడ్ల తో నాగలి దున్ని రైతులతో కలిసి పెసర విత్తనాలు చల్లిన మంత్రి పొన్నం ప్రభాకర్*



**సిద్దిపేట జిల్లా వెలుతురు జూన్ 11:**

హుస్నాబాద్ నియోజకవర్గం పందిళ్ళ గ్రామంలో ఏరువాక పౌర్ణమి సందర్భంగా నాగలి దున్నిన మంత్రి పొన్నం ప్రభాకర్.. పందిళ్ళ లో ఏరువాక సందర్భంగా మాందాటి వెంకట్ రెడ్డి పొలంలో ఎడ్ల తో నాగలి దున్ని రైతులతో కలిసి పెసర విత్తనాలు చల్లిన మంత్రి పొన్నం ప్రభాకర్ . కార్యక్రమంలో పాల్గొన్న సిద్దిపేట గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి, ఆర్డీవో,వ్యవసాయ శాఖ అధికారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ఏరువాక పౌర్ణమి సందర్భంగా రైతు సోదరులకు శుభాకాంక్షలు బుధవారం రోజున రైతులు దుక్కి దున్ని విత్తనాలు వేస్తారు.. రైతులు ఒక్క గుంట కూడా బీడు లేకుండా వరి, మొక్కజొన్న , ఆయిల్ ఫాం ఇతర ఏదైనా పంటలు వేయాలి రైతులు ఎక్కడ ఖాళీ జాగా బీడు లేకుండా చూడాలి రైతులకు ప్రభుత్వం ఉచిత విద్యుత్, సాగునీరు, పెట్టుబడి సహాయం, మద్దతు ధర అందిస్తున్నాం. రైతులకు ఏ ఇబ్బంది లేకుండా రైతుల సంక్షేమం కోసం కట్టుబడి ఉండే ప్రభుత్వం మాది ఏరువాక పౌర్ణమి సందర్భంగా తెలంగాణ రైతాంగానికి శుభాకాంక్షలు.. ఈసారి మంచి వర్షాలు పాడి పంటలతో ఉండాలి తెలంగాణ రాష్ట్రం దేశంలో ఉత్పత్తులు ఎగుమతి చేసే రాష్ట్రంగా ఎదగాలని ఆకాంక్షిస్తున్న.. అందుకు రైతుల శ్రమ ప్రకృతి సహకారం అవసరం.. హుస్నాబాద్ నియోజకవర్గం లో అన్ని రాజకీయ మిత్రులు అధికారులు ఎక్కడ ఖాళీ స్థలం లేకుండా చూసుకోవాలి విత్తనాలు వేసుకునే శక్తి లేని వారికి మా కార్యాలయాన్ని సంప్రదించండి.. మేము విత్తనాలు అందిస్తాం..మీరు ఖాళీ జాగా లేకుండా పంటలు వేయాలి మొన్ననే హుస్నాబాద్ లో మూడు రోజుల పాటు రైతు మహోత్సవం కార్యక్రమం జరిగింది. ఈ ప్రాంత రైతాంగానికి వ్యవసాయ విధానాలు పద్ధతులు పై మూడు రోజుల కాన్ఫరెన్స్ జరిగింది.. పంటలు ,యాంత్రీకరణ తదితర అంశాలపై రైతులు అవగాహన చేసుకున్నారు.. రైతులు అందరికీ శుభాకాంక్షలు

# సర్కార్ బడుల్లోనూ కెజీ చదువులు

- ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

**హైదరాబాద్,జూన్11( వెలుతురు):**

రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లోనూ ప్రైవేట్ తరహాలో ఎల్‌కేజి చదువులు అందుబాటులోకి రానున్నాయి. వాటికి దీటుగా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసే క్రమంలో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ప్రీ ప్రైమరీ తరగతుల నిర్వహణకు తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం సర్కారు బడుల్లో ఒకటో తరగతి నుంచి చదువుకునే అవకాశం ఉండగా... ప్రైవేట్ పాఠశాలల్లో నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ తరగతులు నడుస్తున్నాయి. పిల్లలకు మూడేళ్లు నిండగానే తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాలల్లో చేర్పించేందుకు ఆసక్తి చూపుతున్నారు. దానివల్ల ప్రభుత్వ పాఠశాలల్లో ఏటేటా విద్యార్థుల సంఖ్య తగ్గుతోందని భావిస్తున్న ప్రభుత్వం.. శిశు విద్యను ప్రారంభించాలని నిర్ణయించింది. రాష్ట్రవ్యాప్తంగా 210 పాఠశాలల్లో ప్రీప్రైమరీ తరగతులు నిర్వహించాలని ఆదేశాలిచ్చింది. 2025-26 విద్యా సంవత్సరానికి నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ తరగతుల్లో విద్యార్థులను చేర్చుకోవాలని డీఈవోలకు సూచించింది. దీంతో ఎంపికచేసిన పలు పాఠశాలల్లో ఈ తరగతులు వెంటనే అమల్లోకి రానున్నాయి. దీంతో తల్లిదండ్రులకు కూడా భరోసా ఏర్పడనుంది.

# ఇందిరమ్మ ఇండ్లకు ఉచితంగా ఇసుక

- కలెక్టర్లకే ఇసుక కూపన్ల పంపిణీ బాధ్యత
- ములుగు ప్రాంతానికి మరో వెయ్యి ఇందిరమ్మ ఇండ్లు
- రానున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఆశీర్వదించండి
- రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి







**ములుగు / హైదరాబాద్ వెలుతురు జూన్ 11:**

రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి సంబంధించి లబ్దిదారులకు ఉచితంగా ఇసుక సరఫరా చేస్తామని, ఉచిత ఇసుక కూపన్ల పంపిణీ బాధ్యతను జిల్లా కలెక్టర్లను అప్పగిస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు.

ములుగు జిల్లా ములుగు మండలంలోని ఇంచెర్ల గ్రామంలో ఆయన రాష్ట్ర పంచాయతీరాజ్ & గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్కతో కలిసి బుధవారం ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు ఇండ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి గారు మాట్లాడుతూ ములుగు నియోజకవర్గానికి 3,500 ఇండ్లతో పాటు ఐటిడిఎ పరిధి దృష్ట్యా మరో 1500 ఇండ్లు మంజూరు చేశామన్నారు. అయితే మంత్రి సీతక్క అభ్యర్ధన మేరకు మరో 1000 ఇందిరమ్మ ఇండ్లను ప్రత్యేకంగా మంజూరు చేస్తున్నామని ప్రజల హర్షధ్వానాల మధ్య ప్రకటించారు. లబ్దిదారులు మరో 10-15 రోజుల్లో ఇండ్ల నిర్మాణం ప్రారంభిస్తే ప్రతి సోమవారం వారికి నిధులను విడుదల చేస్తామన్నారు. అదేవిధంగా ఈ ప్రాంతంలోని అటవీభూములలో ఇంతవరకు చిన్నపాటి ఇంటిని కలిగి అందులో నివసిస్తున్న ప్రజలకు అక్కడే ఇందిరమ్మ ఇళ్లు కట్టుకునే అవకాశం కల్పించాలంటూ అటవీ అధికారులను ఆదేశిస్తామని మంత్రి వెల్లడించారు.రాష్ట్రంలో





చెంచులకు ప్రత్యేకంగా 10 వేల ఇండ్లు కూడా గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు మంజూరు చేశామని చెప్పారు.

ఇందిరమ్మ ప్రభుత్వం అంటేనే ఇందిరమ్మ ఇండ్లు అని అర్ధమని గతంలో 9 సంవత్సరాల పాలనా కాలంలో ఇందిరమ్మ ప్రభుత్వం పేదలకు 25.50 లక్షల ఇండ్లు ఇచ్చిందని మంత్రి గుర్తుచేశారు. తర్వాత వచ్చిన బి ఆర్ ఎస్ ప్రభుత్వం రెండు దఫాలు రాజ్యమేలినా కేవలం 92 వేల ఇండ్లకు ఆమోదం తెలిపి 60 వేల ఇండ్లను మాత్రమే పూర్తిచేసిందని, 30 వేలకు పైగా ఇండ్లు మొండిగోడలతో మిగిలిపోయాయని మంత్రి ఎద్దేవా చేశారు. కట్టిన ఇండ్లకు గాను కాంట్రాక్టర్లకు కూడా డబ్బు చెల్లించలేదన్నారు. ప్రస్తుత ఇందిరమ్మ ప్రభుత్వం ఆ బిల్లులను చెల్లిస్తూనే, గత ప్రభుత్వం చేసిన అప్పులకు గాను నెలకు 6500 కోట్ల రూపాయిలు మిత్తీగా కడుతూనే భారీగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి సంకల్పించిందని వెల్లడించారు.

ప్రస్తుతం ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల కోసం కనీసం 60 మంది వరకు అర్హులైనవారు ఉన్నారని, ఇప్పుడు ఒక్కో గ్రామానికి 25 ఇండ్లు మాత్రమే ఇచ్చే వీలుందని భవిష్యత్తులో అన్ని గ్రామాలలోని అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు తప్పక వస్తాయని మంత్రి భరోసా ఇచ్చారు. రాష్ట్రంలో 22,500 కోట్ల రూపాయిలతో నాలుగేళ్ళలో 20 లక్షల ఇండ్ల నిర్మాణానికి సంకల్పించామని అన్నారు. గత ప్రభుత్వం ప్రజల సోమ్మును సొంత షోకుల కోసం ఖర్చుచేస్తే నేటి ఇందిరమ్మ ప్రభుత్వం పైసా పైసా కూడబెట్టి ఇందిరమ్మ ఇండ్ల కోసం ఖర్చు చేస్తోందని అన్నారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గమనించి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా నిలవాలని మంత్రి పొంగులేటి కోరారు.

భూభారతికి సంబంధించి గత ప్రభుత్వ హయాంలో రైతులు అధికారుల చుట్టూ తిరిగినా వారి భూ సమస్యలు పరిష్కారం కాలేదని, ఇప్పుడు రెవెన్యూ అధికారులే ప్రజల వద్దకు వస్తున్నారని మంత్రి గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ నాయిక్, ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

# మోదీ ప్రభుత్వానికి 11 ఏళ్లు

- కార్మిక మంత్రిత్వశాఖ నేతృత్వాన సామాజిక భద్రత.. సంక్షేమం రూపాంతరీకరణ
- మంత్రిత్వశాఖ ఆధ్వర్యాన హైదరాబాద్‌లోని మూడు ప్రసిద్ధ సంస్థలు సాధించిన విజయాలపై నేటి నుంచి 'ప్రెస్ టూర్' ప్రారంభం... 14 వరకూ కొనసాగింపు



**ఢిల్లీ పిఐబి వెలుతురు 11 జూన్ 2025:**

ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వాన కేంద్ర ప్రభుత్వం 11 ఏళ్ల సమ్మిళిత, సంస్కరణ-ఆధారిత పాలన వేడుకలు నిర్వహించుకుంటోంది. ఇందులో భాగంగా కార్మిక సంక్షేమం, సామాజిక భద్రత, ప్రజారోగ్య సంరక్షణలో తాను సాధించిన విజయాలను కేంద్ర కార్మిక-ఉపాధి కల్పన మంత్రిత్వ శాఖ ప్రముఖంగా ప్రదర్శిస్తోంది.

ఈ రూపాంతరీకరణకు నిదర్శనాలుగా నిలిచే హైదరాబాద్‌లోని మూడు ప్రముఖ సంస్థలలో బర్కత్‌పురాలోని 'ఇపిఎఫ్ఒ' ప్రాంతీయ కార్యాలయం ఒకటి. డిజిటల్ ఆవిష్కరణల ద్వారా అభ్యర్థనలతోపాటు ఫిర్యాదుల సత్వర, ప్రభావశీల పరిష్కారాలు చూపడం ద్వారా సేవా ప్రదానంలో ఈ కార్యాలయం కొత్త ప్రమాణాలను సృష్టించింది. తదనుగుణంగా దీని పరిధిలో 27 లక్షలకుపైగా ఖాతాలను నిర్వహిస్తుండగా, అధిక వేతనాలపై 98 శాతం పెన్షన్ అభ్యర్థనలను పరిష్కరించింది. ఈ సామర్థ్యం జాతీయ స్థాయిలో ఒక ఆదర్శంగా నిలుస్తోంది.

ఇక మంత్రిత్వ శాఖ పరిధిలోగల సనత్‌నగర్‌లోని 'ఇఎస్ఐసి' వైద్య కళాశాల, సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి వైద్యవిద్యలో, ప్రజారోగ్య పరిరక్షణలో అగ్రస్థాయిలో నిలిచాయి. ఈ ఆస్పత్రిలో 1,000కిపైగా పడకలు, అత్యాధునిక రోగనిర్ధార సౌకర్యాలు ఉన్నాయి. ఈ ప్రాంగణం ద్వారా ఐటీ ఆధారిత, రోగి-కేంద్రక సేవలతో 72 లక్షల మందికిపైగా లబ్ధిదారులకు సేవలు అందుతున్నాయి.

మరోవైపు డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ లేబర్ వెల్ఫేర్ (డిజిఎల్‌డబ్ల్యు) 50 లక్షల మందికిపైగా అసంఘటిత కార్మికుల అభ్యున్నతికి అవిరళ కృషి చేస్తోంది. ఈ మేరకు విద్యా స్కాలర్‌షిప్‌లు, ఆరోగ్య సంరక్షణ, సామాజిక రక్షణ ద్వారా... ముఖ్యంగా బీడీ, సినీ, మైనింగ్ రంగాల కార్మికుల జీవితాల మెరుగులో తనవంతు పాత్ర పోషిస్తోంది.

ఈ సంస్థలు సాధించిన విజయగాథలపై లోతైన, క్షేత్రస్థాయి అవగాహన కల్పన లక్ష్యంగా మంత్రిత్వ శాఖ 2025 జూన్ 11 నుంచి హైదరాబాద్‌లో 'ప్రెస్ టూర్' నిర్వహిస్తోంది. ఈ నెల 14 వరకు కొనసాగే ఈ కార్యక్రమంలో భాగంగా ఆయా పథకాల లబ్ధిదారులు, అగ్రశ్రేణి సేవా ప్రదాతలతో పలువురు పాత్రికేయులు నేరుగా సంభాషిస్తారు. 'గైడెడ్ వాక్‌త్రూ, ప్రత్యక్ష ప్రదర్శనలు, ప్రెజెంటేషన్ల' ద్వారా 11 ఏళ్ల కేంద్రీకృత పాలనతో కార్మిక రంగం సాధించిన విస్పష్ట, ప్రజా-కేంద్రక ఫలితాల గురించి మీడియా ప్రతినిధులు ప్రత్యక్షంగా తెలుసుకుంటారు,

ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో (పీఐబీ), న్యూఢిల్లీ కార్యాలయ డైరెక్టర్ శ్రీ మనీష్ గౌతమ్ నేతృత్వంలోని సీనియర్ మీడియా ప్రతినిధుల బృందం.. హైదరాబాద్‌లోని పీఐబీ కార్యాలయాన్ని సందర్శించింది.

మంత్రిత్వ శాఖ పరిధిలోని సంస్థలు.. ముఖ్యంగా ఎంప్లాయీస్ స్టేట్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఈఎస్ఐసీ), ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ (ఈపీఎఫ్ఓ), డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ లేబర్ వెల్ఫేర్ (డీజీఎల్‌డబ్ల్యూ)ల ప్రభావవంతమైన కృషిని మీడియా ప్రతినిధులు ప్రత్యక్షంగా తెలుసుకోవడం ఈ పర్యటన లక్ష్యంగా ఉంది.

# విచారణ అనంతరం నేరుగా ఆస్పత్రికి

- యశోదాలో పల్లాకు కెసిఆర్ పరామర్శ



**హైదరాబాద్,జూన్11( వెలుతురు):**

ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిని భారాస అధినేత, మాజీ సీఎం కేసీఆర్ పరామర్శించారు. కాలు జారి కిందపడటంతో గాయపడి సోమాజీగూడ యశోద ఆసుపత్రిలో పల్లా చికిత్స పొందుతున్నారు. భారాస నేతలతో కలిసి యశోద ఆసుపత్రికి వెళ్లిన కేసీఆర్.. పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆరోగ్య పరిస్థితిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కేసీఆర్‌తో పాటు- మాజీ మంత్రులు హరీశ్‌రావు, ప్రశాంత్‌రెడ్డి, పలువురు భారాస నేతలు పల్లాను పరామర్శించిన వారిలో ఉన్నారు. కాళేశ్వరం కమిషన్ విచారణ ముగిసిన తర్వాత కేసీఆర్ నేరుగా యశోదా ఆస్పత్రికి బయలుదేరి వెళ్లారు. జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిని కేసీఆర్ పరామర్శించారు. కేసీఆర్ కాళేశ్వరం విచారణ సందర్భంగా పల్లా రాజేశ్వర్ రెడ్డి సిద్దిపేటలోని ఫాంహౌస్‌కు వెళ్లారు. అయితే అక్కడ ప్రమాదవశాత్తు ఎమ్మెల్యే జారి పడ్డారు. ఈ క్రమంలో ఆయన తుంటి ఎముకలో గాయమైంది. వెంటనే ఆయనను హుటాహుటిన అంబులెన్స్‌లో హైదరాబాద్‌లోని యశోదా ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం ఆస్పత్రిలో పల్లా రాజేశ్వర్ రెడ్డి చికిత్స పొందుతున్నారు.

# ఏప్రిల్ 27 న ఎల్కతుర్తి బిఆర్ఎస్ రజతోత్సవ సభ కు వెళ్లి వస్తున్న వాహన ఢీకొని మరణించిన ఇద్దరు మృతులకు 2 లక్షల చొప్పున ఆర్థిక సహాయం చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్





**హుస్నాబాద్ వెలుతురు జూన్ 11:**

ఎల్కతుర్తి బిఆర్ఎస్ రజతోత్సవ సభ ముగించుకుని వెళ్తున్న వాహనం ఢీకొని సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గం బస్వాపూర్ గ్రామానికి చెందిన తాడేం సారయ్య, బండోజు గణేష్ లు మృతి చెందారు. వారి కుటుంబాలను ఆదుకుంటామని చెప్పిన మంత్రి పొన్నం ప్రభాకర్ ఈరోజు బస్వాపూర్ గ్రామంలో తాడేం సారయ్య, బండోజు గణేష్ ల నివాసాలకు వెళ్ళి ఇచ్చిన మాట ప్రకారం ఒక్కొక్కరి కుటుంబానికి 2 లక్షల చొప్పున ఆర్థిక సహాయం చేశారు. వారి పిల్లల చదువులకు అండగా ఉంటామని మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చారు.ఇంటికి పెద్ద దిక్కు లేకపోవడంతో ఎలాంటి ఇబ్బందులు లేకుండా తాము అండగా ఉంటామని పిల్లలను ఉన్నత చదువులు చదివించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

# పసిడి పతకాలు పట్టిన అమ్మాయిలు

**హైదరాబాద్,జూన్11( వెలుతురు):**

హైదరాబాద్ జేఎన్‌టీ-యూ కాన్వకేషన్‌లో ఇద్దరు విద్యార్థినులు బంగారు పతకాలు సాధించారు. సంగారెడ్డికి చెందిన నవ్య కంప్యూటర్ సైన్స్‌లో, మంచిర్యాలకు చెందిన సుప్రియ సివిల్ ఇంజినీరింగ్‌లో ప్రతిభ చూపి 8 పసిడి పతకాలను కైవసం చేసుకున్నారు. ఒకరు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో అసిస్టెంట్ ఇంజినీర్‌గా.. మరొకరు ప్రముఖ కంపెనీలో సాఫ్ట్‌వేర్‌గా ఉద్యోగాలు సాధించారు. ఎంచుకున్న రంగాల్లో ముందుకు సాగుతామని ఈ యువ ఇంజినీర్స్ తెలిపారు.

# సంపాదకీయం..

## బడిగంటలు మోగే వేళ.. సమస్యల గుదిబండ !

నేటినుంచి బడగంటలు మోగనున్నాయి. పాతవాసనలే ఇంకా గుప్పుమంటున్నాయి. అనేక సమస్యలు ఉన్నా కనీస సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వాలు విఫలం అవుతున్నాయి. కిలో రూపాయి బియ్యం, పెన్షన్ల పంపిణీల మీదున్న శ్రద్ద..పాఠశాలలను బాగుచేసే విషయంలో మాత్రం కానరావడం లేదు. ఈ క్రమంలో గతేడాదికి నేటికి ఏమైనా మార్పులు గోచరించాయా లేదా అన్నది స్కూళ్లకు వెళ్లే టీచర్లను, పిల్లలను అడిగితేనే తెలుస్తుంది. అయితే పాలకుల ప్రకటనల్లో ఉన్న శ్రద్ద కార్యాచరణలో మాత్రం లేదనే చెప్పాలి. ప్రభుత్వ బడులు బాగా పడ్డాయంటే ప్రైవేట్ స్కూళ్లకు గిరాకీ తగ్గాలి. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ స్కూళ్లకు ఉత్సాహంగా పంపుతున్నారా లేదా అన్నది చూడాలి. దేశ భవిష్యత్ అంతా స్కూళ్లలోనే ఉంది. అవి బాగుపడితేనే దేశం బాగుపడుతుందన్న విషయంలో పాలకులకు పట్టడం లేదు. తెలుగు రాష్ట్రాల్లో ఏర్పడ్డ ప్రభుత్వాలు ఏడాది పూర్తి చేసుకున్నాయి. ఈ యేడాదిలో తము ఏమైనా మార్పు చేసామా లేదా అన్నది వారే చెప్పాలి. వేసవి సెలవులు తరవాత గురువారం పాఠశాలలు ప్రారంభం కానున్నాయి. ఈ క్రమంలో స్కూళ్లపై శ్రద్ద పెడతారా అని తల్లిదండ్రులు ఆశగా చూస్తున్నారు. 12నుంచి స్కూళ్లు ప్రారంభం కాబోతున్నాయి. ప్రైవేట్ స్కూళ్లను పలుచోట్ల ఇప్పటికే ప్రారంభించారు. ఫీజులను ముందే వసూలు చేసుకుంటున్నారు. కొన్ని స్కూళ్లు ఫీజులను వసూలు చేశాక మెల్లగా నెలాఖరు వరకు ఆన్‌లైన్ క్లాసులంటూ విద్యార్థుల తల్లిదండ్రుకు చెప్పారు. బడిబాట పేరుతో ఆర్భాటాలు చేస్తున్న ప్రభుత్వాలు ప్రైవేట్ స్కూళ్ల పై నియంత్రణ కోల్పోయాయి. బడిబాటను మొక్కుబడిగా గాకుండా పక్కాగా నిర్వహించి, పిల్లలను ప్రభుత్వ స్కూళ్లలో చేర్పించేలా తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇవ్వాలి. ప్రైవేట్ యాజమాన్యాలు ఇచ్చే ఆమ్యామ్యాలే వారికి ముఖ్యం కనుక అధికారులు కార్పోరేట్లపై ఈగ వాలకుండా చూసుకుంటున్నారు. నిజానికి వారు చట్టం పరిధిలో ఉన్నారా అన్న అనుమానాలు కూడా కలగమానదు. ఇక సర్కార్ బళ్లల్లో ఉపాధ్యాయుల కొరత, పదోన్నతులు వంటి సమస్యలు ఏటా ఉండనే ఉంటున్నాయి. ఈ దశలో విద్యారంగం పటిష్టత కోసం ప్రభుత్వాలు నడుంబిగించాలి. కేంద్రం కూడా విద్యారంగానికి ఉదారంగా కేటాయింపులు పెంచాలి. ప్రభుత్వ పాఠశాలల బలోపేతంతోనే కార్పోరేట్ స్కూల్లకు కళ్లెం వేయగలం. తామంతా సర్కార్ బడుల్లోనే చదివామని, స్కూళ్లను అధునీ కరిస్తామని, డిఎస్సీతో ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేస్తామని తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి చేసిన ప్రకటన కొంత ఊరటనిచ్చేదిగా ఉన్నా, ఆచరణలో మాత్రం ఎక్కడవేసిన గొంగళి అక్కడే అన్నచందంగా ఉంది. ఎపిలో కూడా విద్యాశాఖ మంత్రి లోకేశ్ కూడా పాఠశాలల బలోపేతానికి అనేక హామీలు ఇచ్చారు. తెలంగాణలో పాఠశాలల ఆధునీకరణకు 2వేల కోట్లు కేటాయిస్తామని సిఎం అన్నారు. గతంలో ఎపిలో ఆంగ్ల మాధ్యమం పేరుతో, నాడునేడుతో జగన్ హడావిడి చేసినా.. క్షేత్రస్థాయి లో పరిస్థితుల్లో పెద్దగా మార్పు రాలేదు. ఈ క్రమంలో దశలవారీగా స్కూళ్లను ఆధునీకరించాలి. మౌళిక వసతులు కల్పించాలి. విద్యపై పెట్టుబడి దేశ సంపద అన్న సిఎం రేవంత్ మాటను నిలబెట్టుకుని చిత్తశుద్దితో పని చేయాలి. పాఠశాల విద్యను ఎంతగా బలోపేతం చేస్తే సమాజం అంతగా బలోపేతం అవుతుంది. మంచి సమాజాం ఏర్పడడానికి పునాది పడుతుంది. విద్యకు ఎన్నివేల కోట్లు ఖర్చు చేసినా.. అది భవిష్యత్ పెట్టుబడిగానే చూడాలి. అనవసర పథకాలకు దుబారా చేసేకన్నా విద్య,వైద్యంపై శ్రద్ధ పెట్టి నిధులు కేటయిస్తే మంచిది. ఇలా చేయడం కోసం ఇరు రాష్ట్రాల ప్రభుత్వాలు కృషి చేయాలి. ఆరోగ్యశ్రీ పేరుతో కార్పోరేట్ స్కూళ్లకు వందలకోట్లు తగలెయ్యడం మానకుకోవచ్చు ప్రాథమికి ఆరోగ్య కేంద్రాలను, స్కూళ్లను బలోపేతం చేసేందుకు అడుగులు వేస్తేనే మంచిది. దీంతో కార్పోరేట్ స్కూళ్ల దోపిడీ నుంచి తల్లిదండ్రులు బయటపడగలరు. కార్పోరేట్ స్కూళ్లు ముక్కుపిండి లక్షల్లో ఫీజులు వసూలు చేస్తున్నా నియంత్రణ లేకుండా పోయింది. ఏ అధికారి కూడా వారివైపు కన్నెత్తి చూడడం లేదు. లక్షల్లో ఫీజులు వసూళ్లు చేస్తున్నా..అడపాదడపా తల్లిదండ్రులు ఆందోళన చేస్తున్నా ప్రభుత్వాలు కిమ్మనకుండా ఉన్నాయి. కెజి టూ పిజి ఉచిత విద్యను అందించడానికి ప్రయత్నాలు సాగాలి. అలాగే పుస్తకాల ముద్రణ ఇంకా కొలిక్కి రాలేదు. ఉపాధ్యాయులు లేక నేటికీ తెరవని పాఠశాలలు కోకొల్లలు. తెలంగాణలో గత కెసిఆర్ ప్రభుత్వ నిర్వాకం వల్ల వేలాది స్కూళ్లు మూతపడ్డాయి. గిరిజన ప్రాంతంలో ఉపాధ్యాయులు లేక అనేక స్కూళ్లు మూతపడి వున్నాయి. గిరిజన గ్రామాలకు నేటికీ రవాణా సౌకర్యం లేదు. కొన్నిచోట్ల ఉన్నత పాఠశాలలో ఇంగ్లీషు, లెక్కలు, భౌతిక శాస్త్రం, సామాన్య శాస్త్రాలకు సబ్జెక్టు టీచర్లు లేరు. కొన్ని వేల స్కూళ్లు 5 తరగతులకు కలిపి ఒకే ఒక్క ఉపాధ్యాయుడితో నడుస్తున్నాయి. విద్యలో తెలుగు రాష్ట్రాలు వెనకబడి పోవడానికి సరైన దృక్పథం, చిత్తశుద్ది లేకపోవడంగానే చూడాలి. ప్రభుత్వాల బాధ్యతా రాహిత్యం కారణంగా విద్యారంగం కుదేలవు తోంది. దేశవ్యాప్తంగా ఇదే దుస్థితి నెలకొంది. పిల్లలందరికి విద్యను చేరువ చేసే కార్యక్రమం జరగాలి. ఏ ఒక్క పిల్లవాడు బడిబయట లేకుండా చేయాలి. రాష్ట్ర ప్రజల అభివృద్ధికి, వికాసానికి సంబంధించిన ఒక ముఖ్యమైన నిర్ణయం తీసుకునే ముందు సంబంధిత పరిశోధనలు పరిగణలోకి తీసుకోవాలి. విద్యలో దేశంలోనే కేరళ ముందున్నది. అది కూడా మాతృభాష లోనే ప్రాథమిక విద్యను అందిస్తున్నది. కేరళ ప్రజలే ఎక్కువగా విదేశాల్లో ఉద్యోగాలు చేస్తున్నారు. మాతృభాషలో బోధన చేస్తూనే ఇంగ్లీష్, హిందీ భాషలు నేర్పితే సరిపోతుంది. ముందుగా ప్రతి ఒక్కరికి చదువు అన్నది నినాదంగా..దేశంలో జాతీయో ద్యమంగా సాగాలి. అలాగే ప్రైవేట్ స్కూళ్లపై అజమాయిషీ చేయాలి. డబ్బులు గుంజే విధానాన్ని అరికట్టాలి. వారు చట్టానికి లోబడి ఉండేలా చూడాలి. అంతేగాని వారిని పట్టించుకోకుండా.. వసూళ్లు చేసుకునేలా ప్రోత్సహించడం అరాచకం తప్ప మరోటికాదు. ఫీజుల నియంత్రణపై వేసిన కమిటీలు ఇచ్చిన సూచనలు బుట్టదాఖలు చేయడం ఎంతవరకు సమంజసమో ఆలోచించాలి. సర్కార్ బడులను నిజగానే బలోపేతం చేసి, బోధనా సిబ్బందిని నియమించి, మౌళిక వసతులు కల్పిస్తే ప్రజలు తప్పకుండా సర్కార్ బడులనే ఆశ్రయిస్తారు. విద్యారంగానికి పూర్వ వైభవం కూడా వస్తుంది.

## చేతివృత్తుల కులాలు ఏడున్నర దశాబ్దాల పాలనలో

# మర్చిపోయిన పాలక వర్గాలు!



1947లో స్వాతంత్ర్యం వచ్చినపుడు భారతదేశం అనేక సామాజిక, ఆర్థిక అసమానతలతో నిండి ఉన్న దేశంగా ఉండింది. పెద్దఎత్తున వెనుకబడి ఉన్నవారు, ముఖ్యంగా చేతివృత్తుల ద్వారా జీవనోపాధి పొందుతున్న కులాలు ం నాయీబ్రాహ్మణులు (సెలూన్ వృత్తిదారులు), చాకలి ( రజక ), మత్స్యకారులు, మేకల కాపరులు, వడ్రంగి, కమ్మరులు, కూనగోలు, యాదవ, గీత కార్మికులు, మేదరి, వడ్రంగి, వడ్డెర, ముదిరాజులు, దర్జీ, మేర, రుంజ వారు , కంచరి , కంసాలి, విశ్వకర్మ, పద్మశాలి, గాజుల వాళ్ళు, సగర సంచార జాతుల్లో ఉన్న కొన్ని కులాలు ,ఇక ఎస్సీ ఎస్టీ సామాజిక వర్గంలోని మాదిగ మాల కొంతమంది చెప్పులు కుట్టే వృత్తిదారులు కులాలుగానే కాక సామాజిక శ్రామిక వర్గాలుగాను వ్యవహరించబడ్డాయి. కానీ దేశానికి రాజ్యాంగం ఇచ్చిన అనంతరం సమానత్వం, సామాజిక న్యాయం, అభివృద్ధి అనే లక్ష్యాలను ముందుపెట్టి పాలకులు పాలన సాగించాల్సింది. కానీ 75 సంవత్సరాల తర్వాత కూడా వీరు పేదరికపు బంధాలలోనే బంధింపబడి ఉండటం గమనార్హం.

ఈ వర్గాలు చేసే పనులు సాంకేతికతతో ముడిపడి ఉన్నప్పటికీ, పాలకులు వీరి అభివృద్ధికి సరైన దిశలో ప్రణాళికలు రూపొందించలేదు. బడ్జెట్లలో వాటాలు తక్కువగా ఉండటం, ఉపాధి శిక్షణలు లేకపోవటం, బ్యాంకుల లోన్లు అందకపోవడం, ఆధునికతకి అనుగుణంగా మారేందుకు ప్రభుత్వ ప్రోత్సాహం లేకపోవడం %-% ఇవన్నీ కలిసి ఈ కులాలను ప్రగతిపథంలోకి తీసుకురాలేకపోయాయి.

భారత రాజ్యాంగం ప్రకారం, వృత్తి స్వేచ్ఛ, సమానావకాశాలు అన్నివర్గాలకూ ఉండాలని పేర్కొన్నప్పటికీ, చేతివృత్తులకే పరిమితమైన కులాలకు అందిన ప్రయోజనాలు ఎంతో తక్కువ. వీరికి అన్యాయం జరగకూడదని పలుచోట్ల చెప్పినప్పటికీ, వాస్తవంలో మాత్రం ఈ వర్గాల్ని శిక్షణా కార్యక్రమాల నుండి దూరం పెట్టిన దాఖలాలు ఉన్నాయి. పౌరులుగా సమాన హక్కులు ఉన్నా, జీవనోపాధిలో మాత్రం అసమానతలు బలంగా కనిపించాయి.

### ప్రత్యేక కార్పొరేషన్లు, నామమాత్రమేనా?

వివిధ చేతివృత్తుల అభివృద్ధికి రాష్ట్రాలు ప్రత్యేక కార్పొరేషన్లు ఏర్పాటు చేసినట్లు ప్రకటించుకున్నాయి. కానీ వాటి నిర్వహణ రాజకీయపరమైన ప్రక్రియలతో నిండిపోయి, ఈ వర్గాల ప్రగతికి పెద్దగా ఉపకరించలేదు. రుణాల పంపిణీలో మెలకువలు, కమీషన్ల పద్ధతులు, నిబంధనల చెరలో సహాయం అవసరమైన వారికి అందని పరిస్థితి వృద్ధి చెందింది. మంది ప్రపంచం మారింది. సాంకేతిక విజ్ఞానం పెరిగింది. కానీ చేతివృత్తులు మారడానికి, ఆధునిక వనరులు అందుకోవడానికి ప్రభుత్వాలు అవసరమైన మద్దతు ఇవ్వలేకపోయాయి. చేతివృత్తులు కేవలం ఉపాధికోసం చేసే పనులు మాత్రమే కాదు. వాటి వెనుక ఒక ప్రత్యేక జ్ఞానం, కులాల చరిత్ర, సాంస్కృతిక స్థాయి ఉంటుంది. పాలకులు ఈ వృత్తులను నశింపజేస్తూ మానవ వనరులను వెనక్కి లాగడం అనేది దేశానికి కూడా నష్టమే. అనేక సంవత్సరాల పాటు ఎన్నో ప్రభుత్వాలు మారాయి. కానీ ఎవరూ ఈ వర్గాల పట్ల నిజమైన శ్రద్ధ చూపిన దాఖలాలు తక్కువ. కొన్ని పథకాలు వచ్చినా అవి సరైన అమలులో విఫలమయ్యాయి. చివరికి ఈ వర్గాలు అసంతృప్తితో రాజకీయంగా కూడా అందుబాటులో లేకుండా పోయాయి. ఇది ఒక సామాజికంగా అత్యంత సున్నితమైన పరిస్థితి.ప్రభుత్వాలు చేతివృత్తుల కులాల పట్ల నిర్లక్ష్యం చూపినదే నిజం. ఇది కేవలం సామాజిక దౌర్భాగ్యమే కాక, అభివృద్ధి అడ్డంకిగానూ మారింది. ఇప్పటికైనా ఈ వర్గాల అభివృద్ధికి ప్రత్యేక దృష్టితో, నిబద్ధతతో చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. లేకపోతే సమాజంలో అసమానతలు పెరిగిపోతూ, మన రాజ్యాంగ లక్ష్యాల్ని తూర్పార పడేసే ప్రమాదం పొంచి ఉంది.

### అసలు విషయానికి వద్దాం:

"తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 16 నెలలు గడిచినప్పటికీ," రాష్ట్రంలో చేతివృత్తులతో జీవనం సాగించే అనేక వర్గాల సమస్యలపై ఈ ప్రభుత్వం ఇప్పటికీ సరైన దృష్టి సారించలేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలు వృత్తిదారులలో ఆశను నింపినా, ఆ ఆశలు నెరవేరక మిగిలిపోయాయి. 10 ఏళ్ల బిఆర్ఎస్ పాలనలో నిర్లక్ష్యం ఎదుర్కొన్న ఈ వర్గాలు కాంగ్రెస్ అధికారంలోకి వస్తే తమ కష్టాలకు పరిష్కారం దొరుకుతుందనుకున్నారు. కానీ 16 నెలల తరువాత కూడా రాష్ట్ర ప్రభుత్వం చేతివృత్తుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్న వాదన మిన్నంటుతోంది.

తెలంగాణలో నాయీబ్రాహ్మణులు (సెలూన్ వృత్తిదారులు), (రజక), బంగారు కార్మికులు, మత్స్యకారులు, మేకల కాపరులు, వడ్రంగి, కమ్మరులు, కూనగోలు, యాదవ, గీత కార్మికులు, మేదరి, వడ్రంగి, వడ్డెర, ముదిరాజులు, దర్జీ, మేర, రుంజ వారు , కంచరి , కంసాలి, విశ్వకర్మ, పద్మశాలి, గాజుల వాళ్ళు, సగర సంచార జాతుల్లో ఉన్న కొన్ని కులాలు ,ఇక ఎస్సీ ఎస్టీ సామాజిక వర్గంలోని మాదిగ మాల వృత్తిదారులు, వంటి అనేక వర్గాలు తమ సాంప్రదాయ వృత్తుల మీదే ఆధారపడి జీవనం సాగిస్తున్నాయి. వీరి వృత్తులు కేవలం జీవనోపాధి మాత్రమే కాదు, ఎన్నో తరాలుగా వారికున్న గుర్తింపు, వారి సమాజంలో స్థానం, స్వాభిమానానికి ప్రతీక. అయినా వీరిని ప్రోత్సహించే, అభివృద్ధి పథంలో నడిపించే చర్యలు ఇప్పటికీ కనబడటం లేదు.

### ఎన్నికల హామీలు - కార్యాచరణలో లోపాలు

2023 ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ తన గ్యారెంటీలతో పాటు, పలు వర్గాల అభ్యున్నతికి కట్టుబడి ఉన్నట్లు హామీలు ఇచ్చింది. చేతివృత్తుల అభివృద్ధికి ప్రత్యేక నిధులు, కార్పొరేషన్ల పునర్ వ్యవస్థీకరణ, వృత్తి ఆధారిత ఉపకరణాల పంపిణీ, యువతకు స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణ, రుణ మాఫీ వంటి పథకాల గురించి ప్రస్తావించింది. కానీ అధికారంలోకి వచ్చిన తరువాత ఆ హామీలు కేవలం మాటలకే పరిమితమయ్యాయని బాధిత వర్గాలు చెబుతున్నాయి.కొత్త బడ్జెట్‌లో కూడా వీరి కోసం ప్రత్యేకంగా ఎక్కువ నిధులు కేటాయించలేదు. కొన్ని కార్పొరేషన్‌లు కార్యనిర్వాహణలో అసంపూర్తిగా ఉన్నాయని ఆరోపణలు ఉన్నాయి. ఈ వర్గాల జీవనోపాధికి అవసరమైన ఉపకరణాలు %-% మత్స్యకారులకు మోటర్ బోట్లు, నాయీబ్రాహ్మణులకు ఆధునిక సెలూన్ పరికరాలు, కు లాండ్రీ యంత్రాలు, బంగారు కార్మికులకు మెషిన్ టూల్స్ వంటి అంశాల్లో కనీస ప్రయత్నం కూడా కనిపించట్లేదు.

### వృత్తిదారుల నిరాశ - ప్రభుత్వంపై నమ్మక లోపం

బిఆర్ఎస్ హయాంలో తీవ్రంగా నిర్లక్ష్యం ఎదుర్కొన్న వృత్తిదారులు కాంగ్రెస్‌పై చాలా ఆశలు పెట్టుకున్నారు. ప్రభుత్వ మార్పుతో పాటు విధాన మార్పు కూడా జరుగుతుందన్న నమ్మకంతో ఎదురుచూశారు. కానీ గత 16 నెలల పాలనలో ఒక్క వృత్తి సంఘానికైనా తగిన ప్రోత్సాహం, స్థిరమైన ఆదాయం, అభివృద్ధి చర్యలు తగినం బిఆర్ఎస్ కనిపించకపోవడం వల్ల తీవ్ర అసంతృప్తి నెలకొంది. కొన్ని వృత్తులకు గత ప్రభుత్వంలో 200 యూనిట్లు కరెంటు ఉచితంగా ఇచ్చినారు కానీ ఈ ప్రభుత్వం లో 200 యూనిట్లు ప్రభుత్వం వసూలు చేస్తున్నారు అని వృత్తిదారులు చెపుతున్నారు. ఆ 200 యూనిట్లు కొన్ని జిల్లాలలో బాకీలుగా ఉన్న వృత్తిదారులపై కరెంటు తీసేయడం నోటీసులు కూడా ఇవ్వడం చేస్తున్నట్లు సంఘాలు చెబుతున్నారు.పలు వృత్తి సంఘాలు ఇప్పటికే ప్రభుత్వాన్ని ఎద్దేవా చేస్తూ, నిరసనలకు దిగుతున్నాయి.వీరు కోరేది సంక్షేమ పథకాలు మాత్రమే కాదు. తమ వృత్తులకు గౌరవం, గుర్తింపు, ఆధునికీకరణ అవసరమని స్పష్టం చేస్తున్నారు. అదే సమయంలో ప్రభుత్వం తక్షణమే స్పందించకపోతే, వచ్చే ఎన్నికల్లో తమ ఆక్రోశాన్ని ఓటు రూపంలో వ్యక్తం చేస్తామని హెచ్చరిస్తున్నారు.

### చేతివృత్తుల అభివృద్ధికి తక్షణ చర్యలు అవసరం

ప్రభుత్వం వృత్తిదారుల సమస్యలను పరిగణలోకి తీసుకుని తక్షణ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఇందుకోసం ఈ క్రింది కీలక అడుగులు తీసుకోవాలి,ప్రతి వృత్తికి ప్రత్యేక మినీ పాలసీ రూపొందించి, ఆ వృత్తికి అవసరమైన ఆర్థిక సహాయం, స్కిల్ ట్రెయినింగ్, మార్కెటింగ్ సదుపాయాలు కల్పించాలి.కార్పొరేషన్‌లను తిరిగి కార్యసాధకంగా మలచాలి, ప్రజాప్రతినిధులు ఉండే బోర్డుల ద్వారా పర్యవేక్షణ జరగాలి. సాంప్రదాయ వృత్తుల ఆధునీకీకరణ కోసం కేంద్ర ప్రభుత్వ పథకాలతో సమన్వయం చేయాలి.

వృత్తిదారుల పిల్లల విద్య, ఆరోగ్యాన్ని ప్రభుత్వ మద్దతుతో మెరుగుపరచాలి.వృత్తిదారుల సమస్యలను నిర్లక్ష్యం చేయడం కేవలం ఆ వర్గాలపై కాకుండా సమాజం మొత్తం అభివృద్ధిపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. చేతివృత్తులు నిర్ధారిత ఆదాయం కలిగించే, నైపుణ్యాలను తరం నుంచి తరంకు చేర్చే ప్రాముఖ్యత కలిగిన జీవనరేఖలు. ఇవి కాపాడటం ప్రభుత్వ బాధ్యత. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా గడిచిన 16 నెలల నిర్లక్ష్యాన్ని సరిదిద్దుకొని, ఈ వర్గాల పట్ల న్యాయం చేసే చర్యలు తీసుకుంటేనే ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోగలదు. లేకపోతే వచ్చే స్థానిక సంస్థ ఎన్నికల్లో ఈ వర్గాలు వారి నిరాశను ఓటుతో వ్యక్తపరచక తప్పదు అనేది గుర్తెపగాలి.



మన్నారం నాగరాజు

# ప్రైవేట్ స్కూళ్ల ఫీజుల మోత

## ఆందోళనలో తల్లిదండ్రులు




**నిజామాబాద్,జూన్11( వెలుతురు):** జూన్ అంటేనే మధ్య తరగతి ప్రజలు బెంబేలెత్తుతున్నారు. ఈ నెలలోనే విద్యాసంస్థలు ప్రారంభమవుతాయి.ఈ నెల 12 నుంచి కొత్తవిద్యాసంవత్సరం ప్రారంభం కానున్న నేపథ్యంలో పిల్లల చదువుకు పెట్టే ఖర్చులపై తల్లిదండ్రులు బేరీజు వేసుకుంటున్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో ఇప్పటికే ఫీజుల వసూల్లు, పుస్తకాల కొనుగోళ్లు పూర్తయ్యాయి. డ్రెస్సులు, షూస్ వంటి కొనుగోళ్లు కూడా ముందే కానిచ్చేశారు. ప్రైవేట్ స్కూళ్లకు పిల్లలను పంపే తల్లిదండ్రులు ఇప్పటికే పిల్లలకు బడ్జెట్ కేటాయించుకోవాల్సి వచ్చింది. కొత్తగా అడ్మిషన్ తీసుకునేవారు ప్రైవేటు విద్యాసంస్థలు వసూలు చేస్తున్న అడ్మిషన్, డొనేషన్ ఫీజులు చూసి జంకుతున్నారు. ఇదివరకే చదువుతున్న విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫాం తదితర వస్తువుల కొనుగోలుతో తల్లిదండ్రులకు జేబులకు చిల్లుపడనుంది. దీంతో 'వామ్మో జూన్' అంటూ తలపట్టు కుంటున్నారు. ఒక వైపు తమ పిల్లలను ఏ పాఠశాలలో చేర్పించాలి, ఏయే స్కూల్‌లో ఏ స్థాయి ఫలితాలు వచ్చాయి, తదితర అంశాలపై తల్లిదండ్రులు విశ్లేషించుకోవడం కూడా పూర్తయ్యింది. జిల్లాలోని ప్రైవేట్ స్కూళ్లు, కళాశాలల్లో ఫీజులు చుక్కలనంటుతున్నాయి. బుక్స్, యూనిఫాం, పెన్నులు, పెన్సిల్ ఇతరాత్ర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయి. పేద, మధ్య తరగతి కుటంబీకుల జేబులకు చిల్లుపడే మాసం వచ్చేసింది. జిల్లావ్యాప్తంగా సుమారు 600 పైగా ప్రైవేట్ పాఠశాలల్లో వాటి విద్యాప్రమాణాలు, ఇతర అంశాలతో కూడిన స్థాయిని బట్టి ఏడాదికి రూ.10 వేల నుంచి మొదలుకొని రూ.లక్షకు పైగా ఫీజులున్నాయి. అందులోనూ ఐఐటీ, ట్యూషన్, సాంస్కృతిక, కరాటే తదితర అంశాలు నేర్పించేందుకు అదనంగా రూ.10 వేల నుంచి రూ.50 వేల వరకు ప్రైవేట్ స్కూళ్లు వసూలు చేస్తున్నాయి. వీటిలో కొన్ని తోకల పేరుతో 1వ తరగతికే రూ.లక్షల్లో వసూలు చేయడం విశేషం. కొన్ని పాఠశాలలైతే నిబంధనలకు విరుద్ధంగా అధిక ఫీజులు వసూలు చేసేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నాయి. అప్పు చేసైనా ప్రైవేట్ స్కూల్ అనేది వేళ్లూనుకోవడంతో దిగువ, మధ్య తరగతి జనం కూడబెట్టుకున్న దానికి మరికొంత అప్పు చేసి పిల్లలను కార్పొరేట్ స్కూళ్లలో చేర్పిస్తున్నారు. మరోవైపు వానాకాలం సీజన్ మొదలవ్వడంతో రైతులు పెట్టుబడుల కోసం తిప్పలు పడుతున్నారు. విత్తనాలు, ఇతర ఖర్చులకు డబ్బుల కోసం వడ్డీ వ్యాపారులను ఆశ్రయిస్తూనే బ్యాంకర్ల చుట్టూ చక్కర్లు కొడుతున్నారు. దీంతో ఈనెల ఎలా గట్టేక్కుతుందా అని ప్రజలు ఆందోళన చెందు తున్నారు. ఏటా రైతులకు వానాకాలం సీజన్ భారంగా మారుతోంది. ఈ యాసంగి పంటలు పండినా ధాన్యం డబ్బు చేతికి రాని దైన్య స్థితిలో రైతులు ఉ న్నారు. వ్యవసాయ పనులూ అంతంతే. ఇతరత్రా కూలీ పనులు దొరక్క గ్రామీణుల్లు ఉపాధి పనులకు వెళ్లినా కొద్ది రోజులుగా డబ్బులు అందక వారి పరిస్థితి గందరగోళంగా ఉంది. మండుతున్న ఎండల్లో ఉపాధి పనులకు వెళ్తే రూ.200 నుంచి రూ. 250 వరకు దక్కడం లేదు. ఈ పరిస్థితుల్లో ఖరీ ఫ్‌నకు సంబంధించి ఎరువులు, విత్తనాల కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బ్యాంకుల్లో సరిపడా రుణాలు లభించక అప్పు చేయక తప్పని పరిస్థితి నెలకొంది. పిల్లల చదువు, వ్యవసాయ ఖర్చులు అంచనా వేయలేని స్థితి ఏర్పడడంతో పేద, మధ్య తరగతి ప్రజల్లో ఆందోళన నెలకొంది.

(ఆధ్యాత్మికం )

# నేర్పరితనం ఉంటేనే రాణింపు !

**తిరుమల,జూన్11( వెలుతురు):** జీవితంలో నేర్పరితనం అవసరం. నేర్పు లేకుంటే మనుగడ సాగించడం కష్టం. ఔషధ సేవనంతో రోగవిముక్తి పొందవచ్చు. కాని, శత్రు విముక్తికి ఎలాంటి ఉపాయమూ లేదు.'అపకారికి ఉపకారము నెపమెన్నక సేయువాడు నేర్పరి' అన్నాడు సుమతీ శతకకారుడు. అంతటితో శత్రుత్వ నశిస్తుందనలేదు. నేర్పుగా ఎలా జీవించాలో చెప్పాడంతే. నేర్పు అంటే దుష్పరిణామాల నుంచి ఉపాయంగా తప్పించుకోవడం. పాము పడగవిప్పి కాటు వెయ్యాలని మీదకు దూకుతుంటే పాములు పట్టేవాడు ఎలా తప్పించుకుంటాడు? చివరకు పాము తలను దొరకబుచ్చుకుంటాడు... అదీ నేర్పు అంటే ఇలాంటి నేర్పు పొందాల్సిన అవసరం కల్పించే వాడే శత్రువు. మనకు కలిసివచ్చే కాలంలో సిరిసంపదలు, పేరు ప్రఖ్యాతులు వస్తే అకారణ శత్రువులు ఏర్పడతారు. డబ్బుతో పాటే మనలను వ్యతిరేకించే వారు పెరుగుతారు. అసూయాపరులు మనవైపే చూస్తుంటారు. వీరు ఎంత లౌక్యులంటే వారి చూపుల్లో గాని, ప్రవర్తనలోగానీ ఎక్కడా వారి క్షుద్రభావాలు వెల్లడి కావు. పంచదార పలుకులతో మనల్ని ప్రలోభ పెడతారు. పైకి మిత్రులు, ఆత్మీయులు. లోపల అసూయ లావా కుతకుతలాడుతున్న అగ్నిపర్వతాలు. అవకాశం లభిస్తే మొదటి అపకారం వీళ్లే చేస్తారు. చాటున మన గురించి తీవ్రమైన దుష్ప్రచారం చేస్తారు. మనల్ని ఏకాకుల్ని చేయడానికి మిత్ర, బంధువర్గాల్లో మనకున్న మంచి పేరు చెడగొట్టడానికి శతథా యత్నిస్తారు. సోమరిపోతు, నిద్రాప్రియుడు కూడా ఇంట్లోకి పాము ప్రవేశించిందనగానే అప్రమత్తమై వేయికళ్లతో పాము జాడల కోసం వెతుకుతాడు. కనిపించగానే వెర్రి ఆవేశంతో కర్రదెబ్బలు కొడతాడు. ఇక్కడ పామే శత్రువు. దాన్ని చంపకపోతే అది మనల్ని చంపేస్తుంది. అలాగని దానికి నేర్పరితనం కూడా అవసరమే. ఇది ఒంటబట్టిన వారు జీవితంలో నెగ్గుకు రాగలరు.

## కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీకి
# బండి రమేష్ బలం, బలగం

- మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి..



**కూకట్ పల్లి జూన్ 11 వెలుతురు:**
టీపీసీసీ ఉపాధ్యక్షునిగా నియమితులైన బండి రమేష్ ని వారి నివాసంలో బుధవారం ఏ.బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా యుగేందర్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడే తత్వం ఉన్న బండి రమేష్ కి ఉపాధ్యక్షుడు నియమించడం పై సంతోషం వ్యక్తం చేశారు. కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసే విధంగా ఆయన కృషి చేస్తారని తనకు పూర్తి విశ్వాసం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ ఎస్సీ సెల్ అద్యక్షుడు బందీగా బాల నర్సింహా, మేడ్చల్ డిస్ట్రిక్ట్ ఫిషేర్మన్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల నరేందర్, బాలానగర్ డివిజన్ ఉపాధ్యక్షులు మాదరి శ్రీనివాస్, ముప్పురి బాలరాజు, వాహజ్ తదితరులు పాల్గొన్నారు.

## జగదీశ్వర్ గౌడ్ కి శుభాకాంక్షలు తెలిపిన ఏకాంత్ గౌడ్, విద్యకల్పన ఏకాంత్ గౌడ్



**కూకట్ పల్లి జూన్ 11 వెలుతురు:**
తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ ని నియోజకవర్గం నాయకులు ఏకాంత్ గౌడ్, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షురాలు విద్యకల్పన ఏకాంత్ గౌడ్ లు బుధవారం వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు భానుయాదవ్, గణేష్ గౌడ్, నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు అశోక్, ప్రధానకార్యదర్శి జీతేందర్, డివిజన్ మహిళా అధ్యక్షురాలు నాగమణి, భూషణం, సంపంగి యాదగిరి, బొట్టు శ్రీను, దయాకర్ రెడ్డి, అంబికా, జోతి, తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ జీవితం తెలంగాణ కోసమే

- బిఆర్ఎస్ యూత్ ప్రెసిడెంట్ ఎర్ర నాసర్



**వెలుతురు న్యూస్, అమ్రాబాద్ జూన్ 11:**
మండలం కేంద్రంలో విలేకరుల సమావేశంలో బి ఆర్ఎస్ యూత్ ప్రెసిడెంట్ ఎర్ర నాసర్ మాట్లాడుతూ నేడు ప్రపంచంలోనే అతిపెద్ద బహుళ దశ ఎత్తిపోతల పథకం కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ విచారణలో భాగంగా విచారణకు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ను విచారించడం ప్రజాస్వామ్య పోరాటంతో, తెలంగాణ ఆర్తితో తెలంగాణ కోసం, కేవలం తెలంగాణ కోసమే కేసీఆర్ పనిచేశారు. ఉద్యమం ద్వారా కోట్లాది మందికి స్వరాష్ట్ర ఆశయాన్ని అందించారు'అని ఎర్ర నాసర్ గుర్తు చేశారు. 'ప్రత్యేక రాష్ట్రం కోసం ఉద్యమించి తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా రాష్ట్ర ప్రజల కరువుకు, దాహానికి శాశ్వత పరిష్కారం చూపించారు. కేసీఆర్ బలం, జీవనదృక్కోణాన్ని అర్థం చేసుకోవడానికి ప్రతిపక్ష నాయకులకు జీవితకాలం కూడా చాలదు'అని ఆయన ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ని కమిషన్ ముందు నుంచోబెడితే మీకు పైశాచిక ఆనందం వస్తుంది కానీ .ఆయన ఖ్యాతి ఇసుమంత కూడా తగ్గదు అని ఆయన అన్నారు. కెసిఆర్ ఎప్పటికీ తెలంగాణ కోసం ప్రాణాన్ని పణంగా పెట్టిన ధీరుడే మీరంతా సూర్యుడిని అరచేత్తో ఆపాలనుకునే మూరు?లే! అంటూ దుయ్యబట్టారు. బ్యాగులు మోసే మీకు భగీరథ ప్రయత్నాలు అర్థం కావడానికి ఎన్ని జన్మలైనా సరిపోవు అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. 'కేసీఆర్ జీవితం ఒక చరిత్రగా నిలిచిపోతుంది. గత ప్రభుత్వాలు 60 ఏళ్లలో చేయలేని అనేక కార్యక్రమాలను కేసీఆర్ విజయవంతంగా సాధించారు'అని ఆయన కొనియాడారు. కెసిఆర్ పై ఎలాంటి హాని జరిగినా భవిష్యత్తులో కూడా ప్రజాస్వామ్య మార్గాల్లో తమ ఉద్యమాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు బిఎల్ జగన్, లక్ష్మణ్ బిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పీఎం పోషణ్ లో నాణ్యమైన పోషణ నాణ్యమైన ఆహారంపై ఒక్కరోజు శిక్షణ

**వెలుతురు న్యూస్, అమ్రాబాద్ జూన్ 11:**



మండల పరిధిలోని (అమ్రాబాద్ మన్ననూర్ ,దోమలపెంట) కాంప్లెక్స్ పరిధిలో గల పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సి సి హెచ్ లకు పీఎం పోషణ్ లో భాగంగా నాణ్యమైన విద్యా నాణ్యమైన ఆహారం ( పోషకాహారం) అందివ్వడమే ముఖ్య ఉద్దేశంగా ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఎంఈఓ బాలకిషన్ తెలిపారు. పిల్లలకు నాణ్యమైన ఆహారం ఇవ్వాలి అందులోప్రోటీన్స్ కలిగిన పౌష్టికాహారాన్ని అందించడం ద్వారా పిల్లల శారీరక మానసిక ఎదుగుదలకు వారి దృఢత్వానికి ఉపయోగపడుతుందని తద్వారా పిల్లలకు ప్రతి పాఠశాలలో నాణ్యమైన పోషణ కోసం నాణ్యమైన ఆహారం అందించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎం హనుమంత్ రెడ్డి ,కృష్ణయ్య దోమలపెంట కాంప్లెక్స్ హెచ్ఎం,యన్ శంకర్ వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సి సి హెచు లు తదితరులు పాల్గొన్నారు.

# కాలేశ్వరంపై కాంగ్రెస్ కక్ష సాధింపు...

- తెలంగాణ ప్రజలు నేడు సుభిక్షంగా పంటలు పండిస్తున్నారు అంటే కాలేశ్వరం ప్రాజెక్టు పుణ్యం..
- నా తెలంగాణ కోటి రతనాల వీణ నినాదంతో కేసీఆర్ తెలంగాణను అన్నపూర్ణగా మార్చారు...
- కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు...



**కూకట్ పల్లి జూన్ 11 వెలుతురు:**
కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ లబ్ధికోసమే కాళేశ్వరం ప్రాజెక్టుపై తప్పుడు ఆరోపణలు చేస్తుందని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆరోపించారు. కాలేశ్వరం ప్రాజెక్టు పై కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అసత్య ఆరోపణలకు సమాధానం ఇచ్చేందుకు బుధవారం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ బి ఆర్ కె భవన్ వద్ద విచారణకు హాజరయ్యారు. ఈ సందర్భంగా కెసిఆర్ కు సంఘీభావం తెలిపేందుకు కూకట్ పల్లి నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ నియోజకవర్గ కార్పొరేటర్లు బి ఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళ నాయకులు, భారీ ఎత్తున తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణారావు మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు నేడు సుభిక్షంగా పంటలు పండిస్తున్నారు అంటే అది కాలేశ్వరం ప్రాజెక్టు పుణ్యమని ప్రజలకు ఉపయోగపడే పని చేయడం కేసీఆర్ చేసిన తప్పా అంటూ ప్రశ్నించారు. ఎట్టి పరిస్థితుల్లో తెలంగాణ ప్రజలు ఈ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని క్షమించరని పేర్కొన్నారు. నా తెలంగాణ కోటి రతనాల వీణ అన్న నినాదంతో కేసీఆర్ తెలంగాణను అన్నపూర్ణగా మార్చారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ఆరోపణలకు దీటుగా కెసిఆర్ సమాధానం ఇస్తారని ఇందులో ఎటువంటి సందేహం లేదని అన్నారు. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ పాలనతో ప్రజలు విసిగిత్తిపోయారని ..ప్రాణాలకు తెగించి కెసిఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి పదేళ్లలోనే అగ్రగామి రాష్ట్రంగా అన్ని విభాగాల్లోనూ జాతీయస్థాయిలో పురస్కారాలు తెచ్చే విధంగా కేసీఆర్ తీర్చిదిద్దితే నేడు కాంగ్రెస్ పార్టీ ఆ వైభవాన్ని అంతా అనగ దొక్కడమే కాకుండా ఇలా అసత్య ఆరోపణలు చేస్తూ కేసీఆర్ ను ఇబ్బంది పెడుతుందని దీనికి తెలంగాణ ప్రజలు రాబోయే రోజుల్లో గట్టి బుద్ధి చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ సతీష్ అరోరా, కార్పొరేటర్లు ముద్దం నరసింహ యాదవ్, ఆవుల రవీందర్ రెడ్డి, పండాల సతీష్ గౌడ్, జూపల్లి సత్యనారాయణ, పగుడాల శిరీష బాబురావు, సబియాగౌ సుద్దిన్, మహేశ్వరి శ్రీహరి, మందడి శ్రీనివాసరావు, మాజీ కార్పొరేటర్లు తూము శ్రావణ్ కుమార్, పగుడాల బాబురావు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నేడే ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాల ప్రారంభం

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 11**
రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగ అభివృద్ధి దిశగా అనేక కార్యక్రమాలు చేపడుతుందని, ఇందులో భాగంగా నేడు జిల్లాలోని లక్షెట్టిపేట మండల కేంద్రంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాలను ప్రారంభించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని లక్షెట్టిపేట మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాల ప్రారంభోత్సవ ఏర్పాట్లను మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్సాగర్రావు, ఆదిలాబాద్ టి.జి.ఇ.డబ్ల్యు.ఐ.డి.సి. కార్యనిర్వాహక అభియంత ఎ.అశోక్ కుమార్, జి.సి.సి. చైర్మన్ కొట్నాక తిరుపతి, జిల్లా అధికారులతో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యారంగ అభివృద్ధి దిశగా ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలలో భాగంగా జిల్లాలోని లక్షెట్టిపేట మండల కేంద్రంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. 10 కోట్ల 20 లక్షల రూపాయల డి.ఎం.ఎఫ్.టి., సి.ఎస్.ఆర్.,



ఎస్.డి.ఎఫ్. నిధులతో భవన నిర్మాణం చేపట్టడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలలో విద్యార్థులకు సకాల సదుపాయాల నడుమ అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు / అధ్యాపకులచే గుణాత్మక విద్యను అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాల భవన ప్రారంభోత్సవం సందర్భంగా సంబంధిత అధికారులకు కేటాయించిన విధులు సమర్థవంతంగా నిర్వహించాలని, ప్రారంభోత్సవ కార్యక్రమం విజయవంతంగా జరిగేలా అన్ని చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి అంజయ్య, జిల్లా విద్యాధికారి యాదయ్య, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, లక్షెట్టిపేట, హాజీపూర్ మండలాల తహశిల్దార్లు దిలీప్కుమార్, శ్రీనివాస్ దేశ్పాండే, లక్షెట్టిపేట మున్సిపల్ కమీషనర్ మారుతి ప్రసాద్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల సంక్షేమం కోసం అమ్మ మాట అంగన్వాడీ బాట

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 11**
పిల్లల సంక్షేమం కోసం ప్రభుత్వం "అమ్మ మాట అంగన్వాడీ బాట" కార్యక్రమాన్ని ప్రారంభించిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని భీమారం మండలం బూరుగుపల్లి గ్రామంలో గల అంగన్వాడీ కేంద్రంలో జిల్లా మహిళ–శిశు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమశాఖ అధికారి రౌఫ్ ఖాన్, మండల ప్రత్యేక అధికారి కల్పన, తహశిల్దార్ సదానందంతో కలిసి ఎగ్ బిర్యానీ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం పిల్లల సంక్షేమం దృష్ట్యా అంగన్వాడీ కేంద్రాలలో వారానికి 2 సార్లు ఎగ్ బిర్యానీ అందించేందుకు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికలు తమ సమీపంలో అంగన్వాడీ కేంద్రం సేవలను వినియోగించుకోవాలని తెలిపారు. ప్రభుత్వం నిర్ణయించిన మెనూ ప్రకారం పిల్లలకు సకాలంలో పౌష్టికాహారం అందించాలని, పిల్లల వయస్సులకు అనుగుణంగా అవసరమైన టీకాలు అందించాలని తెలిపారు. ప్రతి రోజు పిల్లలకు వ్యాయామం అలవాటు చేయాలని, గర్భిణులు, బాలింతలు తీసుకోవలసిన జాగ్రత్తలపై వివరించాలని తెలిపారు. పిల్లలలో శారీరక, మానసిక ఎదుగుదలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ లోపం ఉన్న పిల్లలను గుర్తించి పౌష్టికాహారం, అవసరమైన మందులు అందించి వారిని సాధారణ స్థితికి తీసుకువచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పిల్లలకు బాల్యం నుండి ఆంగ్లము, తెలుగు, హిందీ బాషలు తెలుసుకునేలా అంగన్వాడీ టీచర్లు ఆటలు, పాటలు, కథలను బోధించాలని తెలిపారు. అనంతరం అంగన్వాడీ కేంద్రంలో నూతనంగా చేరిన పిల్లలతో అక్షరాభ్యాసం చేయించి, పిల్లలతో కలిసి భోజనం చేశారు. మండల కేంద్రంలో నిర్మితమవుతున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులను పరిశీలించి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. స్థానిక ప్రజలకు మెరుగైన, వేగవంతమైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేస్తుందని తెలిపారు. అనంతరం కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయం, వసతిగృహాలను సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ నెల 12వ తేదీ నుండి విద్యా సంవత్సరం పున:ప్రారంభం అవుతున్న దృష్ట్యా పూర్తి స్థాయి ఏర్పాట్లతో పాఠశాలలను సిద్ధం చేయాలని, విద్యార్థినుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు. తరగతి గదులు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, శుద్ధమైన త్రాగునీటిని అందించేందుకు తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. పాఠశాల ప్రారంభం రోజునే విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పాఠ్య పుస్తకాలు, ఏకరూప దుస్తులు పంపిణీ చేయాలని, ఈ విద్యా సంవత్సరం విద్యార్థుల హాజరు శాతంతో పాటు ఉత్తీర్ణత శాతాన్ని పెంపొందించేలా సమిష్టిగా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి మధుసూదన్, మండల విద్యాధికారి గోపాల్రావు, సి.డి.పి.ఓ. మనోరమ, ఎ.సి.డి.పి.ఓ. శ్రావణి, సూపర్వైజర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి అమ్రాబాద్ మండల కార్యవర్గ సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మంగ్యా నాయక్




**వెలుతురు న్యూస్, అమ్రాబాద్ జూన్ 11:**
మండల కేంద్రంలో ఎం.కె ఫంక్షన్ హాల్ లో మండల కార్యవర్గ సమావేశం మండల అధ్యక్షులు బొడ్డుపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ప్రధాని నరేంద్ర మోదీ 11 ఏండ్ల పాలన సందర్భంగా బిజెపి అచ్చంపేట రూరల్ మండలం కార్యశాల జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మంగ్య నాయక్ హాజరై మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ద్వారామోదీ 11 ఏండ్ల పాలన విజయాలను ఆయన వివరించారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 2014 నుంచి 2025 వరకు దేశానికి ప్రధానిగా ఎన్నో సేవలు అందిస్తున్నారనీ ఈ కాలంలో పేదల సంక్షేమం కోసం దేశాభివృద్ధికి అనేక పథకాలు అమలు చేయడం జరుగుతుందని నిరుపేద కుటుంబాలకు ప్రతి కుటుంబంలోని వ్యక్తికి 5 కేజీల ఉచిత బియ్యాన్ని కారోనా వచ్చినప్పటినుండి ఫ్రీగా అందిస్తున్నటువంటి ఘనత ఏకైక ప్రధాని నరేంద్ర మోడీ అని ఆయన కొనియాడారు. నిరుపేద కుటుంబాలకు వంట గ్యాస్ కనెక్షన్ మహిళల ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ కోసం ఎంతో ప్రయోజనకర0 అని .కోట్లాది మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్ ఇచ్చినటువంటి ఘనత నరేంద్ర మోడీ కి దక్కిందని దేశ ప్రజల కోసం స్వచ్ఛభారత్ అభియాన్ ముద్ర బ్యాంక్ స్కిల్ ఇండియా మిషన్ పీఎం విశ్వకర్మ యోజన ,నోట్ల రద్దు ఆర్టికల్ 370 రద్దు ట్రిపుల్ తలాక్ వంటి స్కీములను దేశ ప్రజలకు అందించడం జరిగింది. ప్రధాని నరేంద్ర మోడీ 11 సంవత్సరాల్లో చేసినటువంటి అభివృద్ధి గురించి ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలకు చెప్పి చైతన్యపరిచే విధంగా కార్యాచరణ ప్రణాళికను తయారు చేయాలని వారు కోరినారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు నోముల చంద్ర గౌడ్ ,బీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు పగిడి పాల అనిల్ ప్రధాన కార్యదర్శిలు గోలి శివ కుందేల మహేష్ యాదవ్ ఏలిజాల చంద్రయ్య నోముల పరమేష్ గౌడ్ సతీష్ కుమార్ నక్క మల్లేష్ యాదవ్ రంగినేని సురేష్ డీజే రాజు క్రాంతి నాగరాజు శంకర్ అభిరామ్ అజయ్ మల్లేష్ భోగరాజు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంజనీరింగ్ కళాశాలలో బౌన్సర్ల వ్యవస్థను రద్దు చేయాలి

**హైదరాబాద్ వెలుతురు జూన్ 11:**




ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో విద్యా మండలి కార్యదర్శి శ్రీరా0 వెంకటేశ్ వైస్ చైర్మన్ ఇటిక్యాల పురుషోత్తం గార్లను కలిసి వినతి పత్రం సమర్పించిన బీసీ నేత లింగంగౌడ్ ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలలో బౌన్సర్ల వ్యవస్థ రద్దు చేయాలని ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో ఉన్నత విద్యా మండలి కార్యదర్శి శ్రీరామ్ వెంకటేష్ వైస్ చైర్మన్ ఇటిక్యాల పురుషోత్తం గారిని కలిసి వినతిపత్రం సమర్పించినట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలలు లక్షలకు లక్షల రూపాయలు వసూలు చేస్తూ కనీస మౌలిక వసతులు కల్పించడంలో విలమయ్యారని అంతేగాక బి కేటగిరి నోటిఫికేషన్ రాకముందే మేనేజ్మెంట్ సీట్లను 15 లక్షల నుంచి 20 లక్షలు అమ్ముకుంటున్నారన్నారు ఎలా తీసుకుంటారని ప్రశ్నించేందుకు వెళ్లే విద్యార్థి మరియు కుల ప్రజా సంఘాలను అడ్డుకోవడమే కాకుండా వారు భౌతికదారులకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు అంతేకాకుండా అక్రమ కేసులు పెట్టి భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు.

# ఎడ్ల బండి ఎక్కి, అరక దున్నిన ఎమ్మెల్యే పాయల్ శంకర్

**ఆదిలాబాద్ మండలంలోని యాపల్ గూడా గ్రామంలో ప్రారంభించిన పొలంబాట పనులను పరిశీలించిన ఎమ్మెల్యే**









**ఆదిలాబాద్ వెలుతురు జూన్ 11:**
ఎడ్ల బండి ఎక్కి అరక దున్నిన ఎమ్మెల్యే పాయల్ శంకర్ ఆదిలాబాద్ మండలంలోని యాపల్ గూడా గ్రామంలో ప్రారంభించిన పొలంబాట పనులను పరిశీలించడం జరిగింది రోడ్లు సరిగ్గా లేని కారణంగా వర్షాకాలం పూర్తిగా బుర్దల్లో తమ తమ చేల్లల్లోకి పోవాలంటే నెత్తిపై ఎరువులు పెట్టుకొని పోతే గాని చేన్లోకి వెళ్లి వ్యవసాయం చేసే పరిస్థితి లేదు అన్ని అదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకరన్నారు. పొలం బాట కార్యక్రమంలో భాగంగా యాపల్ గూడా గ్రామంలో బుధవారం ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ గారు పాల్గొన్నారు. ముందుగా ఎడ్ల బండి ఎక్కి... అనంతరం అరకదున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... గత శాసనసభ సమావేశాల్లో రైతులు పడుతున్నటువంటి కష్టాన్ని, ఇబ్బందులను ప్రభుత్వం ఆలోచించాలని సీఎం రేవంత్ రెడ్డిని విన్నవించడం జరిగిందన్నారు. రైతులు పండించిన పంటను నేరుగా తన చేను నుంచి మార్కెట్ కు తరలించే పరిస్థితి రావాలన్నారు. ఆ చేను వరకు రోడ్డు సౌకర్యం ఉంటేనే సాధ్యం కాదన్నారు. మార్కెట్లోని నాలుగు బస్తాలు వేసుకొని ఆ బస్తాలు నేరుగా రైతు పొలం దగ్గరికి వెళ్ళేటట్టు రోడ్డు సౌకర్యం ఉండాలన్నారు. వర్షాకాలంలో ఒక్కొక్కసారి బురదలో ఎడ్ల బండి దిగి ఉండి ఉంటే వెళ్లే పరిస్థితి అన్నారు. ఆ రకమైన బాధ నుంచి విముక్తి కలగాలని పొలం బాటని కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందన్నారు. ఆదిలాబాద్ రైతుల తరఫున, రాష్ట్ర రైతుల తరఫున దేశ ప్రధాని నరేంద్ర మోడీ గారిని తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డికి . మంత్రి సీతక్క గారికి కలెక్టర్ గారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. ఆదిలాబాద్ నియోజకవర్గానికి ఉపయోగపడే విధంగా ప్రస్తావించినందుకే రాష్ట్ర వ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని అమలు చేసినందుకు శాసన సభ్యునిగా సంతోషపడుతున్నానన్నారు. కూలీలు చేల్లో పనికిరావాలనా నాలుగైదు కిలోమీటర్ నడుచుకుంటూ పోవాల్సిన పరిస్థితి ఉందన్నారు. ఆటోలు చేనులకు వస్తేనే గాని కూలీలు పనికి వచ్చే పరిస్థితి లేదన్నారు. నిధులు లేక ప్రభుత్వం ఇబ్బందులలో ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం సహకారం ఇవ్వండి, రాష్ట్ర ప్రభుత్వం కూడా సహాయం చేస్తుందని సీఎం రేవంత్ రెడ్డి ప్రస్తావించారన్నారు. మనందరికీ అన్నం పెట్టే రైతన్న బాధను మనమందరం సానుకూల దృక్పథంతో అర్థం చేసుకోవాలన్నారు. గ్రామాలకు రోడ్లు ఎంత అవసరమో. అంతే పంట పొలాలకు వెళ్లేందుకు రోడ్డు సౌకర్యం అవసరమన్నారు.. ఈ కార్యక్రమంలో అధికారులు మండల నాయకులు సంతోష్ లింగు పటేల్ బొచ్చన్న ఉమేష్ నరేష్ నరేష్ . అశోక్ రెడ్డి.

# మీ హయాంలో గురుకులాలు మరింత ఉన్నతమైన స్థానాలకు పోవాలి

- **తెలంగాణ రాష్ట్ర బీసీ గురుకుల విద్యాసంస్థల సెక్రటరీ సైదులు గారిని కలిసిన ఓబీసీ రాష్ట్ర కార్యదర్శి జక్కలి రాజు యాదవ్**
- **బీజేపీ ఓబీసీ మోర్చా అధ్యక్షులు గందమళ్ళ ఆనంద్ గౌడ్ గారి ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది..**



**హైదరాబాద్ వెలుతురు జూన్ 11:**
మరికొన్ని రోజుల్లో విద్యా సంవత్సరం ప్రారంభం అవుతున్న సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో ఉన్న గురుకుల విద్యా సంస్థల సమస్యల గురించి. మేము బిజెపి ఓబీసీ మోర్చా తెలంగాణ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలోని బీసీ గురుకుల పాఠశాలల్లో నెలకొన్న సమస్యల మీద మీ దృష్టికి తీసుకువచ్చే విషయాలు ఏమనగా గత విద్యా సంవత్సరంలో రాష్ట్రంలోని బీసీ గురుకుల పాఠశాలలో సమస్యల గురించి మిమ్మల్ని మేము కలిసి వినతి పత్రం ఇచ్చాము పోయిన ఏడాది గతంతో పోలిస్తే బీసీ గురుకులాలలో సమస్యలు కాస్త తగ్గుముఖం పట్టినాయి అయితే మరికొన్ని రోజుల్లో విద్యా సంవత్సరం ప్రారంభం అవుతున్న సందర్భంగా ఈ విద్యా సంవత్సరంలో కూడా సమస్యలు రాకుండా నివారణ చర్యలు తీసుకోవాలని మీ హయాంలో గురుకులాలు మరింత ఉన్నతమైన స్థానాలకు పోవాలని కోరుకుంటూ ఈ దిగువ సమస్యలను మీ దృష్టికి తీసుకురాదలిచాము బీసీ గురుకులాలలో విద్యా సంవత్సరం ప్రారంభం అవుతున్న సందర్భంగా తక్షణమే పరిశుభ్రమైన వాతావరణం ఉండేలా ఏర్పాట్లు చేయాలి. వందలాది మంది విద్యార్థులకు ఒకటి రెండు మూడు బాత్రూములు ఉన్నట్లు గతంలో మా దృష్టికి వచ్చాయి. కావున సరిపడా టాయిలెట్స్ ఏర్పాటు చేయాలిగురుకులాలు 90% అద్దె భవనాల్లో ఉండడం కారణంగా గతంలో అద్దె చెల్లించని ప్రభుత్వాలు భవన యజమానులు తాళాలు వేసుకున్నారు కావున తక్షణమే అద్దెలు చెల్లించి విద్యార్థులకు అసౌకర్యం లేకుండా చేయాలి. ఇంటర్మీడియట్ విద్యా సంవత్సరం ఇప్పటికే జూన్ 2 తారీఖున ప్రారంభం అయిన సందర్భంగా వారికి పాఠ్యపుస్తకాలు అందలేదని మా దృష్టికి వచ్చింది తక్షణమే వారందరికీ పాఠ్యపుస్తకాలు అందించాలి. ఈ విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టేందుకు చర్యలు తీసుకుంటూనే మంచినీరు సదుపాయం కల్పించేందుకు వాటర్ ప్యూరిఫైయర్లు తగిన రీతిలో ఏర్పాటు చేయాలి. గురుకులాలలో ఉన్న ఖాళీలను టీచింగ్ నాన్ టీచింగ్ వెంటనే భర్తీ చేయాలి. గురుకులాలలో పనిచేస్తున్న టీచింగ్ నాన్ టీచింగ్ స్టాఫ్ బదిలీల కోసం పెట్టుకున్న దరఖాస్తులను పరిష్కరించి వారి వారి సొంత జిల్లాలకు పంపించేలా ఏర్పాటు చేయాలి. గురుకులాలలో ఇంటర్మీడియట్ డిగ్రీ కళాశాలలో చదివే విద్యార్థులకు ఇండియన్ సివిల్ సర్వీసెస్ మరియు తెలంగాణ రాష్ట్ర పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యేలా శిక్షణ ఇచ్చేలా ఏర్పాటు చేయాలి. కొన్ని గురుకులాలలో విద్యా సంవత్సరం ప్రారంభం అవుతున్న సందర్భంగా అనేక రిపేర్లు చేపించని కారణంగా శిథిలావస్థలో ఉన్నాయి కావున వెంటనే బాత్రూంలకు డోర్స్, హాస్టల్లో బెడ్స్ లాంటివి తక్షణం ఏర్పాటు చేయాలి. గురుకులాలకు శాశ్వత భవనాలు ఏర్పాటు చేస్తామని ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించింది కావున ఆ వైపుగా అడుగులు వేసేందుకు ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకురావాలి. ఇప్పటికే గురుకులాలలో పనిచేస్తున్న గెస్ట్ ఫ్యాకల్టీ కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను ఈ విద్యా సంవత్సరంలో కూడా కొనసాగేలా చర్యలు తీసుకోవాలి.ప్రతి గురుకుల పాఠశాలలో కాంట్రాక్టు పద్ధతిలో సేవలందిస్తున్న సిబ్బందికి సమయానికి జీతాలు బిల్లులు చెల్లించేలా చర్యలు తీసుకోవాలి. గురుకులాలలో ఉండే విద్యార్థులకు ముఖ్యంగా ఆరోగ్య రక్షణ విషయంలో అవసరమైన మందులు ఏర్పాటు హాస్పిటల్ సౌకర్యం డాక్టర్లు, నర్సులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలి. లి గత విద్యా సంవత్సరంలో కొన్ని గురుకుల పాఠశాలలో మత సంబంధిత బోధనలు జరిగినవన్నీ మా దృష్టికి వచ్చింది కావున భవిష్యత్తులో అలాంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలి. బీసీ గురుకుల లో ఐదో తరగతిలో మిగిలిన అడ్మిషన్లను ఎస్సీ ఎస్టీలకు ఇస్తూ బీసీల అవకాశాలకు గండి కొడుతున్నట్లు మా దృష్టికి వచ్చింది కావున బిసి గురుకులాలలో సీట్లను బీసీలకే ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలి. ఇంటర్మీడియట్ కాలేజీలలో ఆన్లైన్ అప్లికేషన్ పెట్టుకున్న వాళ్లకే అడ్మిషన్లు ఇస్తున్నారని తెలిసింది కావున ఆన్లైన్ పోర్టల్ ఇప్పటికే మూసివేశారు ఎవరైనా నిరుపేద కుటుంబం నుంచి వచ్చిన వారు ఆర్థిక సమస్యలు ఉన్నవారికి మానవతా దృక్పథంతో మిగిలిన అడ్మిషన్లను ఇవ్వాల్సిందిగా మనవి. గురుకులాలలో పనిచేస్తున్న టీచర్లు ప్రిన్సిపల్ లెక్చరర్ల ట్రాన్స్ఫర్లను వెంటనే పరిశీలన చేసి తగు చర్యలు తీసుకోవాలి. 4 గురుకులాల్లో పని చేస్తున్న సిబ్బంది యొక్క ప్రమోషన్లను ఎన్నో ఏళ్ల నుంచి పెండింగ్లో ఉన్నట్టు మా దృష్టికి వచ్చింది కావున వాటిని పరిష్కరించాలని కోరుతున్నాం. గురుకులాలలో ఏ జీవో అకాడమిక్ గైడెన్స్ ఆఫీసర్లను నియమించాలి.బీసీ గురుకులాలలో ఖాళీగా ఉన్న ఆర్ సి ఓ పోస్టులను వెంటనే నింపి బాధ్యతలు అప్పగించాలి. గురుకులాలలో ఖాళీగా ఉన్న స్వీపింగ్, శానిటేషన్ పోస్టులను నింపి పరిశుభ్రమైన వాతావరణం కోసం సిబ్బందిని నియమించాలి. 6,7, 8 తరగతులలో మిగిలిన బ్యాక్ లాగ్ ఉన్న ఖాళీలను నిరుపేద ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న కుటుంబాలకు వారి పిల్లలకు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలి. గత ఏడాది కొత్త ప్రభుత్వం వచ్చిన తర్వాత బీసీ గురుకులాలలో విద్యార్థులకు కేవలం అకాడమిక్ పాఠాలు మాత్రమే కాకుండా ఇతర ట్రెకింగ్ సేలింగ్ లాంటి వాటిల్లో శిక్షణ ఇచ్చి ఎవరెస్టు ఎక్కడం కోసం పిల్లల్ని పంపించడం గొప్ప విషయం ఇలాగే వచ్చే ఏడాది కూడా మరింతమందికి శిక్షణ కల్పించాలని కోరుతున్నాం. గురుకులాలలో అవినీతి అక్రమాలకు తావు లేకుండా అవినీతికి పాల్పడిన అధికారులను తక్షణమే సస్పెండ్ చేస్తూ వారికి తగిన శిక్షలు పడేలా చర్యలు తీసుకుంటున్నారు. తద్వారా అకాడమిక్ వ్యవస్థ బలోపేతం అవుతుంది వచ్చే విద్యా సంవత్సరంలో కూడా క్రమశిక్షణ అవినీతి అక్రమాల విషయంలో నిక్కచ్చిగా వ్యవహరించాలని కోరుతున్నాం. గురుకులాలలో చదువుతున్న విద్యార్థులు దేశస్థాయిలో జరిగే పోటీ పరీక్షలు అయినా ఐఐటి, నీట్ అడ్మిషన్లు పొందేందుకు తగిన రీతిలో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని కోరుకుంటున్నాము. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు సంజయ్ గానాతే కార్య దర్శిలు జక్కలి రాజు యాదవ్ ప్యారసాని వెంకటేష్ అధికార ప్రతినిధిలు శంకరొళ్ల రవి కుమార్ రాజు నేత (ఓయూ) శరథసింగ్ ఠాగూర్ మల్లేష్ గారు సందీప్ యాదవ్ పాల్గొన్నారు..

# విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ డా. నారాయణ



**వెలుతురు నారాయణఖేడ్ జూన్ 11 :**
నారాయణఖేడ్ నియోజకవర్గ లో విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిసలుగా మారకుండా జాగ్రత్త వహించాలని నారాయణఖేడ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నారాయణ సూచించారు. మంగళవారం జుకల్ శివారులో గల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 'డ్రగ్స్ నిరోధక అవగాహన సదస్సు' నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ చిన్న వయస్సులోనే మత్తు పదార్థాలకు అలవాటు పడితే వారి జీవితాలు అంధకారంలోకి వెళ్లిపోతాయి. బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోకుండా, మంచి చదువుల ద్వారా తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, స్వగ్రామానికి గర్వకారణంగా నిలవాలి" అని పేర్కొన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో యాంటీ డ్రగ్స్ కన్వీనర్లు పోశెట్టి, రాములు, హరి, హవప్ప తదితరులు, కళాశాల విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఏఈ ఉద్యోగం సాధించిన విద్యార్థిని సన్మానించిన గుండారం ఉపాధ్యాయులు

- **విద్యార్థులు ఎదిగితే ఉపాధ్యాయులకు ఆనందం**
- **తెలంగాణ సిపిఎస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హన్మండ్ల భాస్కర్**

**బెజ్జంకి వెలుతురు జూన్ 11:**
తిమ్మాపూర్ తాము విద్యాబుద్ధులు నేర్పిన విద్యార్థి బోడపట్ల రజిత ఏఈ ఉద్యోగం సాధించి ఎల్ఎండి లోని సూపరిండెంట్ ఆఫీసులో ఏఈగా విధులు నిర్వహించడం తమకు ఆనందంగా ఉందని తెలంగాణ సిపిఎస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హన్మండ్ల భాస్కర్ అన్నారు. బుధవారం ఎల్ఎండిలోని సూపరిండెంట్ ఆఫీసులో తోటి ఉపాధ్యాయులు పొన్నం వనిత పాము చంద్రశేఖర్ తో కలిసి భాస్కర్ రజితను శాలువాతో ఘనంగా సన్మానించారు. స్వీట్లు పంపిణీ చేశారు.అనంతరం హన్మండ్ల భాస్కర్ మాట్లాడుతూ సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలం మారుమూల ప్రాంతమైన నిరుపేద కుటుంబంలో పుట్టి గుండారం ఉన్నత పాఠశాలలో చదివి ఏఈ ఉద్యోగం సాధించి మిగతా విద్యార్థులకు రజిత ఆదర్శంగా నిలిచిందని అన్నారు. అదృష్టంతో ఉద్యోగం రాదని కష్టపడితేనే ఉద్యోగాలు సాధిస్తామని అన్నారు. ఇరిగేషన్ డిపార్ట్మెంట్లో ఏఈ ఉద్యోగం సాధించి జన్మనిచ్చిన తల్లిదండ్రులు బోడపట్ల మల్లవ్వ మొండయ్య విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు జన్మనిచ్చిన గ్రామానికి పేరు తీసుకువచ్చిందని కొనియాడారు. గుండారం ప్రభుత్వ పాఠశాలలో చదివి వివిధ శాఖలలో ఉద్యోగం సాధించిన 11మంది విద్యార్థులను గతంలో సన్మానించామని అన్నారు. విధి నిర్వహణలో మంచి పేరు తీసుకురావాలని రజతకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పొన్నం వనిత పాము చంద్రశేఖర్ డిఈ జ్యోతిశ్రీ ఏఈఈ సత్య శ్రీ తదితరులు పాల్గొన్నారు.



# బగ్గీ ఖానా లో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం ప్రారంభం.





**హైదరాబాద్ వెలుతురు జూన్ 11:**
బుధవారం రోజున అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా హిమాయత్ నగర్ డివిజన్లోని బగీ ఖానాలో అంగన్వాడీ పిల్లలకు వారంలో ఒకసారి గుడ్డు అన్నం ఇవ్వాలనే ఆలోచనతో చేపట్టిన కార్యక్రమాన్ని చేశారు. ఈ కార్యక్రమంలో హిమాయత్ నగర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు జి. రామన్ గౌడ్ పాల్గొని పిల్లలకు చదువు మళ్లీ పౌష్టికాహారాన్ని ఇవ్వాలని తల్లితండ్రులకు మరియు పిల్లలకు కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ మంజుల, సిస్టర్ కృష్ణవేణి, ఆశా, ప్రవీణ్, అరుణ మరియు బస్తీ వాసులు పూర్ణచందర్, జోసఫ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేను సన్మానించిన మాజీ ఎంపీటీసీలు దాసరి శ్రీనివాసులు, మంతటి రవి



**వెలుతురు న్యూస్ , అమ్రాబాద్ జూన్ 11:**
అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ను రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పెద్దలు టిపిసిసి ఉపాధ్యక్ష పదవి ఇచ్చిన సందర్భంగా నాగర్ కర్నూలు జిల్లా అమ్రాబాద్ మండలం మన్ననూరు గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీలు, దాసరి శ్రీనివాసులు, మంతటి రవి,అచ్చంపేట లోని ఎమ్మెల్యే నివాసంలో కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ పై ఉన్న నమ్మకంతో పార్టీ పెద్దలు ఉపాధ్యక్ష పదవి ఇచ్చినందుకు వారు హర్షం వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా నియోజకవర్గంలో భారీ మెజార్టీతో గెలుపొందిన ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణకు గౌరవ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అచ్చంపేట నియోజకవర్గ ప్రజలపై పెద్ద మనసు చేసుకొని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణకు మంత్రి పదవి కూడా ఇస్తారని, వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

# నామాపురం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రారంభం.



**గట్టుప్పల్ వెలుతురు జూన్ 11:**
నల్గొండ జిల్లా గట్టుప్పల్ మండలం నామాపురం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కొరకు ముగ్గుపోసి నడ్డి నరసింహ , భీమనపల్లి పార్వతమ్మ ల ప్రారంభించారు. లబ్ధిదారులు పాటించవలసిన వలసిన నిబంధనలు 400 నుండి 600 పీట్ల మధ్యలో గృహ నిర్మాణం చేయాలనీ గట్టుప్పల మండల హౌసింగ్ బోర్డు కార్పొరేషన్ తెలంగాణ వరుణ్ ఏఈ అదేవిధంగా నామాపురం గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీమతి గీత గారలు తెలియజేసిన వివరాల ప్రకారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ప్రభుత్వం సూచించిన మెజర్మెంట్ ప్రకారం ఇండ్ల నిర్మాణం చేసుకోవాలని గృహ నిర్మాణం కొరకు సంబంధించిన పూర్తి వివరాలను ఏఈ వరుణ్ ఇంద్రమ్మ ఇళ్ల లబ్ధిదారులకు అవగాహన కల్పించినారు. ఎవరైతే ఇండ్ల నిర్మాణం చేసుకుంటారు ఒకటికి రెండుసార్లు ఆలోచించి మీకు సంబంధించిన ఏ స్థలంలో నిర్మాణం చేయాలనుకుంటారో అదే ప్లేస్ నుంచి జియో టాగ్ ఫోటో తీసుకొని నిర్మాణం అయ్యేంతవరకు దానిని ఫాలో కావాలని సూచించారు. బేస్ మెంట్ వరకు ఒక లక్ష , గోడల నిర్మాణం కొరకు ఒక లక్ష, స్లాబ్ వేసిన రోజు రెండు లక్షలు , ఇంటి నిర్మాణం పూర్తి అయిన తర్వాత లక్ష రూపాయలు చెల్లిస్తారని అన్నారు .నిబంధనలకు మించి ఏయొక్క నిర్మాణం జరిగినా బిల్లు రాదని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో మొదటగా భీమనపల్లి పార్వతమ్మ భర్త యాదయ్య మరియు నడ్డి నాగలక్ష్మి భర్త నరసింహ గారల ఇండ్ల ముగ్గులు పోసినారు. ఈ కార్యక్రమంలో మునుగోడు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నామాపురం మాజీ సర్పంచ్ కంచుకట్ల సంపత్, కంచుకట్ల సుభాష్, భీమనపల్లి రాములు, తోటకూర వీరయ్య, భీమునిపల్లి వెంకటేష్, భీమనపల్లి రామచంద్రి, దేవనపల్లి వెంకటేశ్వర్లు నటి నరసింహ కంచుకట్ల యాదయ్య పటేల్ కంచుకట్ల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఏరువాక పౌర్ణమి వేడుకలు

**వెలుతురు నారాయణఖేడ్ జూన్ 11 :**



నారాయణఖేడ్ నియోజకవర్గంలోని రైతులు సాంప్రదాయ పద్ధతుల్లో ఏరువాక పౌర్ణమిని ఉత్సాహంగా నిర్వహించారు. మండలంలోని జగన్నాథ్ పూర్ గ్రామంలో మంగళవారం ఉదయం నుంచే పండుగ వేడుకలు ప్రారంభమయ్యాయి. రైతులు ముందుగా ఎడ్లకు స్నానం చేయించి, రంగురంగుల పూలతో అలంకరించి పొలాల్లో పూజలు నిర్వహించారు. అనంతరం వర్షాలు కురవాలని, పంటలు బాగా పండాలని ఆశిస్తూ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం వేళ డప్పు వాయిద్యాలతో ఎడ్లబండ్లతో ఊరేగింపులు నిర్వహించడంతో గ్రామం ఆనందోత్సాహాలతో మార్మోగింది. పట్టభద్రుల నడకలు, చిన్నపిల్లల సందడి, పెద్దల ప్రార్థనలుఅన్నీ కలసి పండుగకు ప్రత్యేక శోభ కలిగించాయి. ఈ సంప్రదాయోత్సవం స్థానిక ప్రజలను ఎంతగానో ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో జగన్, మోహన్, ధనరాజ్, సురేష్, జగనత్పూర్ గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## కాళేశ్వరం నిర్మాణమే బ్లండర్

- దాంతో వరి దిగుబడులు పెరగడం అబద్ధం
- కాళేశ్వరం గొప్పలు చెప్పిన కెసిఆర్ అందుకు బాధ్యులు
- చేవెళ్ల ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డి విమర్శలు



**హైదరాబాద్,జూన్11( వెలుతురు):**
కాళేశ్వరం పేరుతో కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని బీజేపీ ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. కాళేశ్వరం మంచి అయినా, చెడు అయిన బాధ్యుడు కేసీఆర్ అని పేర్కొన్నారు. ఒకప్పుడు మాజీ సీఎం కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టుపై గొప్పలు చెప్పుకుని.. ఇప్పుడు తప్పించుకుంటున్నారని విశ్వేశ్వర్ రెడ్డి విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో తెలంగాణలో వరి దాన్యం దిగుబడి పెరగలేదని, ప్రపంచంలో అతి పెద్ద ఇంజనీరింగ్ బ్లండర్ కాళేశ్వరం అని, కాళేశ్వరంలో అవినీతి జరిగినా ప్రాజెక్ట్ కూడా మిగలలేదని ఎద్దేవా చేశారు. తాను బీఆర్ఎస్ పార్టీని వీడేందుకు కాళేశ్వరం కూడా ఓ కారణం అని కొండ విశ్వేశ్వర్ రెడ్డి చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో తెలంగాణలో వరి దాన్యం దిగుబడి పెరగలేదు. కాళేశ్వరం పేరుతో కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ డిజైన్ అన్ని విధాలుగా తప్పు. మేడిగడ్డను బ్యారేజ్‌గా కాకుండా.. డ్యాంగా వాడుకోవడం వల్లనే దెబ్బతింది. అప్పుడు కాళేశ్వరంపై గొప్పలు చెప్పుకుని.. ఇప్పుడు కేసీఆర్ తప్పించుకుంటున్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ స్వయం ప్రత్యక్షం అయిందా?. గవర్నర్ కేసీఆర్ గారిని కాళేశ్వర్ రావు అని పిలిచారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా ప్రతి రైతు ప్రతి ఏడాది 91 వేలు రూపాయలు లబ్ధి పొందుతున్నారు. బీజేపీ ఎంపీలు వేస్ట్ అని ఆరోపిస్తున్నారు. తెలంగాణను ఆదుకుంటుంది కేంద్రం. నవోదయ స్కూల్స్, టూరిజం నిధులు, పీఎం శ్రీ, పీఎం కుసుమ్ పథకం కింద మిగతా రాష్ట్రాలతో పోల్చుకుంటే.. తెలంగాణకు ఎక్కువ నిధులు వచ్చాయని బీజేపీ ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి చెప్పారు. కేబినెట్ అంటే కేసీఆర్.. కేసీఆర్ అంటే కేబినెట్. కమిషన్ అడిగిన దానికి ఈటల రాజేందర్ సమాధానం చెప్పారు. కేసీఆర్ గురించి అడిగి ఉంటే ఈటల చెప్పే వారని అన్నారు. కేసీఆర్ ఆహ్వానం మేరకు కొండ విశ్వేశ్వర్ రెడ్డి 2013లో రాజకీయాల్లోకి వచ్చారు . 2014 సార్వత్రిక ఎన్నికల్లో చేవెళ్ల లోక్‌సభ నియోజకవర్గం నుండి గెలిచారు. 2018లో భారత రాష్ట్ర సమితికి రాజీనామా చేసి.. కాంగ్రెస్‌లో చేరారు. 2019లో చేవెళ్ల నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ- చేసి ఓడిపోయారు. మార్చి 2021లో కాంగ్రెస్ పార్టీకి కూడా రాజీనామా చేసి భారతీయ జనతా పార్టీలో చేరారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో చేవెళ్ల నుండి బీజేపీ అభ్యర్థిగా పోటీ చేసి గెలిచారు.

## అక్రమ మైనింగ్ కేసులో గాలికి ఊరట

- నాంపల్లికోర్టు తీర్పును సస్పెండ్ చేసిన హైకోర్టు
- గాలి సహా నలుగురికి బెయిల్ మంజూరు



**హైదరాబాద్,జూన్11( వెలుతురు):**
ఓబుళాపురం అక్రమ మైనింగ్ కేసులో నలుగురు దోషులకు తెలంగాణ హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. గాలి జనార్దనరెడ్డితో పాటు,ఆయన పీఏ అలీఖాన్, బీవీ శ్రీనివాస్‌రెడ్డి, రాజగోపాల్‌కు బెయిల్ ఇచ్చింది. ఈ నలుగురికి నాంపల్లి సీబీఐ కోర్టు విధించిన ఏడేళ్ల జైలు శిక్షను సస్పెండ్ చేసింది. దేశం విడిచి వెళ్లరాదని, రూ.10 లక్షలు సొంత పూచీకత్తు సమర్పించాలని షరతు విధించింది. పదిహేనేళ్ల పాటు సుదీర్ఘంగా సాగిన ఓబుళాపురం అక్రమ మైనింగ్ కేసులో మే 6న నాంపల్లి సీబీఐ కోర్టు తీర్పు వెలువరించింది. ప్రధాన నిందితులైన బి.వి.శ్రీనివాసరెడ్డి, గాలి జనార్దనరెడ్డి, వి.డి.రాజగోపాల్, మెఫజ్ అలీఖాన్‌లకు ఒక్కొక్కరికి ఏడేళ్ల జైలు శిక్ష, రూ.20 వేల చొప్పున జరిమానా విధించింది. ప్రభుత్వ ఉద్యోగి అయిన రాజగోపాల్‌కు అదనంగా 4 ఏళ్ల జైలు శిక్ష, రూ.2 వేల జరిమానా విధించారు. ఈ తీర్పును వీరు మైకోర్టులో సవాల్ చేశారు. ఈ నేపథ్యంలో తెలంగాణ హైకోర్టు తాజా తీర్పుతో వీరికి ఊరట లభించింది. ఓఎంసీ కేసులో నిందితురాలైన ఐఏఎస్ అధికారిణి శ్రీలక్ష్మి పిటిషన్‌పై విచారణను హైకోర్టు 19వ తేదీకి వాయిదా వేసింది. కౌంటర్ దాఖలు చేయాలని సీబీఐకి నోటీసులు జారీ చేసింది.

## తెలంగాణ టెట్ అర్హత పరీక్ష హాల్‌టిక్కెట్లు విడుదల

**హైదరాబాద్,జూన్11( వెలుతురు):**
తెలంగాణలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష టెట్ హాల్‌టికెట్లు విడుదలయ్యాయి. జూన్ 18 నుంచి 30వ తేదీ వరకు జరగనున్న ఈ పరీక్షల హాల్‌టికెట్లను పాఠశాల విద్యాశాఖ అధికారులు బుధవారం సాయంత్రం వెబ్‌సైట్‌లో అందుబాటు-లో ఉంచారు. అభ్యర్థులు జర్నల్ నంబర్, పుట్టిన తేదీని ఎంటర్ చేసి హాల్‌టికెట్లు- డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. నిర్ణీత తేదీల్లో ప్రతి రోజూ ఉదయం 9 గంటల నుంచి 11.30 గంటల వరకు సెషన్- 1; మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 4.30గంటల వరకు రెండో సెషన్ పరీక్షలు జరుగుతాయి. జూన్ 18, 19, 24 (మొదటి షిఫ్టు), 28, 29, 30 తేదీల్లో పేపర్ -2 పరీక్షలు జరగనుండగా.. జూన్ 20, 23, 24 (రెండో షిఫ్టు), 27 తేదీల్లో పేపర్ -1 పరీక్షలు నిర్వహిస్తారు. ఏప్రిల్ 15 నుంచి 30 తేదీ వరకు -టె-ట్‌కు దరఖాస్తులు ఆహ్వానించగా 1.83లక్షల దరఖాస్తులు వచ్చాయి. పేపర్ 1కు 63,261మంది, పేపర్-2కు 1,20,392మంది దరఖాస్తు చేసుకోగా.. రెండు పేపర్లకు దరఖాస్తు చేసినవారు 15వేల మంది వరకు ఉన్నట్లు- అధికారులు పేర్కొన్నారు.

# డబుల్ ఇంజన్ సర్కార్ తో ఏపీకి డబుల్ ధమాకా

వేయాలని కోరేందుకే ఇక్కడికి వచ్చిన. UPA పాలనంటే గుర్తుకొచ్చేవి అవినీతి స్కాంలు, అరాచకాలు, కుటుంబ పాలన, ఉగ్రవాదం, మైనారిటీ సంతుష్టీకరణ రాజకీయాలే గుర్తుకొస్తయ్...కానీ మోదీ పాలనంటే గుర్తుకొచ్చేది అభివృద్ధి, అవినీతిరహిత పాలన, దేశభక్తి, నూతన ఆవిష్కరణలు, వినూత్న ఆలోచనలు... మోదీ పాలన స్వర్ణయుగం....2 ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థను 4 ట్రిలియన్లుగా తీసుకొచ్చారు. ఆర్థిక ప్రగతిలో 11నుండి 4వ స్థానానికి చేర్చారు.. మోదీ పాలన స్వర్ణయుగం...

ఏ పార్టీకైనా, ఏ నాయకుడికైనా 140 కోట్ల భారత దేశాన్ని వరుసగా 11 ఏళ్లు పాలించే అవకాశం రావడం అరుదైన విషయం. ఆ అవకాశం మోదీగారికి లభించింది. మరి 11 ఏళ్ల మోదీగారి పాలనలో ఏం సాధించారు? దేశాభివృద్ధి ఎట్లా జరిగింది? ప్రజలకు ఏ విధమైన మేలు జరిగిందనే అంశాలపై దేశవ్యాప్తంగా చర్చ జరుగుతోంది. మనం ఏం చేశామో తెలియాలంటే... గతంలో ఉన్న వాళ్లు చేసిన దానితో పోల్చి చూస్తాం. అట్లాగే మన కంటే బెటర్ గా ఉన్న దేశాలతో పోల్చి చూడటం కూడా సహజమే. మోదీ పాలనకు ముందు దేశం ఎట్లా ఉండేది? ఇప్పుడెట్లా మారిందనే అంశాన్ని బేరీజు వేసుకోవాల్సిన సమయం వచ్చింది.

పూర్వం రాజుల పాలనలో శ్రీక్రిష్ణ దేవరాయుల పాలనను స్వర్ణయుగమని చెప్పుకునే వాళ్లం... ఆనాడు రాచరికంలో ఉండేవాళ్లు.. ఎన్నికల్లేవు... ఇప్పుడు మనమంతా ప్రపంచంలో అత్యంత గొప్ప ప్రజాస్వామ్య దేశంలో ఉన్నాం. 5 ఏళ్లకోసారి ఓట్లతో ప్రజలు తీర్పు ఇస్తున్నారు. అయినప్పటికీ దేశ ప్రజలు 3సార్లు వరుసగా బీజేపీని గెలిపించి మోదీగారికి అవకాశం ఇచ్చారు. వారసత్వ పార్టీలకు పాతరేసి ఛాయ్ వాలాకు పట్టం కట్టారు. ఈ లెక్కన చూస్తే 11 ఏళ్ల మోదీగారి పాలన స్వర్ణ యుగమని చెప్పవచ్చు. మరి దీనికి కొలమానం ఏమిటంటే అభివృద్ధి, సంక్షేమమే....

అభివృద్ధి విషయానికొస్తే.....2014కు ముందు భారతదేశ ఆర్థిక వ్యవస్థ 2 ట్రిలియన్లు మాత్రమే. నేడు 4 ట్రిలియన్లు దాటింది. ఆర్థిక ప్రగతిలో 11వ స్థానం నుండి 4వ స్థానానికి చేరుకుని అమెరికా, చైనా, జర్మనీ దేశాల సరసన చేరినం.

పేదల సంక్షేమంలో టాప్

- 81 కోట్ల మందికి PM గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకం ద్వారా ఉచితంగా రేషన్....
- PMAY ద్వారా 4 కోట్ల ఇండ్ల నిర్మాణం... మరో 3 కోట్ల ఇండ్లకు కేంద్ర ఆమోదం...
- 15 కోట్ల గ్రామీణ కుటుంబాలకు నల్లా కనెక్షన్లు... 12 కోట్ల మందికి టాయిలెట్లు
- ప్రధానమంత్రి సురక్షా భీమా యోజన ద్వారా 51 కోట్ల మందికి బీమా సౌకర్యం. పీఎం జీవన్ జ్యోతి బీమా యోజన కింద 23 కోట్ల 64 లక్షల మందికి లబ్ధి చేకూర్చినం...
- 2014 నాటికి 14 కోట్ల బ్యాంకు ఖాతాలు మాత్రమే... జన్ ధన్ ఖాతాలతో కలిపి 54 కోట్లు దాటిన బ్యాంకు అకౌంట్స్... పేదల జన్ ధన్ ఖాతాల్లో 43 లక్షల 80 వేల కోట్ల రూపాయల సంక్షేమ పథకాల నగదు జమ... సొంతంగా పేదలు బ్యాంకుల్లో దాచుకున్న సొమ్ము 2 లక్షల 46 వేల కోట్లు...
- ఆయుష్మాన్ భారత్ పథకం కింద 77 కోట్ల మందికి హెల్త్ కార్డ్స్, ఉచితంగా 5 లక్షల వరకు కార్పొరేట్ వైద్యం. సీనియర్ సిటిజన్స్ కు మోదీ పెద్ద కొడుకు... అందరినీ ఆయుష్మాన్ భారత్ పరిధిలోకి తెచ్చి ఉచిత వైద్యం చేయిస్తున్నరు...
- 68 లక్షల మంది వీధి వ్యాపారులకు రుణాలు.... 52 కోట్ల 50 లక్షల మందికి ముద్రా యోజన రుణాలిచ్చినం...
- స్టాండప్ ఇండియా కింద ఎస్సీ, ఎస్టీలకు 14 వేల 700 కోట్లను మంజూరు.... 15 లక్షల స్టార్టప్ లతో ప్రపంచంలోనే స్టార్టప్ ల స్థాపనలో ఇండియా నంబర్ 1గా మారింది.
- కాంగ్రెస్ పాలనలో "గరిబీ హటావో" కేవలం నినాదం మాత్రమే.. మోదీ సీఎం అయిన కొత్తలో ఏమన్నారో తెలుసా? "నా కల - భారతదేశంలో పేదవాడు కేవలం గణాంకాల్లో ఉండకూడదు, పాలసీలకు కేంద్ర బిందువుగా మారాలి" అని చెప్పిండు. ఆయన కల నెరవేరింది. ఛాయ్ వాలా ప్రధాని అయ్యారు. ఏకంగా 27 కోట్ల మందికి పేదరికం నుండి విముక్తి కల్పించారు.

### ఆదాయం అభివృద్ధిలో దూసుకుపోతున్నం...

ఒకే దేశం ఒకే ట్యాక్స్ పేరుతో జీఎస్టీ అమలు. గతంలో పన్నులు కట్టేవాళ్లు 6 కోట్ల మంది ఉంటే నేడు 15 కోట్ల మంది ట్యాక్స్ కడుతున్నరు. గతంలో ట్యాక్స్ ద్వారా 7 లక్షల 99 కోట్ల ఆదాయం వస్తే నేడు 25 లక్షల కోట్లకు పెరిగింది...

యూపీఏ(2004 నుండి 2014) పాలనలో రాష్ట్రాలకు 18 లక్షల కోట్లు ఇస్తే...ఈ 10 ఏళ్లలో 70 లక్షలు కోట్లు చెల్లించినం...

గతంలో పన్నుల వాటాలో రాష్ట్రాలకు 32 శాతం వాటా ఉంటే నేడు 41 శాతానికి పెంపు

2014లో వ్యవసాయ బడ్జెట్ 27 వేల కోట్లు ఉంటే నేడు 1 లక్షా 37 వేల కోట్లు పెంచినం. MSP 1310 నుండి 2369కి పెంచినం. 11 కోట్ల మందికి 3 లక్షల 70 వేల కోట్ల కిసాన్ సమ్మాన్ నిధి జమ చేసినం. ఎరువుల ఉత్పత్తిలో స్వయం సమృద్ధి సాధించినం.. ఎకరాకు 18 వేల రూపాయల సబ్సిడీ ఇస్తున్నం.

మౌలిక వసతుల్లో ఊహించని అభివృద్ధి చేసినం. రోడ్ల బడ్జెట్ ను 500 శాతం పెంచినం. 2014 నాటికి 91 వేల కి.మీలున్న జాతీయ రహదారులను నేడు 1 లక్షా 46 వేల కి.మీలకు విస్తరించినం. PMGSY, CRIF నిధులతో గ్రామాల్లో 7 లక్షల 70 వేల కి.మీల రోడ్లను నిర్మించినం..

2104లో రైల్వే బడ్జెట్ 29 వేల 56 కోట్లు మాత్రమే...2024లో 2 లక్షల 42 వేల కోట్లు కేటాయించినం. 136 వందేభారత్ రైళ్లను ప్రవేశపెట్టినం. అమ్రుత్ స్కీంతో 1300 రైల్వే స్టేషన్ల ఆధునీకరిస్తున్నం.

2104నాటికి 71 ఎయిర్ పోర్టులుంటే నేడు 159కి చేరాయి. ఉడాన్ స్కీం కింద 86 ఎయిర్ పోర్టులను అభివృద్ధి చేసినం. 600 రూట్లలో ఈ స్కీం అమలు చేస్తున్నం. "రబ్బర్ చెప్పులేసుకునే వాడు కూడా అవసరమొస్తే సరసమైన ధరల్లో విమానాల్లో తిరిగేలా ఎయిర్ పోర్టులను విస్తరించినం.

ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ లో 142వ స్థానం నుండి 67వ ప్లేస్ కు చేరుకున్నం....15 లక్షల స్టార్టప్ కంపెనీల స్థాపనతో వరల్డ్ నెంబర్ 1 భారత్ గా మారినం... డిజిటల్ ట్రాన్జాక్షన్స్ తో కూరగాయలోళ్లు యూపీఐ పేమెంట్స్ చేసే స్థాయికి తీసుకొచ్చినం.100 కోట్ల మంది చేతుల్లో మొబైల్స్ ఇయాళ ఉన్నయ్. 70 కోట్ల ఇండ్లలో ఇంటర్నెట్ వాడుతున్నరు. టెక్నాలజీ వినియోగంలో మనమే టాప్... చంద్రయాన్ తో చంద్రుని దక్షిణ ధ్రువంపై కాలు మోపినం...ఒకేసారి 104 శాటిలైట్లను ప్రయోగించి రికార్డు సృష్టించినం...

నాడు కరెంట్ గోస ఎట్లుందో మీకు తెలుసు. వ్యాపారులు, పారిశ్రామికవేత్తలు కరెంట్ కోసం రోడ్లెక్కి ధర్నాలు చేశారు. ఇక సామాన్యుల గోస చెప్పనక్కర్లేదు. కానీ నేడు కావాల్సినంత విద్యుత్ ను ఉత్పత్తి చేస్తున్నం. సోలార్ విద్యుత్ ను విస్తరింపజేస్తున్నం. పండిట్ దీన్ దయాళ్ గ్రామ జ్యోతి స్కీంతో 2 కోట్ల 86 లక్షల ఇండ్లకు కరెంట్ సౌకర్యం కల్పించినం. చివరకు కొండల్లో, కోనల్లో, ఆదివాసీ గూడెల్లోనూ కరెంట్ సౌకర్యం కల్పించి వారి జీవితాల్లో వెలుగులు నింపినం.

గతంలో వెయ్యిమంది అబ్బాయిలకు 913 మంది మాత్రమే అమ్మాయిలు ఉండేవాళ్లు. పురిట్లోనే ఆడపిల్లను చంపేసేవాళ్లు. లింగ వివక్షపై ఉక్కుపాదం మోపినం. భేటీ బచావో తో విప్లవం తెచ్చినం. చట్ట సభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ల బిల్లును ఆమోదించినం. ప్రసూతి సెలవులు 12 నుండి 26 నెలలకు పెంచినం. కట్టెలపొయ్యిపై ఒక్కసారి వంట చేస్తే 400 సిగరెట్లు కాల్చినంత పొగ వచ్చి క్యాన్సర్ కు గురయ్యే వాళ్లు. ఉజ్వల్ స్కీం ద్వారా 11 కోట్ల పేద కుటుంబాలకు గ్యాస్ కనెక్షన్లు మంజూరు చేసి నా అక్కా చెల్లెళ్లకు ఆ బాధను తొలగించినం. ఆడపిల్ల భారం అనుకునే స్థాయి నుండి ఆడపిల్ల అంటే అద్రుష్టం, ఆది పరాశక్తి అని నిరూపించేలా అన్ని రంగాల్లో మహిళలను ప్రోత్సహిస్తున్నం. ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్ లో మహిళలకు ప్రాధాన్యమిచ్చినం. యుద్ధ విమానాలు నడిపే స్థాయికి తీసుకొచ్చినం. ఆపరేషన్ సింధూర్ లో మహిళా వీరనారీమణులు కల్నల్ సోఫియా ఖురేషీ, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ సత్తాను కళ్లారా చూసినం.

ఆధ్యాత్మికతకు భారత్ ను నిలయంగా మార్చినం. అయోధ్యలో భవ్యమైన దివ్యమైన రామ మందిరాన్ని నిర్మించినం. ప్రసాద్, స్వదేశీ దర్శన్ స్కీం, రామాయణ్ సర్క్యూట్ కింద ప్రసిద్ధ ఆలయాలున్న ప్రాంతాలను అభివృద్ధి చేస్తున్నం. యోగాను ప్రపంచానికి పరిచయం చేయడమే కాకుండా 180 దేశాలకు విస్తరించినం.... జీ 20 సదస్సును సక్సెస్ చేసినం.

370 ఆర్టికల్ వల్ల కాశ్మీర్ లో 42 వేల మంది మన సైనికులు పాకిస్తాన్ ఉగ్రవాదుల చేతిలో బలయ్యారు. కాంగ్రెస్ పాలనలో జమ్మూ కాశ్మీర్లో అంబేద్కర్ రాజ్యాంగం లేదు. అంతా అలీ జిన్నా రాజ్యాంగమే అమలయ్యేది. పారా మిలటరీ సిబ్బందిని రాళ్లతో కొట్టినా దద్దమ్మల్లా చూస్తూ ఊరుకునే దుస్థితి. 370 ఆర్టికల్ ను రద్దుతో అంబేద్కర్ రాజ్యాంగాన్ని అమలవుతోంది. గతంలో ఎన్నికలు నిర్వహిస్తే కాశ్మీర్ లో 2 శాతం నుండి 11 శాతం ఓట్లు మాత్రమే పోలయ్యేవి. కానీ నేడు 50 నుండి 70 శాతం దాకా పోలింగ్ నమోదైంది. అభివృద్ధి పరుగులు పెడుతోంది. రాళ్లతో కొట్టిన ప్రజలే టెర్రరిస్టుల చేతిలో పోలీసులు చనిపోతే వారి పక్షాన సంఘీభావం తెలుపుతూ అభివృద్ధి కోరే పరిస్థితికి తీసుకొచ్చినం...ఒకప్పుడు ఉగ్రవాదులకు అడ్డాగా ఉండే కాశ్మీర్ అభివృద్ధి శరవేగంగా సాగుతోంది. 3 రోజుల క్రితమే కాశ్మీర్ లో చినాబ్ నదిపై ప్రపంచంలోనే అత్యంత ఎత్తయిన రైల్వే ట్రాక్ ను నిర్మించి అద్భుతంగా రైళ్లను నడిపిస్తున్నం. కాశ్మీర్ ప్రజల్లో వచ్చిన మార్పు, వాళ్లు ఏం కోరుతున్నారో యావత్ ప్రపంచానికి తెలియజేశాం.

ఆపరేషన్ సింధూర్ తో సైనిక సత్తా చాటినం. ఆపరేషన్ సింధూర్ అంటే సైనిక ఆపరేషన్ కాదు... భారతీయుల ధైర్య సాహసాలకు ప్రతీక... మాజోలికొస్తే అంతు చూస్తామనే హెచ్చరికలను యావత్ ప్రపంచానికి తెలియజేసినం. ఆత్మనిర్భర్ తో రక్షణ రంగంలో ఆయుధాలను దిగుమతి చేసుకునే స్థాయి నుండి 1 లక్షా 27 వేల కోట్ల మేడిన్ ఇండియా ఆయుధాలను విదేశాలకు ఎగుమతి చేసినం. 'Made in India, Tested in Pakistan, Trusted Worldwide గా ఇండియా ఎదిగింది. ట్రిపుల్ తలాక్ రద్దు, GST అమలు, వక్ఫ్ బిల్, పౌరసత్వ సవరణ బిల్లు వంటి విప్లవాత్మక నిర్ణయాలు మోదీ సర్కార్ కే చెల్లింది.

డబుల్ ఇంజిన్ సర్కార్ తో AP<కి డబుల్ ధమాకా ప్రయోజనం

- ఏపీకి ఈ ఒక్క సంవత్సరంలోనే ఇతర రాష్ట్రాల కంటే ఎక్కువగా ఆర్థికంగా మేలు చేశాం. 2024-25 సంవత్సరానికిగాను పన్నులు, పన్నేతర ఆదాయం పేరుతో 95 వేల 500 కోట్ల రూపాయలు కేటాయించాం. ప్రత్యేకంగా 30 వేల 334 కోట్ల ఆర్థిక సాయం అందించాం. యూపీఏ హయాంతో పోలిస్తే ఆర్థిక సాయాన్ని 263శాతం అధికంగా అందించినం. "మూలధన పెట్టుబడుల ప్రత్యేక సహాయం" పథకం కింద ఆంధ్రప్రదేశ్కు 5 వేల 604 కోట్లు మంజూరు చేసినం. తెలంగాణతో పోలిస్తే దాదాపు 10 రెట్లు ఎక్కువ.
- అమరావతి కి 22వేల కోట్ల బాండ్స్, వరల్డ్ బ్యాంక్ ద్వరా 15 వేల కోట్లు, హడ్కో ద్వారా రుణం 12 వేల కోట్లు, జర్మనీ బ్యాంకు 5వేల కోట్ల నిధులను సమీకరించినం.
- విశాఖ పర్యటన సందర్భంగా మోదీగారు దాదాపు 2 లక్షల కోట్ల రూపాయల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. అట్లాగే ఇటీవల అమరావతి పునర్ నిర్మాణ కార్యక్రమానికి వచ్చిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారు ఏకంగా 50 వేల కోట్ల అభివృద్ధి పనులు ప్రారంభించారంటే ఏపీ అభివృద్ధిపట్ల ఉన్న అభిమానం అర్ధం చేసుకోవచ్చు.
- విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు... ఆంధ్రుల సెంటిమెంట్. కానీ ఈ స్టీల్ ప్లాంట్ యూపీఏ పాలనలో పూర్తిగా నష్టాల్లో కూరుకుపోతే... లాభాల బాటలో పెట్టడమే మోదీ సర్కార్ ధ్యేయంగా పెట్టుకుంది. విశాఖ స్టీల్ ప్లాంట్ పునరుద్దరణ 11,444 కోట్ల నిధులు మంజూరు చేసి మళ్లీ గాడిలో పెట్టేందుకు చర్యలు తీసుకున్నాం.
- గత పాలనా వైఫల్యాలవల్ల ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిన ఏపీకి ఒక్క ఏడాదిలోనే 5 వేల కోట్లకుపైగా నిధులను అడ్వాన్స్ రూపంలో ఇచ్చినం. 3వ సారి మోదీ ప్రభుత్వం ఏర్పడ్డాక 12 వేల 157 కోట్ల రూపాయలను పోలవరం ప్రాజెక్టు అడ్వాన్స్ కింద నిధులు ఇచ్చేందుకు కేంద్ర మంత్రిమండలి నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే 2 వేల 807 కోట్లు ఇచ్చింది.

### మౌలిక వసతుల కల్పన కోసం అత్యధిక నిధులు కేటాయింపు....

- 2024 ఆగస్టు 28న జాతీయ ఇండస్ట్రియల్ కారిడార్ అభివృద్ధి కార్యక్రమం (NICDP) కింద 28 వేల 602 కోట్ల అంచనా వ్యయంతో ఆంధ్రప్రదేశ్లోని ఒర్వకల్, కొప్పర్తి ప్రాంతంలో 12 పరిశ్రమల వాడల ఏర్పాటును కేంద్ర కేబినెట్ ఆమోదించింది.
- గతేడాది ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా ఐఐఎం విశాఖపట్నం, ఐఐటీ తిరుపతి, ఐఐఎస్ఈఆర్ తిరుపతి, ఐఐఐటీడీఎం కర్నూలు శాశ్వత భవనాలను ప్రారంభించారు. మంగళగిరిలో ఎయిమ్స్ ను జాతికి అంకితం చేశారు. దేశవ్యాప్తంగా గతేడాది డిసెంబర్ లో 85 కొత్త కేంద్రీయ విద్యాలయాల ఏర్పాటుకు కేంద్రం ఆమోదిస్తే అందులో ఏపీలో 8 కేవీలను ఏపీలో ఏర్పాటు చేయాలని నిర్ణయించాం.
- అమరావతి, కాకినాడ, తిరుపతి, విశాఖపట్నం నగరాలను స్మార్ట్ సిటీస్ మిషన్ కింద ఎంపిక చేశారు. చెన్నై-బెంగళూరు, విశాఖపట్నం-చెన్నై, హైదరాబాద్-బెంగళూరు ఇండస్ట్రియల్ కారిడార్లుగా అభివృద్ధి చేస్తున్నారు.
- భోగాపురం, ఓర్వకల్, దగదర్తిలో గ్రీన్ఫీల్డ్ విమానాశ్రయాల స్థాపనకు కేంద్రం ఆమోదించింది. కర్నూలు విమానాశ్రయాన్ని ఇప్పటికే ప్రారంభించింది కూడా. UDAN పథకం కింద కడప, కర్నూలు విమానాశ్రయాలను ప్రారంభించడమే కాకుండా



17 కొత్త ఎయిర్ రూట్లను ప్రారంభించాం. తిరుపతి, విజయవాడ ఎయిర్ పోర్టులను అంతర్జాతీయ స్థాయి విమానాశ్రయాలుగా ప్రకటించాం. కడప విమానాశ్రయానికి కొత్త టెర్మినల్ బిల్డింగ్ నిర్మాణానికి ప్రధాని చేతుల మీదుగా శంఖుస్థాపన చేశారు.

- ఆంధ్రప్రదేశ్లో ఇప్పటివరకు 4,741 కిలోమీటర్ల జాతీయ రహదారులు నిర్మించబడ్డాయి.

'భారత్ మాలా' పథకం కింద 5 గ్రీన్ఫీల్డ్ కారిడార్లు (హైదరాబాద్ - విశాఖపట్నం కారిడార్, బెంగళూరు - చెన్నై క్స్ప్రెస్వే, రాయపూర్ - విశాఖపట్నం కారిడార్, చిత్తూరు - తాచ్చూర్ కారిడార్ బెంగళూరు - కడప - విజయవాడ కారిడార్) నిర్మాణంలో ఉన్నాయి. 71వేల 842 కోట్ల వ్యయంతో ఏపీలో 2వేల525 కి.మీల మేరకు నేషనల్ హైవేస్ విస్తరించేందుకు కేంద్రం ఆమోదించింది.

- 14 వేల కోట్ల రూపాయల అంచనాతో బెంగళూరు - కడప - విజయవాడ ఎక్స్ప్రెస్వే లో 14 ప్యాకేజీలతోపాటు 2వేల 950 కోట్ల వ్యయంతో అనందపురం - పెందుర్తి - అనకాపల్లి (NH16) విస్తరణ పనులు ప్రధాని చేతుల మీదుగా ప్రారంభమయ్యాయి.
- రైల్వే విషయానికొస్తే...గత ఆర్థిక సంవత్సరంలో ఏపీకి రికార్డ్ స్థాయిలో నిధులు కేటాయించాం. 2009%-%2014 మధ్య ఏపీ, తెలంగాణకు కలిపి 886 కోట్లు కేటాయిస్తే, డబుల్ ఇంజన్ సర్కార్ వచ్చాక ఒక్క ఏడాదిలోనే (2024%-%25) ఏపీకి 9 వేల 417 కోట్లను కేటాయించినం. అంటే 11 రెట్లు ఎక్కువ.
- అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద 73 రైల్వే స్టేషన్లను అద్భుతంగా ఆధునీకరిస్తున్నం. ఏపీలోని రైల్వే లైన్లను 100 శాతం విద్యుద్ధీకరించినం. 743 రైల్వే ఫ్లైఓవర్లను, అండర్ బ్రిడ్జీలను నిర్మించినం.
- ఇవిగాక పెండింగ్ లో ఉన్న రైల్వే ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు దాదాపు 40 వేల కోట్ల రూపాయల విలువైన పనులను ఏపీలో కొనసాగుతున్నయ్.
- ప్రసాద్ పథకం కింద అమరావతి పట్టణం, శ్రీశైల దేవస్థానం, శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయాల అభివృద్ధికి 125 కోట్లు మంజూరు చేసినం. స్వదేశీ దర్శన్ పథకం కింద థీమ్ ఆధారిత పర్యాటక సర్క్యూట్ల అభివృద్ధికి సుమారు 150 కోట్లు మంజూరు చేసినం. విశాఖపట్నంలో 96 కోట్లతో ఇంటర్నేషనల్ క్రూయిజ్ టెర్మినల్ ను నిర్మించినం.
- శ్రీహరికోటలోని సతీష్ ధావన్ స్పేస్ సెంటర్లో 3వ లాంచ్ ప్యాడ్ (TLP) స్థాపనకు కేంద్రం ఆమోదం లభించింది. ది భవిష్యత్తు ఉపగ్రహ ప్రయోగాల మౌలిక వసతుల కల్పన కోసం 3 వేల 984 కోట్లు కేటాయించినం.

### సంక్షేమానికి సాటి లేరని నిరూపిస్తున్నం...

- PMAY ద్వారా దేశంలో ఏ రాష్ట్రానికి లేనివిధంగా ఏపీకి దాదాపు 24 లక్షల ఇండ్లను మంజూరు చేసిన ఘనత మోదీగారిదే. ఇందులో పట్టణాలకు 21 లక్షలకుపైగా, గ్రామాలకు 2 లక్షల 50 వేల దాకా మంజూరు చేసినం. ది ఈ ఇండ్ల నిర్మాణం కోసం ఇప్పటి వరకు 23 వేల 200 కోట్లను ఖర్చు చేసినం.
- 2 కోట్ల 68 లక్షల మందికి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన కింద ఉచితంగా రేషన్ అందిస్తున్నాం.
- 2 లక్షల 59 వేల మంది వీధి వ్యాపారులకు స్వనిధి కింద 304 కోట్ల రూపాయల ఆర్థిక సాయం చేసినం.
- 60 లక్షల 82 వేల మందికి ముద్రా యోజన పథకం కింద 82 వేల కోట్ల రుణాన్ని అందించినం.
- 1 కోటి 31 లక్షల మంది పేదలకు జన్ ధన్ ఖాతాలను తెరిపించి నేరుగా సంక్షేమ పథకాల నగదు జమ
- సమ్మాన్ నిధి కింద దాదాపు 41 లక్షల 60 వేల మంది రైతులకు ఏటా 6 వేల సాయం
- ఒక్క ఏడాదిలోనే (2024-25) ఏపీ రైతులకు 1 లక్షా 75 వేల కోట్ల రుణాల మంజూరు.
- జాతీయ ఉపాధి హామీ పథకం కింద 67 వేల కోట్లు ఖర్చు చేసి 95 లక్షల మందికి లబ్ధి.
- జాతీయ ఉపాధి మిషన్ కింద స్వయం సహాయ సంఘాలకు 1 లక్షా 53 వేల కోట్ల రుణాలు ఇచ్చినం.
- స్వచ్ఛ భారత్ కింద 42 లక్షలకుపైగా టాయిలెట్లు నిర్మించినం.
- 3కోట్ల 10 లక్షల మందికి ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన (PMJJBY) పథకాన్ని వర్తింపజేస్తున్నం... 5 కోట్ల 30 లక్షల మందికి ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన (PMSBY) ప్రమాద బీమా పథకం వర్తింపు. 36 లక్షల మందికి అటల్ పెన్షన్ యోజన (APY) పథకం వర్తింపు.
- 1 కోటి 56 లక్షల మందిని ఆయుష్మాన్ భారత్ కింద చేర్చినం. 278 జన ఔషధీ కేంద్రాలను ఏర్పాటు చేసి అత్యంత చౌకగా మందులను పంపిణీ చేస్తున్నాం. జనౌషధి కేంద్రాల ద్వారా 6 వేల 100 కోట్లు విలువైన మందులు విక్రయించబడ్డాయి. దీనివల్ల ప్రజలకు మందులవల్ల సుమారు దాదాపు 30 వేల కోట్ల ఆదా చేసినం.

### అంతిమంగా చెప్పేదేమిటంటే

- అంధకారం నుండి వెలుగుల వైపు.....నిరాశ నుండి ఆశల సాకారం చేసుకునేదాకా, అవినీతి నుండి అద్భుతమైన పాలనదాకా పయనించిన ఒక చారిత్రాత్మక మార్గమే మోదీజీ 11 ఏళ్ల పాలన...
- మేము ప్రతీకారాన్ని కాదు, మార్పును నమ్ముతాం. ఉన్నత స్థాయికి చేరేవాళ్లు ప్రతీకారాన్ని కాదు, మార్పు గురించి ఆలోచించాలనే నినాదమే మోదీ పాలనా సారాంశం.
- ఎక్కడ టెక్నాలజీ ఉందో అక్కడ అభివృద్ధి ఉంది...ఎక్కడ బీజేపీ ప్రభుత్వం ఉందో, అక్కడ పేదల సంక్షేమం ఉంది.
- పనితీరుకు ప్రాధాన్యతనిచ్చే రాజకీయ శైలిని తీసుకువచ్చిన ఘనత మోదీగారిదే..
- యూపీఏ పాలనంటే గుర్తొచ్చేవి అవినీతి స్కాంలు, అరాచకాలు, కుటుంబ పాలన, సంతుష్టీకరణ రాజకీయాలు..
- 11 ఏళ్ల మోదీ ప్రభుత్వ పాలనా ప్రోగ్రెస్ రిపోర్ట్ మీ ముందు ఉంచినం... జరిగిన అభివృద్ధిని, కొనసాగుతున్న సంక్షేమ పథకాలను వివరించాం. అభివృద్ధిలో భారత్ ను విశ్వగురు స్థానంలో నిలబెట్టేందుకు అహర్నిశలు కష్టపడుతున్న మోదీగారికి, ఎన్డీఏ ప్రభుత్వానికి ఆశీస్సులు అందించి అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరుతున్నా..

## ఎవరికి ఏ శాఖ... ఏంటో....



హైదరాబాద్, జూన్ 11, ( వెలుతురు)

తెలంగాణ క్యాబినెట్ విస్తరణ నేపథ్యంలో శాఖల కేటాయింపు చర్చనీయాంశంగా మారింది. మంత్రుల శాఖల విషయంలో సీఎం రేవంత్ రెడ్డి రెండు రోజులు హస్తినలో మకాం వేసి పార్టీ అధిష్టానంతో చర్చలు జరిపారు. కొత్త మంత్రులకు శాఖల కేటాయింపు సందర్భంగా పాత మంత్రుల శాఖల్లోనూ మార్పులు చేర్పులు చేయాలని చూస్తున్నారట. కేసీ వేణుగోపాల్, మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీతో భేటీ అయిన సీఎం రేవంత్..కొత్త మంత్రులకు శాఖల కేటాయింపుతో పాటు పాత మంత్రుల శాఖల పనితీరుపై కూడా అధిష్టానంతో చర్చించారట.ఏడాదిన్నర క్రితం మంత్రులుగా బాధ్యతలు చేపట్టిన మంత్రుల్లో కొందరి పనితీరు సరిగ్గా లేదనే చర్చ జరిగిందట. సిట్టింగ్ మంత్రుల పనితీరు, అవినీతి ఆరోపణలపై ఆరా తీసిన రాహుల్ గాంధీ.. శాఖల మార్పులు, చేర్పులపై కీలక నిర్ణయం తీసుకున్నట్లు కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. నేరుగా రాహుల్ గాంధీ మంత్రుల ప్రోగ్రెస్ రిపోర్ట్, వాళ్ల మీద వచ్చిన అలిగేషన్స్ మీద ఫోకస్ పెట్టడంతో శాఖల పునః ప్రక్షాళన ఖాయమన్న టాక్ వినిపిస్తోంది. ఇక మరికొందరు మంత్రులకు రెండు, మూడు కీలకమైన శాఖలు కూడా ఉన్నాయి. వీటి విషయంలో సమీక్ష చేయాలని నిర్ణయించారట.ఇక సీఎం రేవంత్‌రెడ్డి దగ్గర కూడా కొన్ని కీలక శాఖలున్నాయి. ముఖ్యమంత్రి దగ్గర హెూంశాఖ, మున్సిపల్ అర్బన్ డెవలప్మెంట్, విద్యాశాఖ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, గనులశాఖ, స్పోర్ట్స్, యువజన సర్వీసులు, కార్మికశాఖ, న్యాయశాఖ, పశుసంవర్ధకశాఖలు ఉన్నాయి. వీటిలో విద్యాశాఖ విషయంలో సీఎం గతంలోనే క్లారిటీ ఇచ్చారు. విద్యాశాఖను పూర్తిగా తన దగ్గరే పెట్టుకొని ప్రక్షాళన చేస్తానని స్పష్టం చేశారు.ఇక మూసీ ప్రక్షాళన, ఆక్రమణల తొలగింపు కోసం ఏర్పాటు చేసిన హైడ్రా వంటి వాటినీ తానే పర్యవేక్షించాలని కూడా సీఎం అనుకుంటున్నారట. ఈ నేపథ్యంలో తన దగ్గరున్న మున్సిపల్ శాఖను కూడా సీఎం ఎవరికి ఇచ్చే అవకాశం లేదంటున్నారు. ఇక మిగతా శాఖలను కొత్త మంత్రులకు ఇచ్చే అవకాశం ఉంది.అలాగే పాత మంత్రుల దగ్గరున్న శాఖల్లో కూడా కోత విధించి కొత్త వారికి ఇస్తారని చెబుతున్నారు. ఈ క్రమంలో మంత్రులు శాఖల మార్పులు పెద్ద చర్చకు దారి తీసే అవకాశం ఉంది. సీయంతో పాటు డిప్యూటీ సీయం భట్టి, కీలక శాఖలు పర్యవేక్షిస్తున్న మంత్రులు ఉత్తమ్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దామోధర రాజనర్సింహల శాఖలు కూడా మారనున్నాయనే టాక్ నడుస్తోంది. అటు రెండు శాఖలను పర్యవేక్షిస్తున్న కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, జూపల్లి శాఖల్లోనూ మార్పులు తప్పవని తెలుస్తోంది. మొత్తానికి మంత్రుల శాఖల కేటాయింపు తెలంగాణ పాలిటిక్స్‌లో ఆసక్తికరంగా మారింది. పాత మంత్రుల శాఖల్లో ఎవరెరికి కోతలు పడుతాయనేది.. కొత్త వారికి కేటాయించే శాఖలు ఏమిటనేది మరికొన్ని గంటల్లో తేలిపోనుంది. అయితే సీయం రేవంత్ తో రాహుల్, ఖర్గే, కేసీ వేణుగోపాల్ లు శాఖల్లో మార్పులు చేర్పులపై కీలక చర్చలు జరిపిన తర్వాత మంత్రి ఉత్తమ్ ను డిల్లీకి అధిష్టానం పిలవడం ఆసక్తిరేపుతోంది. ఒకరిద్దరు మంత్రుల శాఖలు మినహా దాదాపు అందరి శాఖల్లోనూ మార్పులు తప్పకపోవచ్చని తెలుస్తోంది.

## రాజీవ్ వికాసం.. మరింత ఆలస్యం

మెదక్, జూన్ 11, ( వెలుతురు)

నిరుద్యోగ యువతకు వివిధ రంగాల్లో పెట్టుబడిసాయం అందించే దిశగా ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకం అమలుకు శ్రీకారం చుట్టింది. వ్యవసాయ రంగంతో పాటు చిన్న తరహా పరిశ్రమల ఏర్పాటుతో యువత ఆర్థిక పురోగతి పొందేలా కార్యాచరణ చేసింది. అర్హులైన యువకుల నుంచి దరఖాస్తులు స్వీకరించింది. అనంతరం రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో లబ్దిదారులకు సాయం అందించాల్సి ఉండగా పలు ఆరోపణల నేపథ్యంలో కార్యక్రమం వాయిదా పడింది.




జిల్లాలోని మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట జిల్లాల్లోని ఆయా మండలాలు, మున్సిపాలిటీల పరిధిలో మొత్తంగా సుమారు 65వేల వరకు దరఖాస్తులు వచ్చినట్లు తెలుస్తోంది. మెదక్ జిల్లాలో 20వేలకు పైగా, సంగారెడ్డి జిల్లాలో 25వేల వరకు, సిద్దిపేట జిల్లాలో మరో 20వేల వరకు దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు చెబుతున్నారు. రాజీవ్ యువ వికాసంలో భాగంగా ఎస్టీ, ఎస్సీ బీసీ, మైనార్టీ సామాజిక వర్గాల నుంచి దరఖాస్తులు ఆహ్వానించగా ఆయా సామాజిక వర్గాల నుంచి దరఖాస్తులు పోటెత్తాయి. ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం యూనిట్ల పంపిణీని వాయిదా వేయడంతో ఆయా కేటగిరీలకు దరఖాస్తులు చేసు కున్న లబ్దిదారులు తీవ్ర నిరాశకు లోనవుతున్నారు. మొదటగా ప్రభుత్వం దరఖాస్తుదారులకు మండల పరిషత్ కార్యాలయాల్లో ఇంటర్వ్యూలు నిర్వహించి, అర్హులైన వారికి యూనిట్ విలువ ప్రకారం అయిదు విడతల్లో అక్టోబర్ వరకు మంజూరు పత్రాలు ఇవ్వాలని సర్కారు నిర్ణయించింది.దీనిలో భాగంగా మొదటి విడతలో కేటగిరీ-1లో రూ.50 వేలు, కేటగిరీ-2 లో రూ.1లక్ష వరకు ఎంపికైన లబ్దిదారులకు జూన్ 9 వరకు మంజూరు పత్రాలు పంపిణీ చేసి 15 లోపు శిక్షణ ఇవ్వాలని నిర్ణయించారు. అలాగే నెలాఖరులోపు రాయితీ విడుదల చేసి గ్రౌండింగ్ పూర్తి చేయాలని తొలుత భావించారు. కానీ ఈ పంపిణీ ప్రక్రియ వాయిదా పడటంతో లబ్దిదారులు తీవ్ర నిరాశకు లోనవుతున్నారు. అయితే ఈ నెల 5న జరిగిన మంత్రివర్గ సమావేశంలో సైతం స్పష్టమైన సంకేతాలు ప్రభుత్వం ఇవ్వలేక పోయింది. ఈ విషయంపై సంబంధిత అధికారులను అడగగా ప్రభుత్వం నుంచి తదుపరి వచ్చే మార్గదర్శకాల మేరకు నడుచుకుంటామని చెబుతున్నారు. ఉమ్మడి జిల్లాలో 1, 2 కేటగిరీల్లో వేలాది మంది దరఖాస్తులు చేసుకున్నారు. వీరిలో అర్హులైన వారిని గుర్తించి రాష్ట్ర ఆవిర్భావం రోజున లాంఛనంగా కార్యక్రమాన్ని ప్రారంభించాలని అధికారులు భావించారు. కానీ పెద్ద సంఖ్యలో దరఖాస్తులు రావడం, అర్హుల ఎంపికలో పొరపాట్లు జరిగాయనే ఆరోపణల నేపథ్యంలో పూర్తిస్థాయిలో పరిశీలన తర్వాతే లబ్దిదారుల జాబితాను ప్రకటించాలన్న డిమాండ్లు వ్యక్తమయ్యాయి. మరింత లోతుగా విచారణ చేసి నిజమైన లబ్దిదారులకు మాత్రమే సాయం అందించాలన్న వినతులతో జూన్ 2న ప్రారంభం కావాల్సిన కార్యక్రమం వాయిదా పడింది. తిరిగి ఈ ప్రక్రియ ఎప్పుడు ప్రారంభమవుతుందో అనే విషయంపై స్పష్టత లేకపోవడంతో లబ్దిదారులు ఆందోళన చెందుతున్నారు.

## ఎట్టకేలకు పదవుల భర్తీ...

హైదరాబాద్, జూన్ 11, ( వెలుతురు)






కాంగ్రెస్ అధిష్ఠానం తెలంగాణలో పెండింగ్ లిస్ట్‌లపై ఫోకస్ పెట్టింది. ఇప్పటికే మూడు కేబినెట్ బెర్త్‌లు ఫిల్ చేసిన హస్తం పార్టీ.. దాదాపు ఆరు నెలలుగా పెండింగ్‌లో ఉన్న టీపీసీసీ ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శుల పదవులను కేటాయిస్తూ జాబితా రిలీజ్ చేసింది. ప్రస్తుతం ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్‌రెడ్డి.. కొత్త మంత్రులకు శాఖల కేటాయింపుతో పాటు అసంతృప్తులపై కూడా అధిష్ఠానంతో చర్చలు జరుపుతున్నారు. ఇప్పటికే కేసీ వేణుగోపాల్‌తో భేటీ అయిన రేవంత్‌రెడ్డి..ఇవాళ ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గేతో పాటు పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీతో సమాలోచనలు చేయనున్నారు. ప్రభుత్వ పాలన, పథకాల అమలుతో పాటు పార్టీ పరిస్థితులు, సంస్థగత ఎన్నికలో అనుసరించాల్సిన వ్యూహాలపై అధిష్టానంతో చర్చలు జరపనున్నారు..తెలంగాణలో మరో కీలక నిర్ణయం తీసుకుంది కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం.. 96 మంది నేతలకు తెలంగాణ కాంగ్రెస్ కమిటీలో కీలక పదవులు అప్పగిస్తూ జాబితా రిలీజ్ చేసింది. ఇటీవల టీపీసీసీలో ఐదు కమిటీలను ప్రకటించిన ఏఐసీసీ.. తాజాగా 27మంది నేతలకు పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా, 69మందికి టీపీసీసీ ప్రధాన కార్యదర్శులుగా అవకాశం కల్పించింది. కార్యవర్గంలో ఒక ఎంపీతో పాటు ఐదుగురు ఎమ్మెల్యేలు, ఇద్దరు ఎమ్మెల్సీలకు అవకాశం కల్పించింది అధిష్ఠానం. టీపీసీసీ ఉపాధ్యక్షులుగా ఎంపీ రఘువీర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్‌రెడ్డి, చిక్కుడు వంశీకృష్ణతో పాటు ఎమ్మెల్సీలు బల్మూరి వెంకట్, బసవరాజు సారయ్యకు స్థానం కల్పించింది. జనరల్ సెక్రెటరీలుగా ఎమ్మెల్యేలు వెడ్మ బొజ్జు, పర్ణికారెడ్డి, మట్టా రాగమయికు అవకాశం లభించింది. టీపీసీసీ ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శుల పదవుల్లో సామాజిక న్యాయానికి, మహిళలకు అధిక ప్రాధాన్యత ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ. 27 మంది ఉపాధ్యక్షులలో బీసీలకు 8, ఎస్సీలకు 5, ఎస్టీలకు 2, ముస్లింలకు 3 పదవులు కేటాయించారు. వీటిలో 67 శాతం ఎస్సీ, ఎస్టీ, బీసి, మైనారిటీలకు ఇచ్చారు. అలాగే 69 ప్రధాన కార్యదర్శి పదవులలో బీసీలకు అత్యధికంగా 26, ఎస్సీలకు 9, ఎస్టీలకు 4, ముస్లింలకు 8 పదవులు ఇచ్చారు. వర్కింగ్ ప్రెసిడెంట్ల లిస్ట్‌పై కూడా త్వరలోనే క్లారిటీ వచ్చే అవకాశం కనిపిస్తోంది.ఇక ఇప్పటికే తెలంగాణ కేబినెట్‌లో మూడు బెర్త్‌లను ఫిల్‌చేసిన అధిష్ఠానం వారికి శాఖల కేటాయింపుపై దృష్టిపెట్టింది. ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్‌రెడ్డి..నూతన మంత్రులకు శాఖల కేటాయింపు, ఫోర్ట్‌ఫోలియోల మార్పులు, అసంతృప్తులపై చర్చలు జరిపారు. ప్రస్తుతం సీఎం దగ్గర ఉన్న పలు కీలక శాఖలను ఇతర మంత్రులకు కేటాయించే అంశంపై కేసీ వేణుగోపాల్‌తో సుదీర్ఘంగా చర్చించారు రేవంత్‌రెడ్డి. గంటపాటు సాగిన ఈ భేటీలో మంత్రులకు శాఖల కేటాయింపుపైనే ప్రధానంగా చర్చ జరిగినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ప్రస్తుతం మంత్రుల దగ్గర ఉన్న శాఖలు, 18 నెలలుగా వారి పనితీరుపై చర్చించినట్టు తెలుస్తోంది. సీఎం రేవంత్‌రెడ్డితో పాటు పలువురు మంత్రుల దగ్గర అదనంగా ఉన్న శాఖల సమాచారాన్ని కేసీ వేణుగోపాల్‌కు అందించినట్టు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ప్రస్తుతం ముఖ్యమంత్రి దగ్గర హెూం, ఎడ్యుకేషన్, మున్సిపల్, మైనింగ్, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వెల్ఫేర్, కమర్షియల్ ట్యాక్స్, లా, లేబర్, స్పోర్ట్స్, యువజన శాఖలు ఉన్నాయి. వీటిలో కొత్త వారికి పలు శాఖలు అప్పగించడంతో పాటు ప్రస్తుతం ఉన్న మంత్రుల శాఖల్లోనూ మార్పులు చేయాలని అధిష్ఠానం నిర్ణయించినట్లు తెలిసింది. అదే ఫైనల్ అయితే డిప్యూటీ సీఎం మొదలు కీలక మంత్రుల శాఖల్లోనూ మార్పులు ఉండవచ్చని చెబుతున్నారు.నూతనంగా మంత్రి బాధ్యతలు చేపట్టిన గడ్డం వివేక్‌కు లేబర్, మైనింగ్, స్పోర్ట్స్ శాఖలు ఇవ్వనున్నట్లు పార్టీలో జోరుగా ప్రచారం జరుగుతోంది. అలాగే వాకిటి శ్రీహరికి లా, యూత్, పశుసంవర్ధక శాఖలు లేదా మత్స్యశాఖ, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌కు ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ అప్పగిస్తారని పార్టీలో జోరుగా ప్రచారం సాగుతోంది. వీటితో పాటు మంత్రి పదవి ఆశించి భంగపడిన వారి వివరాలతో పాటు వారిని శాంతింప జేసే అంశాలపై కూడా కేసీతో సీఎం మాట్లాడినట్లు తెలిసింది. అలాగే రాబోయే లోకల్ బాడీ ఎలక్షన్స్‌తో పాటు, కార్పొరేషన్లపై ఫోకస్ పెట్టాలని సీఎంకు సూచించినట్లు తెలిసింది. బీఆర్ఎస్‌లో అంతర్గత లొల్లి, బీజేపీ-బీఆర్ఎస్‌ల మధ్య రహస్య ఒప్పందాలను ఎండగడుతూ ప్రస్తుతం పార్టీని మరింత బలోపేతం చేయాలని సీఎంకు అధిష్ఠానం నిర్దేశించినట్టు పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

## ఆపరేషన్ దుర్గం చెరువు ఎప్పుడు



హైదరాబాద్, జూన్ 11, ( వెలుతురు)

ఎన్ని రకాల విమర్శలు వచ్చినా.. ఎన్ని రకాల ఆరోపణలు వినిపించినా.. ఆక్రమణ తొలగింపు విషయంలో హైడ్రా ఏ మాత్రం వెనకడుగు వేయడం లేదు. పైగా మరింత దూకుడుగా వ్యవహరిస్తోంది.ఇటీవల హైదరాబాదులో హైడ్రా కు ఏకంగా పోలీస్ స్టేషన్ కూడా నిర్మించారు. దానిని తెలంగాణ ముఖ్యమంత్రి ప్రారంభించారు. హైడ్రాకు వాహనాలు కూడా సమకూర్చారు. అధికారులను కూడా నియమించారు. బడ్జెట్ కూడా కేటాయించారు. దీంతో హైడ్రా మరింత వేగంగా అడుగులు వేస్తోంది. అక్రమార్కుల గుండెల్లో నిద్రపోతోంది. ఆక్రమణలను ఎక్కడికక్కడ తొలగిస్తోంది. కోర్టు కేసులు ఎదురు కాకుండా.. న్యాయమూర్తులు ఎదుట తలవంచుకోకుండా.. అన్ని డాక్యుమెంట్స్ పరిశీలించి.. అని ఆధారాలను చూసుకొని ధైర్యంగా అడుగులు వేస్తోంది.. ఆక్రమణలను మొహమాటం లేకుండా తొలగిస్తోంది. ఇక ఇటీవలి కాలంలో హైడ్రా చేపట్టిన పనులు హైదరాబాద్ నగరవాసుల్లో హర్షాన్ని కలిగిస్తున్నాయి. ముఖ్యంగా బడా బాబుల ఆక్రమాలను హైడ్రా బయటపెట్టింది. ఆక్రమణలను తొలగించింది. జూబ్లీహిల్స్ నుంచి మొదలు పెడితే అమీన్పూర్ చెరువు వరకు హైడ్రా చేపట్టిన ప్రతి ఆపరేషన్ ప్రజల మనసులను చూరగొంటున్నది. ఏకంగా హైడ్రా బాస్ రంగనాథ్ సింగం అయిపోయారు. హైదరాబాద్ ప్రజల గుండెల్లో సూపర్ కాప్ గా వెలుగొందుతున్నారు.ఇక తాజాగా హైడ్రా అధిపతి రంగనాథ్ పర్యటించారు. ముఖ్యంగా హైదరాబాదులోని నాలాలలో వరద నీరు ప్రవహించే తీరును పరిశీలించారు.. ప్రధానంగా ఐటీ పరిశ్రమ నెలకొన్న మాదాపూర్ ప్రాంతంలో రంగనాథ్ పర్యటించడం సంచలనగా మారింది.. మాదాపూర్ లోని నెక్టార్ గార్డెన్స్ లో ఆన నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని రంగనాథ్ అధికారులకు సూచించారు. ఇటీవల ఈ ప్రాంత ప్రజలు రంగనాథ్ ని కలిసి వర్షాకాలంలో తాము ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించారు..” వర్షం కురిస్తే చాలు నడుములోతు నీళ్ల మా కాలనీలలో నిల్వ ఉంటున్నాయి. చాలా రోజులపాటు ఆ నీరు కిందికి వెళ్లడం లేదు. ఆ సమయంలో బిక్కుబిక్కుమంటూ కాలం గడుపుతున్నాం. ఆ సమస్యకు మీరే పరిష్కార మార్గం చూపించాలని” ఆయా కాలనీలవాసులు రంగనాథ్ దృష్టికి తమ సమస్యను తీసుకెళ్లారు.. దీంతో రంగనాథ్ మాదాపూర్ ప్రాంతానికి వెళ్లారు. ముఖ్యంగా దుర్గం చెరువు ప్రాంతాన్ని పరిశీలించారు. వచ్చేనీరు, వెళ్లే నీరు మొత్తాన్ని అధ్యయనం చేశారు.. వరద కాలువలను విస్తరించాలని.. వర్షాకాలంలో వరదను కొంచెం తగ్గిస్తే ముప్పు తగ్గించడానికి ఏమైనా అవకాశం ఉంటుందా అని అధికారులతో చర్చించారు. ఇక దుర్గం చెరువు కింది భాగంలో ఉన్న ఆక్రమణలను తొలగించాలని ఒక నిర్ణయానికి వచ్చారు. అన్నింటికంటే ముఖ్యంగా వరద కాలువకు ఏర్పడుతున్న ఆటంకాలను ఆయన దగ్గరుండి పరిశీలించారు.. దుర్గం చెరువులో ఇన్ ఆర్బిట్ మాల్ వైపు మట్టి పోయడంపై ఆయన అధికారులతో చర్చించారు. మట్టి అలా ఎలా పోస్తారు అని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసినట్టు తెలుస్తోంది.. ఈ మట్టి పోసిన వ్యక్తులు ఎవరు? అలా ఎందుకు చేశారు? దానివల్ల ఎదురవుతున్న సమస్యలు ఏమిటి? అనే ప్రశ్నలను సంబంధిత అధికారులకు రంగనాథ్ సంధించినట్టు తెలుస్తోంది.గతంలో అధికారంలో ఉన్న పార్టీ నాయకులు దుర్గం చెరువు ప్రాంతంలో అడ్డగోలుగా అక్రమాలకు పాల్పడ్డారని స్థానికులు ఆరోపిస్తున్నారు. లోతట్టు ప్రాంతాలను ఫ్లాట్లుగా చేసి విక్రయించారని విమర్శిస్తున్నారు. ఇవే విషయాలను ఇటీవల కాలంలో రంగనాథ్ దృష్టికి తీసుకెళ్లినట్టు తెలుస్తోంది. అందువల్లే ఆయన దుర్గం చెరువు ప్రాంతాన్ని సందర్శించినట్టు తెలుస్తోంది. గత ప్రభుత్వంలో కీలకంగా ఉన్న నాయకులకు దగ్గరగా ఉన్న వ్యక్తులు దుర్గం చెరువును ఆక్రమించారని.. ప్లాట్లు చేసి విక్రయించారని ఆ పరిసర ప్రాంతాల ప్రజలు పకడ్బందీ ఆధారాలతో రంగనాథ్ ను కలిశారని తెలుస్తోంది. అయితే ఆ వివరాలను సరిపోల్చుకోవడానికే రంగనాథ్ క్షేత్రస్థాయిలో పర్యటించారని.. త్వరలోనే చర్యలు తీసుకుంటారని తెలుస్తోంది. ఒకవేళ ఇదే గనుక జరిగితే దుర్గం చెరువు ఆక్రమణలు దాదాపుగా తొలిగిపోతాయని స్థానికులు అంటున్నారు. అంతేకాదు వర్షాకాలంలో తమకు వరద సమస్య కూడా తగ్గిపోతుందని వారు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. మరి రంగనాథ్ దుర్గం చెరువు విషయంలో ఎటువంటి నిర్ణయం తీసుకుంటారనేది చూడాల్సి ఉంది.

## రియల్ ఆఫర్లను పట్టించుకోని జనాలు

హైదరాబాద్, జూన్ 11, ( వెలుతురు)

తెలంగాణలో రియల్ ఎస్టేట్ వ్యాపారం స్తబ్దుగా ఉన్నట్లు కనపడుతుంది. అనేక అధ్యయనాలు ఇవే చెబుతున్నాయి. అనేక కారణాలు రియల్ రంగంలో స్తబ్దతకు కారణాలుగా చెబుతున్నారు. గతంలో ఫ్లాట్లు, ప్లాట్లు క్రయ విక్రయాలు జోరుగా జరిగేవి. కానీ కొన్ని రోజుల నుంచి అవి తగ్గుముఖం పట్టాయని రిజిస్ట్రేషన్ శాఖ లెక్కలు చెబుతున్నాయి. దీనివల్ల ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి పడుతుందని అంటున్నారు. అదే సమయంలో బిల్డర్లు అనేక ఆఫర్లు ప్రకటిస్తున్నారు. తక్కువ ధరలకే విక్రయిస్తామని చెబుతున్నప్పటికీ కొనుగోలు చేసే వారి సంఖ్య క్రమంగా తగ్గుతుంది. మరీ నెల రోజుల నుంచి అంటే మే నెలలో రియల్ రంగం మరింత దిగజారిపోయిందని రియల్ రంగ నిపుణులు చెబుతున్నారు. అమెరికాలో పరిణామాలే...



ఇందుకు ప్రధాన కారణం అమెరికాలో జరుగుతున్న పరిణామాలు అని చెప్పాలి. ఈ ఏడాది జనవరి నుంచి డొనాల్డ్ ట్రంప్ అమెరికా అధ్యక్షుడు అయిన తర్వాత తీసుకున్న నిర్ణయాలతో పాటు ఆయన అనుసరిస్తున్న విధానాలు రియల్ రంగంపై ప్రభావం చూపుతున్నాయంటున్నారు. అమెరికాకు వెళ్లి డాలర్లు సంపాదించి తమ తల్లిదండ్రులకు ఇళ్లు కానీ, ఇంటి స్థలాలను కాని కొనుగోలు చేసి పెట్టేవారు. అవి భవిష్యత్ లో తమకు స్థిరాస్థిగా ఉంటుందని ఆశపడేవారు. కానీ గత కొన్ని రోజుల నుంచి డాలర్ డ్రీమ్స్ కరిగిపోతుంది. చదువుకుంటూ పార్ట్ టైం జాబ్ చేయడం పై నిషేధం విధించిన ట్రంప్ అమెరికా ఫస్ట్ అనే నినాదాన్ని అందుకోవడంతో అక్కడ ఉద్యోగాలకు కూడా భద్రత లేకుండా పోయింది దీంతో రియల్ రంగంపై పెట్టుబడి పెట్టే వారు చాలా వరకూ తగ్గారని చెబుతున్నారు. హైదరాబాద్ చుట్టు పక్కల అనేక వెంచర్లుభారీగా వెలిశాయి. కమ్యునిటీ అపార్ట్ మెంట్లను ముందుగానే నిర్మించి రెడీ టు ఆక్యుపై అన్న నినాదంతో బిల్డర్లు రియల్ రంగానికి ఊపు తెద్దామని భావించారు. హైడ్రా కూల్చివేతలతో కొంత తగ్గినప్పటికీ అన్ని అనుమతులను న్యాయవాదులతో పరిశీలించిన తర్వాత కొనుగోలు చేసేవారు. కానీ మే నెల నుంచి మాత్రం తక్కువ ధరకు ఇస్తామన్న అపార్ట్ మెంట్ లో ఫ్లాట్లు కొనేవారు లేకుండా పోయారని, చదరపు గజంపై వెయ్యి నుంచి రెండు వేల రూపాయలు తగ్గించినా కొనుగోలు చేయడానికి ఆసక్తి చూపడం లేదని రియల్ వ్యాపారులు చెబుతున్నారు. ఇక్కడ ఉన్న సాఫ్ట్ వేర్ ఉద్యోగులు కూడా తమ ఉద్యోగంలో భద్రత లేని కారణంగా హౌసింగ్ పై పెట్టుబడి పెట్టేకన్నా, వేరే ప్రత్యామ్నాయం వైపు చూస్తుండటంతో రియల్ రంగం నేల చూపులు చూస్తుంది.

# జగన్ పర్యటనపై మహిళల నిరసన

● **మహిళలపై చెప్పులు ,రాళ్లు విసిరిన వైకాపా కార్యకర్తలు**

**ఒంగోలు, జూన్11( వెలుతురు):**
ప్రకాశం జిల్లా పొదిలిలో మాజీ సీఎం జగన్ పర్యటన సందర్భంగా మహిళలు నిరసనకు దిగారు. అమరావతి మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు జగన్ కార్యక్రమాన్ని అడ్డుకునే యత్నం చేశారు. ఈ క్రమంలో నిరసన తెలుపుతున్న మహిళలపై వైకాపా కార్యకర్తలు రాళ్లు, చెప్పులతో దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనలో కొంతమంది మహిళలతో పాటు ముగ్గురు కానిస్టేబుళ్లకు గాయాలయ్యాయి. పోలీసులు రంగప్రవేశం చేసి వైకాపా కార్యకర్తలను చెదరగొట్టారు. పొదిలిలో పొగాకు వేలం కేంద్రాన్ని సందర్శించేందుకు జగన్ వస్తుండటంతో రథం రోడ్డులోని పీఎస్ఆర్ కాలనీ సమీపంలో నల్లబెలూన్లు, ప్లకార్డులతో మహిళలు ఆందోళన చేపట్టారు. అమరావతి మహిళలపై సాక్షి ఛానల్‌లో, వైకాపా నేతలు చేసిన అసభ్య వ్యాఖ్యలను జగన్ ఖండించక పోవడంపై వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. క్షమాపణ చెప్పాకే ఆయన పొదిలిలో అడుగుపెట్టాలని డిమాండ్ చేశారు. 'షేమ్..షేమ్ జగన్', 'భారతిరెడ్డి మౌనం వీడాలి' తదితర నినాదాలు చేశారు. ఈ క్రమంలో నిరసన తెలుపుతున్న మహిళలపై వైకాపా కార్యకర్తలు రాళ్లదాడి చేశారు.

# కొత్త రికార్డులను రాస్తున్న వైట్ మెటల్

**ముంబై, జూన్11( వెలుతురు):**
వెండి ధరలు ఇటీవల కాలంలో పెట్టుబడిదారులను ఇన్వెస్టర్లను బాగా ఆకర్షిస్తున్నాయి. రోజురోజుకూ రికార్డులను తిరగరాస్తున్న వెండి ధరలు ఇప్పుడు కొత్త శిఖరాలను చేరుకుంటున్నాయి. నిపుణుల అంచనా ప్రకారం.. ఈ దీపావళి నాటికి వెండి ధరలు కిలోకు రూ. 1.30 లక్షలు దాటే అవకాశం ఉంది. ఈ అంచనా కేవలం ఇన్వెస్టర్లకే కాదు, సామాన్య ప్రజలకు కూడా ఒక పెద్ద సంకేతం. మరి వెండి ధరలు ఎందుకు పెరుగుతున్నాయి? భవిష్యత్తులో ఎలా ఉండబోతున్నాయి? అనేది ఇప్పుడు వివరంగా చూద్దాం.కేడియా అడ్వైజరీ డైరెక్టర్ అజయ్ సురేష్ కేడియా ప్రకారం.. దీపావళి నాటికి వెండి ధరలు మరింత పెరిగే అవకాశం ఉంది. వెండి ధర కిలోకు రూ. 1.25 లక్షల నుండి రూ. 1.30 లక్షల వరకు వెళ్లవచ్చని ఆయన అంచనా వేశారు. దీనికి అతి పెద్ద కారణం ప్రపంచ మార్కెట్‌లో సాంకేతిక బ్రేకౌట్ అని ఆయన తెలిపారు. ఇటీవల వెండి అంతర్జాతీయ మార్కెట్‌లో ఔన్స్‌కు 37 డాలర్ల స్థాయిని తాకింది. ఇది ఒక ముఖ్యమైన మైలురాయి. అమెరికా, చైనా మధ్య వాణిజ్య ఉద్రిక్తతలు తగ్గడం వల్ల పారిశ్రామిక డిమాండ్ పెరిగింది. వెండి దాదాపు 53-56శాతం వరకు పారిశ్రామిక రంగాల్లో ఉపయోగించబడుతుంది. ముఖ్యంగా క్లీన్ ఎనర్జీ, 5%+% టెక్నాలజీ, ఎలక్ట్రిక్ వాహనాలు వంటి వాటిల్లో దీనికి డిమాండ్ నిరంతరం పెరుగుతోంది.అజయ్ కేడియా చెప్పినట్లుగా.. ప్రస్తుతం గోల్డ్-సిల్వర్ నిష్పత్తి 91 దగ్గర ఉంది. దీని అర్థం ఏంటంటే.. బంగారంతో పోలిస్తే వెండి ఇంకా పెట్టుబడికి ఆకర్షణీయంగా ఉంది. చరిత్రలో ఈ నిష్పత్తి 90 కంటే ఎక్కువ ఉన్నప్పుడు, అది తగ్గినప్పుడు వెండి ధరలు వేగంగా పెరిగేవి. సిల్వర్ ఇన్‌స్టిట్యూట్ తాజా నివేదిక ప్రకారం.. వెండి సరఫరాలో కొరత, డిమాండ్ పెరుగుదల కారణంగా.. ఇది వరుసగా ఐదవ సంవత్సరం కూడా లోటులో ఉంది. ఈ లోటు ధరలను మరింత పెంచుతోంది.వెండిలో పెట్టుబడులను పెంచడంలో ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్స్ పాత్ర చాలా కీలకమైనది. గతంలో ధనతేరస్ లేదా అక్షయ తృతీయ వంటి పండుగలకు మాత్రమే వెండిని కొనేవారు. కానీ ఇప్పుడు ప్రజలు దీనిని ఒక పెట్టుబడి ఎంపికగా చూస్తున్నారు. డిజిటల్ వెండి, ఈటీఎఫ్‌ల ద్వారా చిన్న ఇన్వెస్టర్లు కూడా ఇందులో పాల్గొంటున్నారు. మ్యూచువల్ ఫండ్స్ కూడా మల్టీ-అసెట్ ఫండ్స్‌లో వెండిని చేర్చడం ప్రారంభించాయి. దీనివల్ల దీని ప్రజాదరణ మరింత పెరిగిందికేడియా అంచనా ప్రకారం.. వెండి ధరలు ఈ సంవత్సరం చివరి నాటికి ముఖ్యంగా దీపావళి నాటికి రూ. 1.30 లక్షలకు చేరుకోవచ్చు. గత 60 రోజుల్లో వెండి 24శాతం రాబడిని ఇచ్చింది. ఇది ఇతర పెట్టుబడి ఎంపికల కంటే చాలా ఎక్కువ. పారిశ్రామిక డిమాండ్, సరఫరాలో కొరత, పెట్టుబడిదారుల ఆసక్తి పెరుగుదల కారణంగా వెండి ఈ జోరు కొనసాగించే అవకాశం ఉంది.బంగారంతో పోలిస్తే వెండిని రాబడి కోసం ఒక మంచి ఎంపికగా పరిగణిస్తున్నారు. నిపుణుల అభిప్రాయం ప్రకారం.. లాంగ్ టర్మ్ పెట్టుబడికి ఇది ఒక సువర్ణావకాశం. ఈ దీపావళికి మీరు పెట్టుబడి పెట్టాలని ఆలోచిస్తున్నట్లయితే వెండిపై ఒక కన్ను వేసి ఉంచండి. వెండి ధరలు తమ రికార్డులను బద్దలు కొట్టి, కొత్త రికార్డులను సృష్టించవచ్చు.

# కొత్త టోల్ విధానం..

## ఆటోమేటిక్ నంబర్ ప్లేట్ రికగ్నిషన్




**ముంబై, జూన్11( వెలుతురు):**
కొత్త విధానం ప్రకారం... అత్యంత ముఖ్యమైన మార్పు ఏమిటంటే, ఇప్పుడు వాహనదారులు తాము ప్రయాణించిన దూరాన్ని బట్టి మాత్రమే టోల్ రుసుము చెల్లించాలి.కేంద్ర ప్రభుత్వం త్వరలో దేశవ్యాప్తంగా కొత్త టోల్ విధానాన్ని అమలు చేయనుంది. దీని ద్వారా జాతీయ రహదారులపై ప్రయాణించే వారికి భారీ ఉపశమనం లభించనుంది. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం.. ఈ కొత్త టోల్ విధానం వచ్చే వారం లేదా పది రోజుల్లో అమలులోకి రావచ్చు. టోల్ వసూలుకు సంబంధించిన ప్రస్తుత వ్యవస్థను మరింత పారదర్శకంగా, సౌకర్యవంతంగా, సరసమైనదిగా మార్చడమే దీని ప్రధాన లక్ష్యం.కొత్త విధానం ప్రకారం%ౌ% అత్యంత ముఖ్యమైన మార్పు ఏమిటంటే, ఇప్పుడు వాహనదారులు తాము ప్రయాణించిన దూరాన్ని బట్టి మాత్రమే టోల్ రుసుము చెల్లించాలి. అంటే, ఒక వాహనం కేవలం 10 కిలోమీటర్ల దూరం మాత్రమే ఎక్స్‌ప్రెస్‌వే లేదా జాతీయ రహదారిని ఉపయోగించినట్లయితే, దానికి అనుగుణంగానే టోల్ చెల్లించాల్సి ఉంటుంది. దీనివల్ల తక్కువ దూరం ప్రయాణించే వారికి కూడా పూర్తి టోల్ స్లాబ్‌ను చెల్లించాల్సిన పరిస్థితి నుంచి ఉపశమనం లభిస్తుంది. ప్రస్తుతం ఒక టోల్ ప్లాజాను దాటితే, ఎంత దూరం ప్రయాణించినా నిర్దిష్ట రుసుము చెల్లించాల్సి వస్తుంది. కొత్త విధానంతో ఈ సమస్య పరిష్కారమవుతుంది.కొత్త వ్యవస్థలో ప్రతి టోల్ బూత్ వద్ద అత్యాధునిక కెమెరాలను ఏర్పాటు చేస్తారు. ఈ కెమెరాలు వాహనాల నంబర్ ప్లేట్‌లను స్కాన్ చేస్తాయి. అదే సమయంలో, ఫాస్టాగ్ ద్వారా వాహనదారుల బ్యాంకు ఖాతా నుండి టోల్ మొత్తం ఆటోమేటిక్‌గా కట్ అవుతుంది. ఈ సాంకేతికత ఆటోమేటిక్ నంబర్ ప్లేట్ రికగ్నిషన్, ఫాస్టాగ్‌లను కలిపి పనిచేస్తుంది. దీనివల్ల టోల్ ప్లాజాల వద్ద ఏర్పడే పొడవైన క్యూలు, ట్రాఫిక్ జామ్‌ల నుండి విముక్తి లభిస్తుంది. అంతేకాకుండా, టోల్ దొంగతనం, మోసాలపై కూడా అడ్డుకట్ట పడుతుంది. ప్రయాణికులు టోల్ ప్లాజాల వద్ద ఆగి డబ్బులు చెల్లించాల్సిన అవసరం ఉండదు, ఇది సమయాన్ని ఆదా చేస్తుంది.ఈ కొత్త టోల్ విధానం ప్రస్తుత వ్యవస్థతో పోలిస్తే మరింత పారదర్శకంగా, వినియోగదారునికి అనుకూలంగా ఉంటుంది. టోల్ మొత్తం నేరుగా వాహన యజమాని ఖాతా నుండి కట్ అవుతుంది. కాబట్టి నగదు లావాదేవీలు, వివాదాలకు అవకాశం ఉండదు. ప్రయాణికులు పదే పదే ఆగాల్సిన అవసరం ఉండదు.ప్రభుత్వం ఈ కొత్త చొరవ ప్రయాణాన్ని సులభతరం చేయడమే కాకుండా, ట్రాఫిక్ జామ్‌లు, ఇంధన వృధా, సమయం వృధాను కూడా తగ్గిస్తుంది. కొత్త టోల్ విధానం అమలులోకి వచ్చిన తర్వాత దేశవ్యాప్తంగా రహదారులపై ప్రయాణించడం గతంలో కంటే మరింత చౌకగా, వేగంగా, సౌకర్యవంతంగా ఉంటుందని ఆశిస్తున్నారు. ఇది దేశ ఆర్థిక వ్యవస్థకు కూడా సానుకూల ప్రభావం

# పార్టీల్లో కోవర్టుల కలకలం...

**హైదరాబాద్, జూన్ 11, ( వెలుతురు)**
రాజకీయాల్లో గెలవాలన్నా.. గెలిచి నిలవాలన్నా. ఎత్తులకు పైఎత్తులు వేయడం వచ్చుండాలి. తమ బలాన్ని నమ్ముకోవడం ఒకెత్తయితే.. ఎదుటివారి బలహీనతల్ని పసిగట్టడం, అవతలివైపు లోగుట్టును ఎప్పటికప్పుడు తెలుసుకోవడం.. మరో బలమైన ఎత్తు. సమకాలీన రాజకీయాల్లో.. అన్ని రాజకీయ పార్టీలూ ఇప్పుడ రెండో ఎత్తుగడమీదే ఎక్కువ ఆధారపడుతున్నట్టు కనిపిస్తోంది. గల్లీ నుంచి ఢిల్లీ పాలిటిక్స్ వరకు.. ప్రధాన పార్టీలను కలవరపెడుతున్న అంశం కూడా అదే. ఇంతకీ, ఆ ముచ్చటేంటి? ఆ కలవరానికి కారణమేంటితెలుగు రాజకీయాల్లో.. ఇప్పుడు ఇలాంటి చర్చే జరుగుతోంది. ఏ పార్టీలో ఎవరి కోవర్టులు ఉన్నారో తెలియని గందరగోళ పరిస్థితులు నెలకొనడమే దీనికి ప్రధానంగా కారణంగా తెలుస్తోంది. చిన్నచితక నాయకులు మాట్లాడేదైతే మరేమంత సీరియస్ ఇష్యూగా పరిగణించాల్సిన అవసరం ఉండేది కాదేమో. రాహుల్ గాంధీ నుంచి.. చంద్రబాబు, కేటీఆర్‌లవరకు బడానేతలు ఈ విషయాన్ని నొక్కి వక్కాణించడమే ఈ స్థాయి చర్చకు దారితీస్తోంది. చర్చకు సంగతి పక్కనపెడితే.. ప్రాంతీయ పార్టీ నుంచి జాతీయ పార్టీల వరకు ప్రతిఒక్క పక్షాన్ని కోవర్టుల సమస్య ఇబ్బంది పెడుతోందనేది మాత్రం స్పష్టమవుతోంది. అయితే, ఏ పార్టీలో ఎవరికెవరు కోవర్టులుగా పనిచేస్తున్నారని తెలుసుకోవడమే ఇప్పుడు సవాలుగా మారింది.ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు పార్టీలో కోవర్టులపై ఇటీవల చేసిన వ్యాఖ్యలు సంచలనం రేపాయి. హత్యా రాజకీయాల్లో తలపండిన వైసీపీ నాయకులు కొందరు కోవర్టుల్ని తెదేపాలోకి పంపి వారి ఎజెండాను నెరవేర్చుకోవాలని అనుకుంటున్నారంటూ బాంబు పేల్చారు. సంతనూతలపాడులో టీడీపీ నేత వీరయ్య చౌదరి, మాచర్లలో మరో ఇద్దరు కార్యకర్తల హత్యలతో.. తనకు అదే అనుమానం కలుగుతోందన్నారు చంద్రబాబు. అలాంటివారిని ఉపేక్షిస్తే మన వేలితో మన కన్ను పొడుచుకున్నట్టేనంటూ.. కార్యకర్తల్ని హెచ్చరించారు.పదేళ్ల పాటు అధికారం చెలాయించిన బీఆర్ఎస్‌ను కూడా ఇప్పుడు కోవర్టుల భయం వెంటాడుతోంది. ఇటీవల కేసీఆర్‌కు కవిత రాసిన అంతర్గత లేఖ.. బయటకు లీకవడంతోనే కోవర్టుల ముచ్చట తెరమీదకు వచ్చింది. అంతర్గత విషయం బయటకెలా వచ్చిందో తేల్చాలని కవిత డిమాండ్ చేయగా పార్టీలో సీఎం రేవంత్రెడ్డి కోవర్టులు ఉన్నారంటూ ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. టైమొచ్చినప్పుడు ఆ కోవర్టులు వాళ్లంతట వాళ్లే బయటపడ్తారంటూ ఇండైరెక్టుగా గట్టి వార్నింగే ఇచ్చారు. ఆలోపు ఇంకెన్ని బీఆర్ఎస్ సీక్రెట్స్ బయటకు వస్తాయో తెలియదు.కేటీఆర్ చెప్పిన దాంట్లో వాస్తవం లేకపోలేదు. ప్రతీ పార్టీలోనూ కోవర్టులు ఉంటారు. అక్కడి అంతర్గత విషయాలను.. తమ బాసులకు చేరవేస్తుంటారు. అయితే, ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీలో సైతం.. బీఆర్ఎస్‌కు, బీజేపీకి కోవర్టులుగా పనిచేస్తున్నవారు ఉన్నారనే ప్రచారం చాలారోజులుగానే ఉంది. కాంగ్రెస్ ప్రతిపక్షంలో ఉండగా వరంగల్ సభలో ఏకంగా రాహుల్‌గాంధీ ఈ విషయాన్ని ప్రస్తావించారు. అలాంటి వారు ఎవరైనా, ఎంతవారైనా తమకు అక్కర్లేదనీ.. బీజేపీలోనో, బీఆర్ఎస్‌లోనో చేరిపోవాలంటూ తేల్చి చెప్పేశారు.కోవర్టులతో చాన్నాళ్లుగా ఇబ్బందపడిన కాంగ్రెస్ పార్టీకి ఇప్పటికీ ఆ బెడద పోలేదని తెలుస్తోంది. జాతీయ స్థాయిలోనూ ఆ పార్టీకి కోవర్టుల సమస్య వెంటాడుతోంది. ఇటీవల గుజరాత్‌లో జరిగిన పార్టీ ముఖ్యనేతల సమావేశంలోనూ రాహుల్ ఇదే విషయాన్ని ఉటంకించారు. కాంగ్రెస్‌లో సగంమందికిపైగా బీజేపీకి కోవర్టులుగా పనిచేస్తున్నారంటూ తీవ్రవ్యాఖ్యలు చేశారు. వారివల్లే పార్టీ నష్టపోతోందని చెప్పారు.చంద్రబాబైనా, కేటీఆరైనా, రాహుల్ గాంధీ అయినా.. ఎవరు చెప్పినా కోవర్టుల ముచ్చట కొత్తదేం కాదు. మరీ ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీలో కోవర్టు సంస్కృతి ఎప్పటి నుంచో ఉందంటారు రాజకీయ విశ్లేషకులు. అధికారంలో లేనప్పుడు కాంగ్రెస్ నేతలు తమ పనులకోసం అధికారపక్షంతో అంటకాగిన సందర్భాలు చాలానే ఉన్నాయనే ప్రచారం ఉంది. తెలంగాణలో కేసీఆర్ అధికారంలో ఉన్నప్పుడు చాలామంది కాంగ్రెస్ నేతలు ఇలాంటి ఆరోపణలే ఎదుర్కొన్నారు. జగ్గారెడ్డి, కోమటిరెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహా భట్టి విక్రమార్క వరకు.. అందరూ ఈ ఆరోపణలు ఎదుర్కొన్నవారే. గతంలోనూ ఇలాంటి రాజకీయాలు చేసిన నేతలు.. కాంగ్రెస్‌లో సొంతనేతలను ఓడించుకున్న పరిస్థితులు ఉన్నాయ్.కాళేశ్వరం కమిషన్ ముందు హాజరైన బీజేపీ ఎంపీ ఈటల విషయంలో.. కాంగ్రెస్ చేస్తున్న ఆరోపణలు తిప్పికొడుతున్న బీజేపీ అసలు కోవర్టులు కాంగ్రెస్‌లోనే ఉన్నారనీ, వారంతా బీఆర్ఎస్ కోసం పనిచేస్తున్నారనీ ప్రతివిమర్శలు చేస్తోంది. పీసీసీ చీఫ్ మహేష్‌గౌడ్ , కేసీఆర్‌కు అనుకూలంగా కోవర్టు రాజకీయాలు చేస్తున్నారంటూ.. బీజేఎల్పీ లీడర్ మహేష్‌గౌడ్ ఆరోపించారు. 2014 లోకసభ ఎన్నికల్లో పరోక్షంగా అప్పటి బీఆర్ఎస్ అభ్యర్థి కవితకు మద్దతునిచ్చారంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు.అధికారంలో ఉన్నా, లేకపోయినా ప్రధాన రాజకీయ పార్టీలను ఇప్పుడు కోవర్టుల అంశం కుదిపేస్తోంది. ఈ సమస్యంతో అప్పట్లో అతలాకుతలమైన హస్తం పార్టీ అధికారం దక్కించుకోగా, ఇప్పుడు బీఆర్ఎస్‌ను ఆ సమస్య వెంటాడుతున్నట్టు తెలుస్తోంది. మరి, ఏ పార్టీకి ఎవరు కోవర్టులున్నారు? ఎంతమంది ఉన్నారు? వాళ్లెవరు? అనే విషయం ఎలా బయటకొస్తుందో? ఎప్పుడు బయటపడుతుందో చూడాలి.

# స్కూళ్లు బాగు చేయండి




**అదిలాబాద్, జూన్ 11, ( వెలుతురు)**
సర్కారు బడిలో భద్రత కరువుతుంది. ప్రభుత్వ విద్యను అందించేందుకు ప్రభుత్వ పాఠశాల భవనాలను నిర్మించిన ప్రభుత్వం ఏళ్ల తరబడి వాటి నిర్వహణను విస్మరించడంతో శిథిలావస్థకు చేరుకుంటున్నాయి. దీంతో పా త భవనాలు ఎప్పుడు కూలుతాయో నన్న భయం విద్యార్థులు తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు కంటిమీద కొనుక్కు లేకుండా చేస్తోంది.పేరుకి ప్రభుత్వ పాఠశాల అయినప్పటికీ అందులో పిల్లలు చదువుకోవడానికి నిర్మించిన భవనాలు గోడలకు రంగులు వెలిసిపోవడం పగుళ్ల తీరడం స్లాబుపై రంధ్రా లు పడి వర్షాలు కురిస్తే క్లాస్ రూముల్లో కురిసే బడులు సైతం ఉన్నాయని విద్యాశాఖ అధికారులు చెబుతున్నారు. జిల్లాలో మొత్తం 723 ప్రభుత్వ పాఠశాలలు ఉండగా 300 పైగా ప్రభుత్వ పాఠశాలలో ఎన్నో సంవత్సరాల క్రితం నిర్మించినవేనని విద్యాశాఖ అధి కారులు తెలిపారు. కుబీర్ మండలంలోని అంతర్నీ గ్రామం లో శుక్రవారం ప్రాథమిక పాఠశాల పాత భవనం ఒక్కసారిగా కుప్పకూలిపోయింది. ఈ భవనం 30 ఏళ్ల క్రింద నిర్మించగా వర్షాలకు భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరు కోవడం గోడలకు రంధ్రాలు ఏర్పాటుతో ఇటీవల కురిసిన వర్షాలకు తడి ఎక్కువై ఒక్కసారిగా కూలిపోయింది. ఆ సమయంలో అక్కడ పిల్లలు ఉపాధ్యాయులు లేక పెను ప్రమాదం తప్పింది.సాయికుమార్ ప్రసాద్ ఇద్దరు పిల్లలు పాత భవనం వరండాలో ఆడుకోవడం వల్ల ఆ ప్రాంతంలో స్లాబు కూలక లోపలి భాగం కూలగా వరండాలోని స్లాబు పెచ్చులు పిల్లలపై పడడంతో ఇద్దరికీ గాయాలైన సంగతి తెలిసింది. నిర్మల్ పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాల భవనం కూడా శిథిలావస్థకు చేరుకోగా వర్షం కురిస్తే క్లాస్ రూమ్‌లో నీరు వస్తుందని స్లాబు పెచ్చులు కూలిపోతున్నాయని విద్యార్థులు తెలిపారు.కుబీర్ గొల్లమోడా దిల్వార్పూర్ లక్ష్మణ్ చందా సారంగాపూర్ బాసర ముథో ల్ తానూర్ కుంటాల తదితర మండలాల్లో కూడా వివిధ పాఠశాలలో పాఠశాల పురాతన భవనాలు శిథిలావస్థకు చేరుకొని ఎప్పు డు కూలుతాయో.. అన్న భయం నెలకొంది. వానకా లం ప్రారంభకోడదు భారీగా వర్షాలు కురిస్తే భవనాల భద్రత దృశ్య పిల్లలను మరో గదిలోకి షిఫ్ట్ చేయడం లేదా పాఠశాలకు సెల వు ప్రకటించే పాఠశాలను కూడా జిల్లాలో ఉన్నట్టు విద్యావంతులు తెలిపారు.జిల్లాలో మన ఊరు మనబడి అమ్మ పాఠశాల కింద కొన్ని బడులను మెరుగుపరిచినప్పటికీ కొన్ని బడులు ఇప్పటికీ పాత భవనంలోనే క్లాసుల నిర్వహణ చేపడుతున్నారు. కొన్ని పాఠశాలలో పాత భవనాలకు రంధ్రాలు పగుళ్లు ఏర్పడి పాములు తేళ్లు పాఠశాలలో కనిపిస్తున్నాయి. మరుగుదొడ్లు మూత్రశాల లు ఉన్న నిర్మాణ లేక దుర్గంధం వెదజల్లుతోంది. పాఠశాలలో ప్రహరీ కూడా లేకపో వడంతో రక్షణ కరువు అవుతుంది.పాఠశాలలో అటెండర్లు కొన్ని పాఠశాలలో ఉన్న దినసరి అటెండర్‌గా విధులు నిర్వహిస్తున్న వారిని ప్రభుత్వం తొలగించింది. పాఠశాలలో పిచ్చి మొక్కలు పెరిగి క్రిమి కిటకాలు చేరుతున్నాయి. కిటికీలు తలుపులు ధ్వంసం పాఠశాల రికార్డులకు భద్రత లేని పాఠశాలలో కూడా ఉన్నాయని విద్యావంతులు పేర్కొంటున్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల్లో 90 శాతం ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ పేద వర్గాల పిల్లలే కావడంతో అనుకోని ప్రమాదం జరిగి ఏదైనా ఘటన జరిగితే ఆ కుటుంబాల పరిస్థితి ఏం కావాలని విద్యావేత్తలు సూటిగా ప్రశ్నిస్తున్నారు. నిర్మల్ జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రాంతా ల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో శిథిలావస్థకు చేరుకున్న ప్రభుత్వ పాఠశాల భవనాలను వెంటనే కూల్చివేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. రెం డు రోజుల క్రితం కుబీర్ మండలంలోని అం తర్నీ పాఠశాల స్లాబు భవనం కుప్పకూలడం ఇద్దరు పిల్లలు గాయాలతో బయటపడ్డారు. తరగతులు నిర్వహిస్తున్నప్పుడు ఆ భవనం కూలితే పరిస్థితి ఎలా ఉంటుందో ఊహించడానికి కష్టంగా ఉంది. ఈ ఘటనను ప్రభు త్వం సీరియస్గా తీసుకొని అంతర్నీ పాఠశాల భవనాన్ని పూర్తిగా జెసిబిల సాయంతో కూల్చివేశారు. అదేవిధంగా జిల్లాలోని 19 మండలాల్లో నిర్మల్ భైంసా ఖానాపూర్ పట్టణాల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో శిథిలావస్థకు చేరుకుని తరగతి గదులు నిర్వ హిస్తున్న పాఠశాల వివరాలను 24 గంటల్లోనే నివేదిక రూపంలో అందించాలని జిల్లా కలెక్టర్ విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. దీంతో ఆయా పాఠశాల ప్రధా నోపాధ్యాయులు తమ పాఠశాలలో ఉన్న శిథిలావస్థ భవనాల వివరాలు ఫోటోలతో సహా విద్యాశాఖ ఆధ్వర్యంలో నివేదికను అందించారు. జూన్ 12 నుంచి ప్రభుత్వ పాఠశాలలు తిరిగి తెచ్చుకోవడం వానాకా లం సీజన్ ప్రారంభం కావడంతో ఈ సీజన్లో పాత భవనాలు కూలిస్తే తరగతులు నిర్వాణకు ఇబ్బందులు ఏర్పడతాయని కొందరు ఉపాధ్యాయులు ఆందోళన చెందుతున్నారు. అసలే ఆర కోరని వసతుల మధ్య విద్యావ్యవస్థను అమలు చేస్తున్న ప్రభుత్వ ఉపాధ్యా యులకు కొత్త చిక్కులతో వారు మరింత ఇబ్బంది గురిఅయ్యే అవకాశముంది.

### శిథిల భవనాలను కూల్చివేస్తాం

నిర్మల్ జిల్లాలోని వివిధ ప్రాంతా ల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో శిథిలావస్థకు చేరుకున్న ప్రభుత్వ పాఠశాల భవనాలను కూల్చివేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం. వానాకాలం సీజన్ రావడంతో విద్యార్థుల భద్రత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇచ్చిన నివేదికల ఆధారంగా ఏఈలు పాత భవనాలను పరిశీలించి ఏఏ భవనా లు కూల్చివేతకు అనుకూలమైన నివేదిక అంటిన వెంటనే వాటిని కూల్చివేయడానికి చర్యలు తీసుకుంటున్నాం. కూల్చివేసిన భవనాల స్థానంలో కొత్త భవనాల నిర్మాణానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపి నిధులు సమకూర్చిన వెంటనే భవనా లు నిర్మిస్తాం. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది కలకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నాం.

# చైనాలో అందగాళ్లకు డిమాండ్

● **కౌగలించుకుటంటే ఐదు నిమషాలకు రూ. 600**

**బీజింగ్, జూన్ 11, ( వెలుతురు)**
చైనాలో కొంత మంది యవతులు ఇప్పుడు ఆప్యాయంగా హగ్ చేసుకున్న వారికి డబ్బులు చెల్లించేందుకు సిద్ధపడుతున్నారు. ఒత్తిడి తగ్గించుకోవడానికి, భావోద్వేగాలను కంట్రోల్చేసుకోవడానికి మృదువైన స్వభావం ఉన్న పురుషులు నుండి ఐదు నిమిషాల కౌగిలింతల కోసం రూ. 600 చెల్లిస్తున్నారు. మృదువైన స్వభావం ఉన్న పురుషులను మాన్ మమ్స్ అని పిలుస్తున్నారు. చైనాలో యువతులు "మాన్ మమ్స్" అని పిలిచే పురుషుల నుండి ఐదు నిమిషాల కౌగిలింతల కోసం సుమారు 50 యువాన్ లు చెల్లించడానికి సిద్ధపడుతున్నరు. యాభై యువాన్లు మన దేశంలో ఆరు వందలతో సమానం. ఈ "మాన్ మమ్స్" అనే పదం గతంలో జిమ్‌లో కసరత్తు చేసే బలిష్టమైన పురుషులకు వాడేవారు. ఇప్పుడు సౌమ్యత , ఓపిక వంటి



సాంప్రదాయ స్త్రీ లక్షణాలతో బలాన్ని మిళితం చేసే పురుషులను ఉద్దేశించి ఉపయోగిస్తున్నారు. ఈ కౌగిలింతలు చాట్ యాప్‌ల ద్వారా ఏర్పాటు చేసే సౌకర్యం అందుబాటులోకి వచ్చింది. సాధారణంగా మాల్స్ లేదా సబ్‌వే స్టేషన్‌ల వంటి బహిరంగ ప్రదేశాలలో ఈ కౌగిలింతలు ఉంటాయి. ఒత్తిడితో కూడిన సమయాల్లో భావోద్వేగ ఉపశమనం అందిస్తున్నాయని చైనా మహిళల చెబుతున్నారు. ఒత్తిడితో ఉన్న ఒక విద్యార్థిని తన థీసిస్ ఒత్తిడిని తట్టుకోవడానికి ఫిట్‌గా ఉన్న "మాన్ మమ్" నుండి కౌగిలింత కోసం చెల్లించాలని ఆన్‌లైన్‌లో పోస్ట్ చేసింది. "సెకండరీ స్కూల్‌లో ఒకసారి కౌగిలించుకు న్నప్పుడు సురక్షితంగా భావించాను. మనం సబ్‌వే స్టేషన్‌లో ఐదు నిమిషాలు కౌగిలించుకోవచ్చు." అని పోస్ట్ చేసింది. పోస్ట్ వైరల్ అయింది. అప్పటి నుంచి ఈ ట్రెండ్ ప్రారంభమయింది. . మహిళలు మర్యాద, ఓపిక, శారీరక రూపం, ఆకర్షణ ఆధారంగా "మాన్ మమ్స్"ను ఎంచుకుంటారు, సాధారణంగా ప్రైవేట్ చాట్‌ల ద్వారా మాట్లాడిన తర్వాత భేటీ అవుతారు. ఈ ట్రెండ్ ప్రధానంగా చైనా ప్రధాన నగరాల్లో కనిపిస్తోంది. కొందరు ఎత్తు, అథ్లెటిక్ శరీరం కలిగిన మహిళలను కూడా ఈ సేవల కోసం పరిగణనలోకి తీసుకుంటారని సౌత్ చైనా మార్నింగ్ పోస్ట్ పత్రిక తెలిపింది. ఎలాంటి అసభ్యత లేకుండా.. కేవలం ఆప్యాయంగా,ప్రేమగా కౌగలించుకోవాలను కునేవారికే.. ఈ సర్వీస్ సంతృప్తికరంగా ఉంటుందని చెబుతున్నారు.

https://epaper.velthuru.com

వెలుతురు

cinema

## బన్నీ కథతో..
# ఎన్టీఆర్ సినిమా
### రూట్ మార్చిన దర్శకుడు త్రివిక్రమ్



ప్రస్తుతం గత కొన్నిరోజులుగా త్రివిక్రమ్ తరువాతి ప్రాజెక్ట్ గురించే చర్చ నడుస్తోంది. పుష్ప 2 తరువాత అల్లు అర్జున్,. త్రివిక్రమ్‌తో ఒక సినిమా చేయాల్సి ఉంది. డైనమిక్ ద్యూ అనే పేరుతో బన్నీ - త్రివిక్రమ్ సినిమాను మేకర్స్ అధికారికంగా ప్రకటించారు కూడా. ఇక పుష్ప 2 తరువాత.. బన్నీ, అట్లీ సినిమాను ఓకే చేయడంతో పాటు పట్టాలు కూడా ఎక్కించేశాడు. అట్లీ– సినిమా అవ్వడానికి దాదాపు ఏడాది పడుతుంది. ఈలోపు గురూజీ.. ఎప్పటినుంచో వెంకటేష్ తో ఒక సినిమా చేయాలనుకుంటున్న విషయం తెల్సిందే. ఇప్పుడు ఆ సినిమాను పట్టాలెక్కించి పనిలో ఉన్నాడు. ఇక ఇది కాకుండా రామ్ చరణ్ తో కూడా మరో సినిమాను ప్లాన్ చేస్తున్నాడు. ఇప్పటికే చరణ్ కు కథ వినిపించడం, ఆయన ఓకే చెప్పడం కూడా జరిగిందట. అయితే చరణ్ తో సినిమా అనేసరికి.. అది బన్నీకి వినిపించిన కథనే అని టాక్ నడిచింది. అందుతున్న సమాచారం ప్రకారం.. చరణ్ కు గురూజీ చెప్పిన కథ బన్నీది కాదట. అది పూర్తిగా వేరని తెలుస్తోంది. ఇక బన్నీకి చెప్పిన కథను త్రివిక్రమ్.. ఎన్టీఆర్ కు చెప్పడానికి రెడీ అయ్యినట్లు– తెలుస్తోంది. అట్లీ– సినిమా తరువాత అయినా త్రివిక్రమ్ సినిమాకు బన్నీ గ్రీన్ సిగ్నల్ ఇస్తాడా అనే నమ్మకం లేదు. దీంతో బన్నీతో సినిమాను క్యాన్సిల్ చేసుకొని ఆ కథను ఎన్టీఆర్ తో చేయాలని చూస్తున్నాడని టాక్. మైథలాజికల్ జోనర్ కాబట్టి.. ఎన్టీఆర్ బాగా సెట్ అవుతాడని, ఈ కథకు ఎన్టీఆర్ కూడా ఓకే చెప్పేలా ఉన్నాడని గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే ఎన్టీఆర్ త్రివిక్రమ్ కాంబోలో అరవింద సమేత లాంటి హిట్ పడింది. ఇప్పుడు ఈ కాంబో రిపీట్ అవుతుంది. ఈ ఏడాదిలోనే గురూజీ.. వెంకటేష్ మూవీని పట్టాలెక్కిస్తాడు. అది వచ్చే ఏడాదికి రిలీజ్ అవుతుంది. దీని తరువాత చరణ్ మూవీ. ఒకవేళ చరణ్ కనుక బిజీగా ఉంటే.. ఎన్టీఆర్ మూవీని సెట్స్ మీదకు తీసుకెళ్లనున్నాడట త్రివిక్రమ్. ఇంకోపక్క ఎన్టీఆర్ .. వార్ 2 ను ముగించి ప్రశాంత్ నీల్ సినిమాతో బిజీగా ఉన్నాడు. ఈ సినిమా కూడా వచ్చే ఏడాదిలోపు పూర్తి అవుతుంది. ఎన్టీఆర్ కనుక గ్రీన్ సిగ్నల్ ఇస్తే.. వచ్చే ఏడాదిలోనే ఈ సినిమా పట్టాలెక్కేస్తోంది. మరి ఎన్టీఆర్– త్రివిక్రమ్ కాంబో రిపీట్ అవుతుందో లేదో చూడాలి.

## మత్తెక్కించేస్తున్న
# శాలిని పాండే

శాలిని పాండే తరవాత పెద్దగా సినిమాల్లో కనిపించలేదు. బాలీవుడ్‌లో మాత్రం అవకాశాలు దక్కించుకుంటోంది. ఈ మధ్య ఈ అమ్మడు తన ఎక్స్‌పోజింగ్‌తో కుర్రకారును మత్తెక్కిస్తోంది. తాజాగా శాలిని ఫోటోలు హాట్‌హాట్‌గా మారాయి.






# కుబేర నుంచి డుండుం పాట విడుదల

నాగార్జున, ధనుష్, రష్మిక మందన్న కాంబినేషన్‌లో టాలీవుడ్ సెన్సిబుల్ డైరెక్టర్ శేఖర్ కమ్ముల దర్శకత్వంలో రూపొందుతోన్న చిత్రం 'కుబేర'. సునీల్ నారంగ్, పుస్కూర్ రామ్మోహన్ రావు నిర్మాతలు. జూన్ 20న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో ప్రచార కార్యక్రమాల్లో వేగం పెంచిన మేకర్స్ ఇప్పటికే విడుదల చేసిన పాటలు, గ్లిమ్స్ టీ–జర్ మూవీపై అంచనాలను రెట్టింపు చేశాయి. ఈనేపథ్యంలో ఈ చిత్రం నుంచి పీపీ డుండుండుం అంటూ కథానాయిక రష్మికపై చిత్రీకరించిన వీడియో సాంగ్‌ను మేకర్స్ బుధవారం ఉదయం విడుదల చేశారు. చైతన్య పింగళి సాహిత్యం అందించిన ఈ పాటను మంగ్లీ సోదరి ఇంద్రావతి చౌహాన్ ఆలపించగా రాక్‌స్టార్ దేవీశ్రీ ప్రసాద్ సంగీతం సమకూర్చాడు. ఈ పాట వింటుంటే మరో హిట్ అవడమే గాక సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లో ఉంటుందని నెటిజన్లు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.



## లేడీ డాన్‌గా
# అనుష్క

కార్తీ హీరోగా లోకేష్ కనగరాజ్ దర్వకత్వంలో రాబోయే 'ఖైదీ 2' పట్టాలెక్కడానికి ఇంకొన్ని నెలలు సమయం పడుతుంది. ఖైదీ, విక్రమ్, లియో చిత్రాలకు ముడి పెడుతూ ఖైదీ 2 ఉంటుందట. దీనిలో భాగంగా సినిమాలో చాలా పాత్రలు అదనంగా ఉంటాయి. అయితే ఖైదీ 2 చిత్రంలో అందమైన లేడీ భామల్ని కూడా రంగంలోకి దించుతున్నట్లు– సమాచారం. దీనిలో భాగంగా స్వీటీ అనుష్క ఈ చిత్రంలో లేడీ డాన్ పాత్రలో కనిపించబోతుందని కోలీవుడ్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. అయితే లోకేష్ సినిమాలో డోస్ పరిమితిని మించి ఉంటు–ంది. పాత్ర రగ్గడ్‌గా..రఫ్‌గా ఉంటుంది. ఆ విషయంలో లోకేష్ ఎక్కడా రాజీ పడడు. అందుకోసం అనుష్క అదనంగా కష్టపడాల్సి ఉంటు–ంది. లోకేష్ డెన్‌లోకి ప్రవేశిస్తే అనుష్క కెరీర్ కూడా కొత్త టర్నింగ్ తీసుకుంటుంది.

## న్యూ ఏజ్ లవ్ స్టోరీ
# 'సయారా'

యష్ రాజ్ ఫిలిమ్స్ బ్యానర్ మీద మోహిత్ సూరి తెరకెక్కిస్తున్న న్యూ ఏజ్ లవ్ స్టోరీ 'సయారా'.ఈ మూవీతో అహాన్ పాండే తెరకు పరిచయం కాబోతోన్నారు. ఈ సినిమాలో అనీత్ పద్దా హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఇటీవల రిలీజ్ చేసిన 'సయారా' టీజర్, టైటిల్ సాంగ్ అందరినీ ఆకట్టుకుంది. ఇదొక న్యూ ఏజ్ లవ్ స్టోరీ అని, నేటి ట్రెండ్‌కి, యూత్‌ని అద్దం పట్టేలా ఉందని టీజర్ చూస్తే అర్థం అవుతుంది. తాజాగా సయారా నుంచి రెండో పాటను రిలీజ్ చేశారు. 'బర్బాద్' అంటూ సాగే ఈ పాటను యంగ్ సెన్సేషన్ జుబి న్ ఆలపించారు. ఈ పాటకు ది రిష్ సాహిత్యా న్ని అందించడమే కాకుండా బాణీని సమకూర్చారు. ఇక ఈ రొమాంటిక్ లవ్ సాంగ్ కోసం జుబిన్‌ను ఎంచుకోవ డానికి ప్రత్యేక కారణం ఉందని దర్శకుడు మోహిత్ తెలిపారు. ఈ మేరకు మోహిత్ మాట్లాడుతూ.. 'ప్రేమ పాట ల్ని పాడేందుకు ప్రతీ తరంలో ఓ గాయకుడు పుట్టు–కొస్తారు. ఈ తరానికి జుబిన్ అలాంటి ఓ గ్రేట్ సింగర్. సయారా ఆల్బమ్‌లో జుబిన్ ఒక ఫీల్ గుడ్ రొమాంటిక్ ట్రాక్ పాడాలని నేను అనుకున్నాను. నేను బర్బాద్ ట్యూన్ విన్నప్పుడు జుబిన్ గాత్రం సరిగ్గా సరిపోతుందని భావించాను. ఆయన గొంతులో ఇలాంటి రొమాంటిక్ లవ్ సాంగ్స్ ఇంకా ఎక్కువ ప్రభావాన్ని చూపిస్తాయి. సయారా –టైటిల్ ట్రాక్‌కి మాకు లభించిన అద్భుతమైన స్పందన తర్వాత మళ్లీ ఇలా 'బర్బాద్'ను తీసుకు వస్తున్నాం. ఈ పాటకి కూడా ఆడియెన్స్ నుంచి మంచి స్పందన వస్తుందని ఆశిస్తున్నాము'అని అన్నారు. ఈ మూవీని జూలై 18న భారీ ఎత్తున రిలీజ్ చేయబోతోన్నారు.




# రిలీజ్‌కు రెడీ అయిన నిశ్శబ్ద

మనోజ్ కుమార్, ఆశిత రెడ్డి హీరో హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా నిశ్శబ్ద చిత్రాన్ని శ్రీరిషి సాయి ప్రొడక్షన్ బ్యానర్‌పై శ్రీనివాస్, ఎం.సంధ్యారాణి నిర్మిస్తున్నారు. హారర్ థ్రిల్లర్ కథతో దర్శకుడు రమణమూర్తి తంగెళ్లపల్లి రూపొందిస్తున్నారు. చిత్రీకరణ పూర్తి చేసుకున్న నిశ్శబ్ద సినిమా త్వరలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. మంగళవారం నిర్మాత శ్రీనివాస్ పుట్టినరోజు సందర్భంగా చిత్ర టీజర్ ను హైదరాబాద్‌లో ఘనం గా రిలీజ్ చేశారు. అనంతరం చిత్రబృందం కేక్ కట్ చేసి నిర్మాత శ్రీనివాస్ బర్త్ డే సెలబ్రేషన్స్ జరిపారు. ఈ కార్యక్రమంలో యువ హీరోలు కృష్ణ, సంజయ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్మాత శ్రీనివాస్ మాట్లాడుతూ 'నిశ్శబ్ద టీజర్ అందరికీ నచ్చిందని ఆశిస్తున్నా.సినిమా కూడా అంతే బాగుంటు–ంది. త్వరలోనే మా మూవీని థియేటర్స్ లోకి తీసుకొస్తాం. ఇంకా నాలుగైదు ఆసక్తికరమైన మూవీస్ మా ప్రొడక్షన్ నుంచి రాబోతున్నాయి. ప్రస్తుతం ఆ చిత్రాలు వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నాయి'అని అన్నారు. డైరెక్టర్ రమణమూర్తి తంగెళ్లపల్లి (శపశశపషసషతా ÷ుశగ్గ!÷శూశె) మాట్లాడుతూ 'నిశ్శబ్ద చిత్రాన్ని హారర్‌గా థ్రిల్లర్ తెరకెక్కిస్తున్నాను. ఈ సినిమా చేసే క్రమంలో ప్రొడ్యూసర్ శ్రీనివాస్ ఎంతో సపోర్ట్ అందించారు. అందరి ఆదరణతో 'నిశ్శబ్ద' సినిమా త్వరలోనే థి యేటర్స్‌లోకి వచ్చి మంచి విజయాన్ని సాధిస్తుందని ఆశిస్తున్నా'అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ని ర్మాత ఎం. సంధ్యారాణి, హీరో మనోజ్ కుమార్, హీరోయిన్ ఆశితరెడ్డి, సూర్య, నాగలక్ష్మిపాల్గొన్నారు.



# ఉస్తాద్ రెగ్యులర్ షూటింగ్

ఇటీవలే 'హరిహర వీరమల్లు' చిత్రం డబ్బింగ్ పనులు ముగించారు పవన్ కల్యాణ్. ఇప్పుడు ఆయన 'ఉస్తాద్ భగత్‌సింగ్' చిత్రం సెట్స్‌లోకి అడుగుపెట్టారు. ఈ చిత్రం తాజా షెడ్యూల్ మంగళవారం హైదరాబాద్‌లోని అల్యూమినియం ఫ్యాక్టరీలో మొదలైంది. పవన్‌కల్యాణ్‌తో పాటు– ఇతర తారాగణంపై కీలక సన్నివేశాలను తెరకెక్కిస్తున్నారు. నెల రోజుల పాటు ఈ షెడ్యూల్ సాగనుంది. ఈ చిత్రంలో పవన్‌కు జోడీగా శ్రీలీల నటిస్తున్నారు. గతంలో పవన్‌కల్యాణ్‌తో 'గబ్బర్‌సింగ్' లాంటి బ్లాక్‌బస్టర్‌ను తెరకెక్కించిన హరీశ్ శంకర్ దర్శకత్వం వహిస్తున్నారు. నవీన్ యెర్నేని, వై. రవిశంకర్ భారీస్థాయిలో నిర్మిస్తున్నారు. సంగీతం: దేవి శ్రీ ప్రసాద్, సినిమాటోగ్రఫీ: అయనంక బోస్.



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్, డైరెక్టర్ హరీష్ శంకర్, మైత్రి మూవీ మేకర్స్ సెన్సేషనల్ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న 'ఉస్తాద్ భగత్ సింగ్' చాలాకాలంగా పెండింగ్‌లో ఉంది. పవన్ ఎంట్రీతో సెట్స్‌లో జోష్ నెలకొంది. పవన్ కళ్యాణ్‌తో పాటు– సినిమాలోని ప్రముఖ తారాగణం కూడా షూటింగ్‌లో పాల్గొంటోంది. నవీన్ యెర్నేని, వై.రవి శంకర్ భారీ స్థాయిలో నిర్మిస్తున్న ఈ సినిమాలో శ్రీలీల కథానాయికగా నటిస్తోంది. ఈ చిత్రానికి రాక్‌స్టార్ దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు. రామ్–, లక్ష్మణ్ ద్వయం యాక్షన్ సీక్వెన్స్‌లను కొరియోగ్రఫీ చేస్తున్నారు.

## కెసిఆర్ నిబద్ధ రాజకీయనేత

## - హరీష్ రావు




**హైదరాబాద్,జూన్11( వెలుతురు):**
తెలంగాణ ప్రజల పట్ల కేసీఆర్ నిబద్ధత అచంచలమైనదని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు కొనియాడారు. కాళేశ్వరం వంటి పరివర్తన ప్రాజెక్టులను ప్రజలకు అందించారని పేర్కొన్నారు. ఇతరులు అధికారం వెంటబడితే.. కేసీఆర్ మన జీవితాలను మార్చారు. కాంగ్రెస్ కుట్ర గానీ, విచారణ కమిషన్ గానీ కేసీఆర్ ఘనతను తుడిచిపెట్టలేవు. తెలంగాణ కోసం కేసీఆర్ చేసిన త్యాగాలు సాటిలేనివి అని హరీశ్‌రావు పేర్కొన్నారు. చివరగా జై తెలంగాణ.. జై కేసీఆర్ అని నినదించారు.

## సమిష్టి పోరాటంతోనే తెలంగాణ ఏర్పాటు

- ఏ ఒక్కరి వల్లనో రాష్ట్రం ఏర్పడలేదు
- మహబూబాబాద్ ఎంపి బలరాం నాయక్



**ములుగు,జూన్11( వెలుతురు):**
కేసీఆర్ ఒక్కడితో తెలంగాణ రాలేదని, తామంతా పోరాడితేనే సోనియా గాంధీ ప్రత్యేక రాష్ట్రం ఇచ్చారని మహబూబాబాద్ ఎంపి బలరాం నాయక్ అన్నారు. మేమందరం పార్లమెంటులో కొట్లాడితే తెలంగాణ వచ్చిందని వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం రాష్ట్రంలో మరో 25 ఏళ్ల పాటు కాంగ్రెస్‌ను నిలబెట్టాలన్న సంకల్పంతో ముందుకు వెళ్తోందని అన్నారు. ములుగు జిల్లాలో జరిగిన ఇందిరమ్మ మహిళ పట్టాల పంపిణీ కార్యక్రమం సభ రాజకీయ వ్యాఖ్యలతో హాట్ టాపిక్‌గా మారింది. ఈ కార్యక్రమంలో రాష్ట్రమంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, భద్రాచలం ఎమ్మెల్యే వెంకట్రావు, ఎంపీ బలరాం నాయక్, ఇతర నాయకులు పాల్గొన్నారు.అయితే, ఈ సభలో ఎంపీ బలరాం నాయక్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. గిరిజన యూనివర్సిటీకి ప్రహరీ గోడ నిర్మాణం కోసం నిధులు వస్తున్నాయి. మొత్తం 800 కోట్ల నిధులు తీసుకువస్తున్నాం అని అన్నారు. మారుమూల గ్రామాలకు బ్రిడ్జిలు నిర్మించేందుకు నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. అలాగే ఆయన హరితహారం పథకంపై సంచలన వ్యాఖ్యలు చేస్తూ.. హరితహారం పేరుతో హరీష్ రావు 35 వేల కోట్ల రూపాయలు తినేశారు. నేను దీనిని నిరూపించగలను, హరీష్ రావు సిద్ధమా..? అంటూ సవాల్ విసిరారు. పైసలు తిన్నందువల్లే కేసుల్లో తిరుగుతున్నారు అంటూ విమర్శలు గుప్పించారు. అకాగే తెలంగాణ ఏర్పాటుపై కూడా ఎంపీ బలరాం నాయక్ మాట్లాడుతూ.. అందరం కలసి కొట్లాడితేనే తెలంగాణ వచ్చిందన్నారు. ఇదేదో కెసిఆర్ కొట్లాడితేనే రాలేదన్నారు. ఈ సందర్భంగా భద్రాచలం ఎమ్మెల్యే వెంకట్రావు మాట్లాడుతూ.. ములుగు జిల్లాలోని నా పరిధిలో ఉన్న రెండు మండలాలను అభివృద్ధి చేయాల్సిన బాధ్యత సీతక్కదే అని స్పష్టం చేశారు. అలాగే ప్రజలకు ప్రస్తుతం మార్కెట్ ధర రూ.60 ఉన్న సన్నబియ్యం ఉచితంగా అందించడం కాంగ్రెస్ ప్రభుత్వ సామాజిక సంకల్పానికి నిదర్శనమని అన్నారు.

కూటమి సర్కార్ ఏడాది పాలన

## ఏడాది పాలనపై నేడు బాబు సందేశం

**అమరావతి,జూన్11( వెలుతురు):**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్డీయే కూటమి సర్కార్ ఏర్పాటై నేటికి ఏడాది పూర్తి అవుతుంది. స్వపరిపాలన - స్వర్ణాంధ్ర ప్రదేశ్ పేరుతో అమరావతిలో రాష్ట్ర స్థాయి సభ ఏర్పాటుకు సన్నాహాలు కొనసాగుతున్నాయి. అమరావతిలో నేటి సాయంత్రం 5 గంటలకు భారీ బహిరంగ సభను ఏర్పాటు చేశారు. ఏడాది పాలనలో ప్రభుత్వం సాధించిన ప్రగతిపై సీఎం చంద్రబాబు, డిప్యూటీ- సీఎం పవన్ కళ్యాణ్ ప్రసంగాలు చేయనున్నారు. మరోవైపు, సభ జరిగే ప్రాంతంలో రాత్రి భారీ వర్షం కురిసింది. ఈ నేపథ్యంలో సభా ప్రాంగణం పూర్తిగా తడిసి పోయింది. దీంతో వేదిక మార్చాలా.. సచివాలయం వెనక ప్రాంతంలోనే సభా ఏర్పాట్లు- చేయ్యాలా అనే ఆలోచనలో అధికారులు ఉన్నారు.ఏపీ సచివాలయం వెనక సభ ఏర్పాట్లు- చేస్తున్నారు అధికారులు.. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటి సీఎం పవన్ కళ్యాణ్, ఇతర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు హాజరుకానున్నారు. అయితే, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది అవుతున్న సందర్భంగా అన్ని శాఖల అధికారులు, ఉద్యోగులు తప్పకుండా హాజరు కావాలని రాష్ట్ర సర్కార్ ఆదేశాలు జారీ చేసింది.

## మళ్లీ పెరిగిన పుత్తడి ధరలు

**న్యూఢిల్లీ, జూన్11( వెలుతురు):**
వరుసగా మూడు రోజుల పాటు తగ్గుతూ వచ్చిన బంగారం ధరలు బుధవారం తిరిగి భారీగా పెరిగాయి. ప్రస్తుతం అమెరికాలో కొనసాగుతున్న ఆందోళలతో పాటు- ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రపంచ వాణిజ్య పరిస్థితులు బంగారం, వెండి వంటి లోహాల ధరలపై భారీగా ప్రభావితం చేస్తోంది. ఈ నేపథ్యంలో నేడు హైదరాబాద్ లో బంగారం ధరల విషయానికి వస్తే.. 24 క్యారెట్ల బంగారం 10 గ్రాములు రూ. 820 పెరిగి 10 గ్రాములకు ధర రూ. 98,400 వద్ద ట్రేడ్ అవుతుంది. అలాగే 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.750 పెరిగి 10 గ్రాములకు ధర రూ. 90,200గా, 18 క్యారెట్ల బంగారం (10 గ్రాములు) రూ.610 పెరిగి రూ. 73,190 వద్ద ట్రేడ్ అవుతుంది. ఇది ఇలా ఉండగా బంగారం ధరలు భారీగా పెరిగిన వెండి ధరలలో మాత్రం ఎటువంటి మార్పు లేకపోవడం సంతోషకరమైన విషయం. హైదరాబాద్ లో కేజీ వెండి ధర నిన్నటి ధరలో ఎటు-వంటి తేడా లేకుండా రూ. 1,19,000 వద్ద ట్రేడ్ అవుతోంది.



# వైసీపీలో జాయినింగ్స్ కు గ్రీన్ సిగ్నల్

**గుంటూరు, జూన్11( వెలుతురు):**
వైసీపీలో రాజీనామాలు చేసే వారి సంఖ్య క్రమంగా తగ్గుతున్నట్లు కనిపిస్తుంది. కూటమి ప్రభుత్వం ఏర్పాటయి ఏడాది పూర్తయిన నేపథ్యంలో ఇప్పటికే వెళ్లాల్సిన నేతలు వెళ్లిపోయారు. రాజ్యసభ సభ్యులు నలుగురు వెళ్లిపోగా, శాసనమండలి సభ్యులు మాత్రం ఆరుగురు వరకూ వెళ్లిపోయారు. శాసనసభకు ఎన్నికయిన పదకొండు మందిలోనూ, లోక్ సభకు ఎన్నికైన ముగ్గురిలోనూ ఏ ఒక్కరూ పార్టీని వీడలేదు. వీరంతా పార్టీని అంటిపెట్టుకునే ఉన్నారు. ఏదైనా రాజీనామాలు ఉంటే మొదటి ఏడాదిలోనే ఉంటాయి. ఇక ఏడాది సమయం పూర్తి కావడంతో పాటు వైసీపీ కి కొంత అనుకూల వాతావరణం ఏర్పడుతుందన్న సంకేతాలు కనిపిస్తుండటంతో ఇక రాజీనామాలు దాదాపు ఆగినట్లే అనుకోవాలి. ఒకరకంగా చూసుకుంటే కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత టీడీపీ నుంచి రాజీనామాలు లేవు. అయితే తాజాగా రాజంపేట టీడీపీ నేత సుగవాసి సుబ్రహ్మణ్యం రాజీనామా చేయడంతో ఒకింత ఆ పార్టీకి షాక్ తగిలినట్లయింది. అధికార పార్టీకి ఏడాదిలోనే రాజీనామాలు మొదలవ్వడం, వైసీపీకి రాజీనామాలు ఆగిపోవడంతో ఒకింత ఫ్యాన్ పార్టీ అధినేత ఊపిరి పీల్చుకున్నారు. కూటమిలో మూడు పార్టీల నేతల మధ్య సఖ్యత లేకపోవడంతో పాటు నియోజకవర్గాల్లో విభేదాలు తీవ్ర స్థాయిలో ఉండటంతో లోకల్ గా ఉండే వైసీపీ నేతలు కూడా తమ ఆలోచనను



మార్చుకున్నారని చెబుతున్నారు. నిన్న మొన్నటి వరకూ అవసరమైతే కూటమిలోని ఏ పార్టీలోనైనా చేరేందుకు సిద్ధమయ్యేందుకు ప్రయత్నించిన వైసీపీ నేతలు ఇప్పుడు పార్టీని వీడే ఆలోచనను మార్చుకున్నారు. వీడిన నేతలు... పైగా గత ఎన్నికలకు సమయంలో టిక్కెట్లు రాని కొందరు పార్టీని వీడి కొందరు వెళ్లిపోయారు. చివరి నిమిషంలో టిక్కెట్ కోసం కాంగ్రెస్ వంటి పార్టీల్లో చేరి పోటీ చేసి చేతులు కాల్చుకున్నారు. ఓటమి పాలయిన తర్వాత తిరిగి వైసీపీలోకి చేరేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారని తెలిసింది. ముందుగా జిల్లా పార్టీ అధ్యక్షులతో టచ్ లోకి వెళ్లిన నేతలు జగన్ అనుమతి కోసం ఎదురు చూస్తున్నారని తెలిసింది. వచ్చే ఎన్నికలకు తాము పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నామని, తమకు ఉన్న ఆర్థిక బలంతో పాటు అనుచరుల బలం, ఓటు బ్యాంకు విషయాన్ని కూడా గుర్తు పెట్టుకోవాలని కొందరు నేతలు జిల్లా స్థాయి నేతలను అప్రోచ్ అవుతున్నట్లు సమాచారం. జగన్ గ్రీన్ సిగ్నల్ కోసం... అయితే వైసీపీ అధినేత వైఎస్ జగన్ నుంచి గ్రీన్ సిగ్నల్ అందకపోవడంతో చేరికలు ఇంకా మొదలు కాలేదని వైసీపీ సీనియర్ నేతలు చెబుతున్నారు. జగన్ అన్ని నివేదికలు చూసిన తర్వాత వారిలో కొందరి చేరికలకు అంగీకరించే అవకాశముందని తెలిసింది. ఇందులో రాయలసీమకు చెందిన నేతలు కొందరున్నారని చెబుతున్నారు. ఇక ఎస్సీ రిజర్వ్‌డ్ నియోజకవర్గానికి చెందిన నేతలు కూడా గత ఎన్నికల్లో టిక్కెట్ రాక పార్టీని వీడి వెళ్లిపోయారు. వారిలో కూడా కొందరు తిరిగి వైసీపీ గూటికి చేరుకునే ప్రయత్నం చేస్తుండటం విశేషం. అయితే జగన్ అన్ని రకాలుగా ఆలోచించి, నియోజకవర్గంలో పార్టీ పరిస్థితులను అధ్యయనం చేసిన తర్వాత చేరికలకు గ్రీన్ సిగ్నల్ ఇస్తారని తెలిసింది.

# రాజీనామాలకు ఆమోదం ఎప్పుడు...

**విజయవాడ, జూన్11( వెలుతురు):**
ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం ఏర్పాటయి ఏడాది కావస్తుంది. వైసీపీ అధికారం కోల్పోవడంతో అనేక మంది నేతలు పార్టీకి రాజీనామా చేశారు. అధికార పార్టీలోకి చేరిపోయేందుకు సిద్ధమవుతున్నారు. అందులో ప్రధానంగా ఎమ్మెల్సీలు చాలా మంది ఇప్పటికే వైసీపీతో పాటు ఎమ్మెల్సీ పదవికి కూడా రాజీనామా చేశారు. అయితే వారు గత కొంత కాలం నుంచి రాజీనామాలు ఆమోదించాలంటూ శాసనమండలి ఛైర్మన్ కు మొరపెట్టుకుంటున్నారు. అయితే ఇంత వరకూ రాజీనామాలు ఆమోదం పొందలేదు. మరొక వైపు రాజీనామా చేసిన ఎమ్మెల్యేలు అధికార పార్టీలో చేరేందుకు కూడా దారి రెడీ కాలేదు. రాజీనామా చేసిన వారిలో కొందరిని ఇంకా పార్టీలో చేర్చుకోలేదు. పోతుల సునీత ఎన్నికల ఫలితాలు వచ్చిన వెంటనే ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశారు. అయితే ఆమె రాజీనామాను శాసనమండలి ఛైర్మన్ ఆమోదించలేదు. అదే సమయంలో పోతుల సునీతను టీడీపీలో కూడా చేర్చుకోలేదు. పోతుల సునీతను పార్టీలోకి చేర్చుకోవద్దంటూ సొంత పార్టీ నేతల నుంచే అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. నాడు అధికారంలో ఉన్నప్పుడు చంద్రబాబు, లోకేశ్ పై విమర్శలు చేసిన పోతుల సునీతను పార్టీలోకి ఎలా చేర్చుకుంటారని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష సూటిగానే ప్రశ్నించారు. కేవలం శిరీష మాత్రమే కాదు టీడీపీ నేతలు, కార్యకర్తల నుంచి కూడా పెద్దయెత్తున విమర్శలు సోషల్ మీడియాలో కనపడటంతో ఆమెను పార్టీలోకి



తీసుకోలేదు. ఒక కడప జిల్లాకు చెందిన ఎమ్మెల్సీ, శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్ జకియా ఖానమ్ కూడా పార్టీకి, తన పదవికి రాజీనామా చేశారు. జకియా ఖానమ్ రాజీనామా కూడా ఇంత వరకూ శాసనమండలి ఛైర్మన్ ఆమోదం పొందలేదు. తిరుమలలో టిక్కెట్ల కుంభకోణంలో ఆరోపణలు ఎదుర్కొనడంతో జకియా ఖానమ్ ను టీడీపీ దూరం పెట్టింది. జనసేనలో చేరాలనుకున్నప్పటికీ అది కుదరలేదు. చివరకు జకియా ఖానమ్ బీజేపీలో చేరి కూటమి పార్టీలో కుదరుగా ఉండే ప్రయత్నం చేసింది. జకియా ఖానమ్ రాజీనామా ఆమోదం పొందితే అది బీజేపీకి దక్కే అవకాశముంది. ఎందుకంటే తమ పార్టీకి చెందిన నేత రాజీనామాతో ఖాళీ అయిన స్థానాన్ని తమకు ఇవ్వాలని కమలనాధులు పట్టు బట్టే అవకాశముంది. రాజీనామాలు ఆమోదం పొందక... ఇక మరో ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ కూడా వైసీపీతో పాటు ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశారు. ఆయన టీడీపీ నేతలతో భేటీ అయ్యారు. అధికారికంగా మాత్రం టీడీపీలో చేరలేదు. కానీ మర్రి రాజశేఖర్ రాజీనామాను కూడా ఆమోదించలేదు. వైసీపీ ఎమ్మెల్సీలుగా ఉన్న కర్రి పద్మశ్రీ, పోతుల సునీత, బల్లి కల్యాణ చక్రవర్తి, జయ మంగళ వెంకట రమణ, మర్రి రాజశేఖర్, జకియా ఖానంలు తమ పదవులకు రాజీనామాలు చేశారు. అయితే వీరిలో ఎవరి రాజీనామాలు ఆమోదం పొందకపోవడంతో వీరు ఏ పార్టీలో ఉన్నారన్నది ఇంకా అర్థం కాకుండా ఉంది. మండలి ఛైర్మన్ వీరిని మరొకసారి విచారించి రాజీనామాలు ఆమోదిస్తారని చెబుతున్నా ఏడాది కాలం పూర్తి అవుతున్నా కొత్త వారికి అవకాశం ఇవ్వాలన్న కూటమి పార్టీలకు కుదరడం లేదు. రాజీనామాలు ఆమోదం పొందితే వీరి స్థానంలో కొత్త వారికి అవకాశాలు వస్తాయి. అందుకోసం చాలా మంది ఎదురు చూస్తున్నారు. కానీ రాజీనామాలు మాత్రం ఆమోదం పొందడం లేదు.

# 10 మంది డేంజర్ లోనే...



**విశాఖపట్టణం, జూన్11( వెలుతురు):**
ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఎమ్మెల్యేలపై చేస్తున్న సర్వేలలో షాకింగ్ విషయాలు బయటపడుతున్నాయట. చాలా మంది ఎమ్మెల్యేలు ప్రజల్లో వ్యతిరేకత ఎదుర్కొంటున్నారని సర్వేల ద్వారా స్పష్టమయిందంటున్నారు. జనసేన నుంచి గత శాసనసభ ఎన్నికల్లో 22 మంది ఎమ్మెల్యేలు గెలిచారు. పోటీ చేసిన అన్ని చోట్ల విజయం సాధించారు. హండ్రెడ్ పర్సెంట్ స్ట్రయిక్ రేట్ సాధించిన జనసేన వచ్చే ఎన్నికల్లో ఇంకా ఎక్కువ స్థానాల్లో పోటీ చేయాలని భావిస్తుంది. అయితే ఎన్నికయిన ఎమ్మెల్యేల్లో దాదాపు పది నుంచి పదిహేను మంది పై తీవ్ర వ్యతిరేకత ఉందని పవన్ కళ్యాణ్ నిర్వహించిన సర్వేలో స్పష్టమయిందని చెబుతున్నారు. ఆ నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేల పనితీరు సక్రమంగా లేదన్న రిపోర్టులు పవన్ కు చేరాయట. అలాగే సరుకులు ఇవ్వాలంటూ ప్రజాసమస్యలను పరిష్కరించడంలో... కొత్తగా ఎన్నికయిన ఎమ్మెల్యేలు కావడంతో వారు ప్రజాసమస్యలను పరిష్కరించడంలో వెనకబడి ఉండటమే కాకుండా అవినీతి ఆరోపణలు కూడా ఎదుర్కొంటున్నారని తెలిసి పవన్ నివ్వెరపోయారు. పవన్ కళ్యాణ్ ఏరి కోరి నిజాయితీని ప్రధాన అంశంగా తీసుకుని గత ఎన్నికల్లో అభ్యర్థులను ఎంపిక చేశారు. కూటమి హవాలో గెలిచి తొలిసారి ఎమ్మెల్యేలు అయిన వారికి అవినీతి చేయడం కూడా పెద్ద చేతకావడం లేదని, నేరుగా వారే చేతులు చాస్తుండటంతో ప్రజల్లో పలుచనగా మారిపోయారన్న కామెంట్స్ వినపడుతున్నాయి. ఇందులో మహిళ ఎమ్మెల్యేలు కూడా ఉన్నారని తెలిసింది. దీంతో పాటు కూటమిలోని పార్టీ నేతలు కూడా సహకరించకపోతుండటంతో మరింత పరిస్థితి అధ్వాన్నంగా తయారైందన్న నివేదికలు అందాయని తెలుస్తోంది. ఉత్తరాంధ్ర జిల్లాకు చెందిన ఒక ఎమ్మెల్యే కు భారీగా ఆస్తులున్నాయి. ఎన్నికలకు ముందే ఆర్థికంగా స్థిరపడిన కుటుంబమే అయినా ప్రతి పనికీ పర్సంటేజీలు దండుకుంటున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయట. ఆ నియోజకవర్గంలో తొలిసారి జనసేన జెండా ఎగరడాన్ని టీడీపీ నేతలు జీర్ణించుకోలేకపోతున్నారు. దీంతో ఎమ్మెల్యేపై ఏ చిన్న అవకాశమొచ్చినా టీడీపీ, బీజేపీ నేతలే ఆ ఎమ్మెల్యేలు తమ అనుచరులతో సోషల్ మీడియాలో పోస్టింగ్ లు పెడుతూ బద్నాం చేయడానికి ప్రయత్నిస్తున్నారని తెలిసి పవన్ ఒకింత ఆశ్చర్యపోయారట. దీంతో పాటు నియోజకవర్గంలో నామినేటెడ్ పదవుల విషయంలోనూ కూటమి పార్టీల నేతల మధ్య తలెత్తిన మనస్పర్థలు మరింత ఎమ్మెల్యే ప్రతిష్టను దిగజార్చేలా చేస్తున్నాయట.. ఇక గోదావరి జిల్లాలకు చెందిన ఒక ఎమ్మెల్యే పై కూడా ఆరోపణలు అధికంగా వచ్చాయి. తొలినాళ్లలో మంచి పేరు తెచ్చుకుని పవన్ దృష్టిలో పడిన ఆ ఎమ్మెల్యే చేతివాటం మామూలుగా లేదంటున్నారు. ప్రతి పనికీ పర్సంటేజీ దండుకుంటున్నారని తెలిసింది. తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచిన యువకుడయిన ఆయన తన అనుచరులతో బెదిరింపులకు దిగుతూ కాంట్రాక్టర్ల నుంచి బెదిరించి మామూళ్లు వసూళ్లు చేస్తున్నారన్న సమాచారం సర్వేలో తేలింది. దీంతో వచ్చే ఎన్నికల్లో ప్రస్తుతం ఉన్న ఇరవై రెండు మంది ఎమ్మెల్యేలలో పది నుంచి పన్నెండు మంది ఎమ్మెల్యేలకు టిక్కెట్ దొరకడం కూడా కష్టమన్న అభిప్రాయం జనసేనలో వ్యక్తమవుతుంది. వారి స్థానంలో కొత్తవారిని ఎంపిక చేసే అవకాశాలున్నాయన్న టాక్ పార్టీలో గట్టిగా వినిపిస్తుంది.

## సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్లు

**విజయవాడ, జూన్11( వెలుతురు):**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వేసవి సెలవుల అనంతరం బడులు ప్రారంభమైన తొలిరోజే విద్యార్థులకు 'సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్లు' పంపిణీ చేసేందుకు కూటమి సర్కార్ ఏర్పాట్లు చేస్తుంది. జూన్ 12న స్కూళ్లు పునఃప్రారంభం కానున్న నేపథ్యంలో విద్యార్థులకు కిట్లు అందించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. జూన్ 20లోపు పంపిణీ పూర్తి చేయాలని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు సూచించింది. ఈ కిట్‌లో ఒక్కో విద్యార్థికి పాఠ్య పుస్తకాలు, వర్క్, నోట్‌బుక్‌లు, ఆక్స్‌ఫర్డ్ డిక్షనరీ, 3 జతల యూనీఫాం, బ్యాగ్, బూట్లు, 2 జతల సాక్సులు, బెల్ట్ అందించనున్నారు. ఒకటో తరగతి విద్యార్థులకు పిక్టోరియల్ డిక్షనరీని ఇవ్వనున్నారు. ఇప్పటికే దాదాపు 95 శాతం పాఠ్యపుస్తకాలు మండల కేంద్రాలకు చేరాయి. జూన్ 1వ తేదీ నుంచే ఇంటర్మీడియట్ విద్యార్థులకు కొత్త విద్యా సంవత్సరం ప్రారంభంకావడంతో ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఇప్పటికే నోట్‌బుక్‌లు, పాఠ్యపుస్తకాలను విద్యాశాఖ అందించింది.ప్రతి విద్యార్థికి అందించే విద్యార్థి మిత్ర కిట్‌పై ప్రభుత్వం సగటున రూ.2,279 ఖర్చు చేస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది విద్యార్థులకు మొదటి సెమిస్టర్‌కు 1,67,81,374 పాఠ్యపుస్తకాలు అవసరం కానున్నాయి. వీటిలో ఇప్పటి వరకు దాదాపు 1,60,11,028 పుస్తకాలు ఆయా జిల్లా కేంద్రాలకు పంపించడం జరిగింది. అక్కడి నుంచి మండలాలకు



1,59,24,360 చేరాయి. అక్కడి నుంచి పాఠశాలలకు అన్ని వస్తువులు కలిపి కిట్‌గా అందించనున్నారు. 2025-26 విద్యా సంవత్సరానికి 35,94,774 మంది విద్యార్థులకు కిట్లు అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. దీనికి రూ.953.71 కోట్లు ఖర్చు కానుంది. 1 నుంచి 8 తరగతుల విద్యార్థులకు ఏకరూప దుస్తులకు కుట్టుకూలి కింద రూ.120 అందిస్తారు. ఇక 9, 10 తరగతుల వారికి రూ.240 చెల్లించనున్నారు. ఏకరూప దుస్తులను ఈ ఏడాది సరికొత్త రంగులో అందించనున్నారు. ఆలీవ్ గ్రీన్ ప్యాంట్-గౌను, లైట్ ఎల్లో, గ్రీన్ చారల చొక్కా అందించనున్నారు. ఇక ఆరో తరగతి విద్యార్థులకు ఆంగ్లం-ఆంగ్లం-తెలుగు ఆక్స్‌ఫర్డ్ డిక్షనరీలు అందించనున్నారు.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICCATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com